VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

7-0931

'విశాలాంధ్ర' పత్రిక
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7.00	7 75
ఒక మాసం	2 40	2 60

విశాలాంధ్ర

8 పేజీలు 13 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 203

సంపుటి 11] విజయవాడ * 17 సెప్టెంబరు 1961 ఆదివారం * [సంచిక 263

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు)
గోపాలపురం ప.గో. జిల్లా
కుష్ఠు బొల్లి మేహపాడ వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము.
మా బ్రాంచి ఆఫీసులు:
నెల్లూరు - కాపువీధి.
విజయవాడ - గాంధీనగరం. (రాయల్ ఆఫీసు ఎదుట)
సికింద్రాబాద్ - 3560 కింగ్సువే
రాజమండ్రి - మెయిన్‌రోడ్. (విజయా టాకీస్ ప్రక్కన)
వాల్తేరు - ఆర్. యస్. పోస్టు.
బరంపురంసిటీ - హైస్కూలువీధి
కటకం - బక్షిబజారు
ఖర్గపూర్. మలంచారోడ్డు - (పోస్టాఫీసుఎదుట)

తుంగభద్ర ఎగువకాల్వ త్రవ్వకం పని శీఘ్రంగా పూర్తి చేయాలి

రాయలసీమ క్షామ శాశ్వత నివారణకు ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గ సూచనలు

రాష్ట్రప్రజలందరూ ఈ కోర్కెలకై ఆందోళన చేయాలని విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి) హైద్రాబాద్, సెప్టెంబరు 16

నిత్యం క్షామబాధకు గురిఔతున్న రాయలసీమ కరువు నివారణకు తక్షణ చర్యలతో పాటు, శాశ్వతచర్యలు కూడా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ అక్కడ వారం రోజులుగా సమావేశమైన ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గం ఒకతీర్మానం చేసింది తుంగభద్ర హైలెవెల్ కాల్వత్రవ్వకాన్ని త్వరితంగా కొనసాగించటం, శ్రీశైలం ప్రాజెక్టును వెంటనే చేపట్టడం మధ్యతరహా ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపట్టటం మొదలైన పనులు వెంటనేజరగాలని కార్యవర్గంతనతీర్మానంలో సూచించింది

తీర్మానం పూర్తి పాఠం ఇలాఉంది: రాయలసీమలోని విస్తృత ప్రాంతాలలోనూ, శ్రీకాకుళం జిల్లాలో నూ యీయేడుమరింత కరువు పరిస్థితులు వ్యాపించి వున్నందుకు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గం తన తీవ్రాందోళనను వ్యక్తం చేస్తోంది. తీవ్రమైన అనావృష్టివలన ఆ ప్రాంతాలలో అనేకచోట్ల అసలు విత్తనాలు వేయలేదు. వేసిన కొద్దిచోట్లకూడా పంటలు ఎండిపోతున్నాయి. చెరువులలో నీరులేదు. బావులలో నీరు ఎండిపోతున్నది.

పరిస్థితులు ఇదేవిధంగా ఉంటే పెద్ద యెత్తున ప్రజలు వలసపోవడం, ఆకలి చావులూ తప్పవు.

తక్షణ చర్యలు

అందుచేత పరిస్థితులు మరింత విషమించకుండా ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలి భూమిపన్ను, తదితర అన్నిపన్నులు, రుణాలవసూళ్ళు ఆపు చేయాలి. చౌక ధాన్యం డిపోలు, గంజి కేంద్రాలు ఎక్కువ సంఖ్యలో నెలకొల్పాలి, నూతుల త్రవ్వకానికి ఎక్కువ గ్రాంట్లు యివ్వాలి. జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితులు, మైనర్ ఇరిగేషన్ పనులు, రోడ్లు, తదితర నిర్మాణం పనులు చేయించడంద్వారా కరువు నివారణకు తోడ్పడవచ్చును. కంట్రాక్టర్లకు గాకుండా కార్మికసహకార సంఘాలకు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలకు ఇటువంటి పనులు అప్పగించవచ్చును. ప్రజలకు పనులు కల్పించడానికిగాను వివిధ రకాల పనులను కల్పించాలి,

శాశ్వత నివారణ చర్యలవసరం

రాయలసీమలో ప్రతి సంవత్సరం ఈ కరువు రావడం ఒక శాశ్వతమైన లక్షణమైపోయింది ఈ రోజుల్లో విస్తృతప్రాంతాలు చాలా తీవ్రమైన క్షామానికి గురిఅయ్యాయి. తాత్కాలిక నివారణ చర్యలు కొద్దికాలంవరకు మాత్రం ఈ బాధను తొలగిస్తాయి. కాని కరువు కారణాలనుమాత్రం తొలగించలేవు. భారీరకం, మధ్యరకం, చిన్నరకం ఇరిగేషన్ ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు, భూసార సంరక్షణ కార్యక్రమాలు వ్యవసాయాభివృద్ధి పరిశ్రమాభివృద్ధికి తోడ్పడతాయి. కరువుకారణాలనుకూడా తొలగిస్తాయి. అందుచేత ఈ దిగువ శాశ్వత నివారణ చర్యలు తీసుకోవాలని ఈ సమావేశం వారు కోరుతున్నారు.

సూచనలు

1. తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణాన్ని త్వరితంగా సాగించాలి.
2. తుంగభద్ర దిగువకాల్వ, కె. సి. కాల్వక్రిందనున్న ప్రాంతాల అభివృద్ధికి ధారాళంగా ధనసహాయం యివ్వాలి.
3. శ్రీశైలం ప్రాజెక్టును నిర్మించి విద్యుచ్ఛక్తినిరాయలసీమవ్యవసాయాభివృద్ధికి ముందుగా సరఫరా చేయాలి.
4. భూసార సంరక్షణకు పెద్ద ఎత్తున తగుచర్యలు తీసుకోవాలి. కట్లు వేయాలి.
5. మధ్యరకం, చిన్నరకం ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించాలి.
6. పారిశ్రామికాభివృద్ధికి, ఖనిజ సంపదాభివృద్ధికి విరివిగా ధనసహాయం యివ్వాలి. చిన్నరకం పరిశ్రమలు, గృహ పరిశ్రమలు నెలకొల్పాలి.
7. అనంతపురం జిల్లాలోనూ, ఇతర ప్రాంతాలలోనూ ఇప్పటికప్పుడే పార్టీ యూనిట్లు, ప్రజాసంఘాలు, ప్రజా సంస్థలు కరువునివారణ కృషి ప్రారంభించిన విషయాన్ని ఈ సమావేశంవారు గమనించారు. కాని యీ విపత్కర పరిస్థితిని తాత్కాలికంగా దాటడానికి యావత్తు రాష్ట్రప్రజలు సహాయం చేయవలసి ఉంది ప్రభుత్వంశాశ్వతకరువునివారణ చర్యలను తీసుకొనేటట్టు చేయవలసి ఉంది.

అందుచేత రాయలసీమలోనూ, ఇతర కరువు ప్రాంతాలలోనూ ఉన్న పార్టీ కమిటీలు, ప్రజాసంస్థలు, ప్రజా సంఘాలు కరువు నివారణకు ద్విగుణీకృతంగా పనిచేయాలని ఈ సమావేశంవారు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాయలసీమలో తగినన్ని చౌక డిపోలున్నాయట!

పూర్తి సప్లయిలుకూడ వున్నాయనివ్యవసాయమంత్రి

హైద్రాబాద్, సెప్టెంబరు 16

కరువు పరిస్థితులేర్పడ్డ రాయలసీమ ప్రాంతాలలో తగినన్ని చౌకడిపోలు వున్నాయనీ, వాటికి సప్లయిలుకూడ పూర్తిగా చేయబడుతున్నాయని యిక్కడ వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి చెప్పారు.

ఈ డిపోలు ఇంకా అవసరమైతే మరికొన్ని పెట్టగలమన్నారు.

నేటి ఉదయం విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోను, చిత్తూరు జిల్లాలో కొన్ని తాలూకాలలోను పర్యటించి, అక్కడ క్షామ పరిస్థితులు ఏర్పడ్డాయని వచ్చిన వార్తల ఫలితంగాఅక్కడి ఆహార పరిస్థితిని పరిశీలించి వ్యవసాయ డైరక్టరు తిరిగివచ్చారని మంత్రి చెప్పారు. సివిల్ సప్లయిల డైరక్టరుకూడ ఆ ప్రాంతాలను సందర్శించబోతున్నారని అన్నారు.

అనంతపురంలోను, మరికొన్ని ప్రాంతాలలోను వరుసగా యీ ఏడాది కూడ వర్షాలు పడకపోవడం దురదృష్టకరమనీ,కాని మిగతా జిల్లాలలోబాగా వర్షాలుపడిపైర్లు దివ్యంగా వున్నాయనీ, యీఏడాది ఆ ప్రాంతాలలో విపరీతమైన పంటలుపండుతాయని ఆశిస్తున్నామనీ చెప్పారు. అందుచేత ఆహార సప్లయిలో ఇబ్బందులు రావన్నారు. వరంగల్ జిల్లాలో మొక్కజొన్నధరలు 40 శాతం పడిపోయినందున అక్కడి రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు

వచ్చే నెలలో తిరుపతిలో మూడవ వ్యవసాయకళాశాలకు బహుశా ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం జరుగుతుందని అన్నారు. (వి వి.)

నూతన యుద్ధ ప్రేరేపకులు
స్ట్రాస్, స్పీడెల్, బ్రెంటానోలు - వారి పూర్వఛాయలు

'విద్రోహ శక్తుల్ని తుదముట్టిస్తాం'

కాంగో కేంద్ర ప్రభుత్వ కృతనిశ్చయంపై మంత్రి ఇలియో ప్రకటన

లియోపోల్డ్‌విల్లీ, సెప్టెంబరు 15

కాటంగాలోని విద్రోహ శక్తుల్ని తుదముట్టించేందుకు తుదకంటా పోరాడ్డానికే కాంగో కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకున్నదని కాంగో సమాచారశాఖామంత్రి జోసఫ్ ఇలియో నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

కాటంగా చర్యకెదురు [illegible] పన్నుతున్న యూరోపియన్ కిరాయి శక్తులన్నింటికీ ఉద్వాసన చెప్తామని కూడ ఆయన అన్నారు

కాటంగాకు కాంగో కేంద్ర ప్రభుత్వం తన సైన్యాన్ని పంపనున్నదా అని విలేకరులు ప్రశ్నించగా, ప్రస్తుతానికి విద్రోహశక్తుల స్వల్ప మాత్రపు ప్రతిఘటనను ఎదుర్కోడానికి బహుశా ఐరాస సేనలు చాలుననుకుంటాను అని ఇలియో సమాధానమిచ్చారు.

లుండులా, మొబుటూల సహాయం

'స్టాన్లీవిల్లీలో లుముంబా అనుకూల (గిజెంగా) సేనలకు అధిపతి అయిన జనరల్ లుండులా ఒక ప్రకటనచేస్తూ, ఉత్తర దిశనుండి కాటంగాపై దాడి చేయడానికి అవసరమైతే తన సేనలను సాయం పంపుతానని చెప్పారు. కాంగో సైన్యాధిపతి మొబుటూకూడా తన సేనలను సాయ మిస్తానన్నాడు.

తన దుర్బుద్ధికి తగినంత నిదర్శనాన్ని షోంబే అందించాడని ఇలియో అన్నారు.

కాటంగాలో ఇప్పటికే అనేక మంది బ్రిటిష్, దక్షిణాఫ్రికా, ఫ్రెంచి కిరాయిమూకలు ఉన్నవని ఇలియో అన్నారు.

కాటంగా సైన్యంలో ఇప్పటికీ ఫ్రెంచి అధికార్లు కీలక స్థానాల్లో వున్నారన్నారు.

కాటంగా సైన్యాన్ని స్వాధీనం చేసుకునేందుకై కేంద్రప్రభుత్వం నియమించిన కర్నల్ మాకేతో ప్రభుత్వము యింకా సంబంధాలు పెట్టుకోవడం సాధ్యం కావడంలేదనికూడా ఇలియో చెప్పారు. అలాగే ఇక్కడి నుండి విశేషాధికారాలతో ఎలిజబెత్విల్లీకి పంపబడ్డ కమిషనర్ బోచ్లీడేవిడ్ సన్‌తో కూడా ఇంకా సంబంధాలు ఏర్పడలేదన్నారు.

బ్రిటిష్ పాత్రపై ఇలియో విమర్శ

ఇలియో, ఒక బ్రిటిష్ పాత్రికేయునితో మాట్లాడుతూ, కాటంగా సమస్యపై బ్రిటిష్ వైఖరి కాంగో అంతరంగిక వ్యవహారాలలో జోక్యం మినహా మరేమీ కాదని విమర్శించారు.

ఎలిజబెత్విల్లీకి బ్రిటిష్ మంత్రి ప్రయాణం ?

బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపమంత్రి లాన్‌డౌన్ లియోపోల్డ్‌విల్లీ వచ్చారు. ఈయన సాధ్యమైతే ఆదివారం నాడు ఎలిజబెత్విల్లీకి వెళ్ళాలని ప్రయత్నిస్తున్నారని బ్రిటిషు రాయబార కార్యాలయవర్గాలు తెలిపారు.

విరాస అధికారులతో సంభాషించే నిమిత్తం సాధ్యమైనంత త్వరలో ఐర్లండ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి ఫ్రాంక్ ఐకెన్ కాంగోకు పయనమై వెళ్ళనున్నారు.

కాంగోనుండి ఐరిష్ దళాలన్ని ఉపసంహరించే అవకాశంవుందని ఐర్లాండ్ ప్రధాన మంత్రి సీన్ లెమాస్ దేశప్రజలనుద్దేశించి చేసిన రేడియో సందేశంలో సూచించారు. ఇటీవల వారాలలో కాంగో ఘటనలు విరాసనుండి సైనిక సహాయం అక్కర్లేకుండానే తమ అంతరంగిక ఇబ్బందుల్ని ప్రజలు పరిష్కరించుకునే పరిస్థితులకు దారితీస్తున్నట్లున్నాయని ఆయన అన్నారు. అందువల్ల ఐరిష్ దళం అక్కడనుండి గౌరవంగానైదొలగవచ్చునని అన్నారు.

హామర్షెల్డ్ న్యూయార్కు ప్రయాణానికి ఆటంకం

కాటంగా ఘటనల దృష్ట్యా విరాస కార్యదర్శి హామర్షెల్డ్ బ్రెజ్విల్లీ నుండి రేపు న్యూయార్కు వెళ్ళడానికి తాను అనుమతించజాలనని (ఫ్రెంచి) కాంగో రిపబ్లిక్ (బ్రెజ్విల్లీ) ఉపాధ్యక్షుడు జాక్వెస్ ఓపన్‌గాల్ట్ నేడు హామర్షెల్డ్‌కు తెలియజేశారు.

హామర్షెల్డ్, విరాస సర్వసభ్య సమావేశ ప్రారంభ ఏర్పాట్ల నిమిత్తం రేపు న్యూయార్కు వెళ్ళాల్సివుంది.

పంజాబీ భాషారాష్ట్రానికి ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గం సమర్థన

విచ్చలవిడిగాసాగే అరెస్టులు,ఆస్తులజప్తులు, వారంట్లు, నిషేధాజ్ఞల జారీపై ఖండన

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, సెప్టెంబరు 16

పంజాబీ భాషారాష్ట్రం ఏర్పడాలనీ, పౌరస్వత్వ హక్కులు రక్షింపబడాలనీ కోరుతున్న పంజాబీ ప్రజలపై విచ్చలవిడిగా నిర్బంధ విధానాన్ని ప్రయోగించి, అనేకమంది ప్రముఖ కమ్యూనిస్టు నాయకులను అరెస్టుచేసి, వారి ఆస్తులను స్వాధీనం చేసుకొంటున్న ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గంతీర్మానించింది.

ఈ కార్యవర్గ సమావేశం హైద్రాబాద్‌లో శ్రీ చెక్కలపూడిరామారావు అధ్యక్షతన యీనెల 8-14 తేదీలలో జరిగింది.

రాయలసీమ, శ్రీకాకుళం జిల్లాలలో క్షామపరిస్థితులు, పంజాబులో నిర్బంధ విధానం, పంజాబీసుబా సమస్య, కృష్ణా జిల్లాలోని కూరంపల్లిలో మొఖాసాదార్లచే హత్య గావింపబడిన కిసాన్ కార్యకర్తలు మున్నగు సమస్యలను యీ కార్యవర్గం చర్చించింది.

రాబోవు సార్వత్రిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను ఎంచుకొనే పద్ధతులను యీ కార్యవర్గం నిర్ణయించింది పార్టీ నిర్మాణాన్ని ఎన్నికల ప్రాతిపదికపై పెట్టడానికి తగ్గచర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

పంజాబుపరిస్థితిపై తీర్మానం

పంజాబులో నేటి పరిస్థితులపై ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఆమోదించిన తీర్మానం పాఠం యిలా వుంది :

"పంజాబులో జరిగిన ఇటీవలి ఘటనల పట్ల ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం తన తీవ్ర ఆందోళనను వెలిబుచ్చుతోంది. పంజాబీ భాషా రాష్ట్రాన్ని, పౌరస్వత్వ హక్కులను కోరుతున్న పంజాబీ ప్రజలపై కైరాన్ ప్రభుత్వం విచక్షణారహితంగా, పెద్ద ఎత్తున తీవ్ర నిర్బంధ విధానాన్ని అమలు జరుపుతున్నది. వందలాది కమ్యూనిస్టులు, అకాలీలు, ఇతరులు జైళ్ళపాలయ్యారు. కామ్రేడ్ హరికిషన్ సింగ్ సూర్జిత్, కామ్రేడ్ సోహన్ సింగ్ జోష్ వంటి ప్రముఖ కమ్యూనిస్టు నాయకులను అరెస్టు చేశారు; ఇంకా అనేకమందిమీద వారంట్లు వున్నాయి. ప్రముఖ కమ్యూనిస్టులైన అనేకమంది ఆస్తులను జప్తు చేశారు. పౌరస్వత్వ హక్కులు చాలాతీవ్రంగా అణచివేయబడుతున్నాయి. పంజాబు అంతటా 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు జారీఅయ్యాయి. ఈ అరెస్టులు, నిర్బంధచర్యలు కవ్వింపుతో సాగించే దుష్టయత్నమనీ, భాషాప్రాతిపదికపై పంజాబును పునర్వ్యవస్థీకరించాలని సాగే ఆందోళనను అణచడానికి సాకుగా తీసుకున్న చర్యలనీ, ఆరాష్ట్రములో తీవ్రపరిస్థితికి దారితీసే చర్యలనీ వీటిని యీ కార్యవర్గం ఖండిస్తున్నది.

"భాషా ప్రయుక్తరాష్ట్రసూత్రాన్ని పంజాబుకు కూడ విస్తరింపచేయడం మీద భారత ప్రభుత్వం తీసుకొన్న ఎట్టి సూత్రాలకూ కట్టుబడని, మార్పులేని వైఖరి పట్ల యీ కార్యవర్గం విచారం ప్రకటిస్తోంది. ఈ సమస్యమీద భారతప్రభుత్వానికీ, మాస్టర్ తారాసింగ్ కూ మధ్య సంప్రతింపులు భారత ప్రభుత్వ వైఖరివల్ల విఫలమై మాస్టర్ తారాసింగ్ నిరశన వ్రతం పూనవలసి వచ్చింది. ఒక్క పంజాబు మినహాయించి మిగతా దేశాన్నంతా ఇదివరకే భాషా ప్రాతిపదికపై పునర్నిర్మించినప్పుడు ఆసూత్రాన్నే పంజాబు విషయంలోనిరాకరించడం అర్థరహితం.

ఏదో ఒక సాకు చూపి పంజాబీ భాషా రాష్ట్రాన్ని నిరాకరించడానికి భారత ప్రభుత్వం తెలిపే వాదనలన్నీ అన్యాయం, హేతురహితం, ప్రజాతంత్ర వ్యతిరేకం. ఇలాంటి వైఖరివల్ల పంజాబు ప్రజాజీవితంలో సామరస్య స్థితి ఏర్పడడం గాని, సఖ్యత కుదరడంగాని జరగదు, పైగా ఉద్రిక్తతలను, అనిశ్చిత పరిస్థితులను మరింత పెచ్చరిల్ల చేయడమే జరుగుతుంది.

"మాస్టర్ తారాసింగ్ స్థితి అతి త్వరగా దిగజారిపోతున్నది. ఆయన నిరాహారదీక్ష ఆరంభించి 30 రోజు

(మిగతా 3 వ పేజీ 7 వ కాలంలో)

ఇంటినుండి షోంబే పరారీ

కేంద్రమంత్రి ప్రకటన

లియోపోల్డ్‌విల్లీ, సెప్టెంబరు 16

కాటంగా అధ్యక్షుడైన షోంబే ఎలిజబెత్‌విల్లీలోని తన స్వగృహం నుండి మరోసారి అదృశ్యుడైనాడని కాంగో కేంద్రప్రభుత్వ సమాచార మంత్రి ఇలియో నేడు ప్రకటించారు.

ఎలిజబెత్ విల్లీలో ప్రశాంత పరిస్థితులు ఏర్పడే రోజు అట్టే దూరాన లేదనికూడా ఆయన అన్నారు.

టర్కీ మాజీ మంత్రుల ఉరితీత

ఇస్తాంబుల్, సెప్టెంబరు 16

రాజ్యాంగ చట్టాన్ని ఉల్లంఘించిన నేరానికి ఇద్దరు టర్కీ మాజీ మంత్రులను నేటి ఉదయం ఉరితీశారు. వీరి పేర్లు ఫతేన్ జోర్లు, హాసన్ పొలాట్కాన్.

తమిళనాడు కిసాన్ సభ సత్యాగ్రహంలో 93 మంది అరెస్టు

మద్రాసు, సెప్టెంబరు 16

ప్రస్తుతం మద్రాసు శాసనసభ చర్చలోవున్న భూసంస్కరణల బిల్లులోని కొన్ని అంశాలకు నిరసన ప్రకటిస్తూ ప్రభుత్వ కార్యాలయాలముందు సత్యాగ్రహం చేస్తున్న తమిళనాడు కిసాన్ సభ కార్యకర్తలలో ఇప్పటికి 123 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

నేడు కోయంబత్తూరులో 16 మందిని అవినాశివద్ద 14 మందినీ అరెస్టు చేశారు.

ఈ అరెస్టులు 1932 క్రిమినల్ లా సవరణచట్టంలోని ఏడవ సెక్షన్ క్రింద "పికెటింగ్" చేసినందుకు జరిగాయి. కోయంబత్తూరు, ఈరోడ్, ఉడుమల్‌పేటలలో యీ అరెస్టులు చేశారు

అరెస్టయినవారిలో జిల్లా కిసాన్ సంఘం కార్యదర్శి శ్రీ ఎల్. అప్పు, ఈరోడ్ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఎస్. పి వెంకటాచలం మున్నగువారున్నారు.

నిన్న కోయంబత్తూరులో 18మందినీ, ఈరోడ్‌లో 10 మందినీ, ఉడుమల్‌పేటలో 10 మందినీ అరెస్టు చేశారు. మిగతా వారిని మదురై జిల్లాలో అరెస్టు చేశారు.

సత్యమంగళంలో శాంతియుతంగా పికెటింగ్ సాగుతున్నది అరెస్టులు ఇంతవరకూ లేవు. సత్యలో 18గురు రైతులు తాలూకాఆఫీసు ముఖద్వారానికి అడ్డంగా వుండిపోయారు. అందుచేత ప్రభుత్వ సిబ్బంది ఉత్తరపు దిక్కునవున్న వాకిలిని వాడుతున్నారు.

రేపుకూడా ప్రభుత్వకార్యాలయాల ఎదుట పికెటింగ్ సాగించడానికి కొత్త వాలంటీరు దళాలను పంపుతామని జిల్లా కిసాన్ సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ అరెస్టయినవా రందరినీ ఆయా నగరాలలోని మేజిస్ట్రేట్ల ముందు హాజరుపెట్టగా వా రందరినీ పోలీసుల కస్టడీలో వుంచారు.

రైతుల కోర్కెలు

ఈ భూసంస్కరణల బిల్లులో యీ క్రింది సవరణలు చేయాలని రైతులు కోరుతున్నారు:

(1) బిల్లులో సూచించినట్లు భూముల గరిష్ఠ పరిమితి 30 స్టాండర్డు ఎకరాలనుంచి 15 స్టాండర్డు ఎకరాలకు తగ్గించాలి.

(2) కౌల్దారును బేదఖల్ చేయరాదు.

(3) దేవాలయాలు, మత సంబంధమైన ధర్మాల భూములను గరిష్ఠ పరిమితినుండి మినహాయించరాదు.

(4) భూముల బినామీ మార్పిళ్ళను రద్దుచేయడంకోసం యీ బిల్లు 1955 నుండి అమలు జరుగుతున్నట్లు పరిగణించాలి.

నూజివీడుతాలూకా లోపూడి బంజరు సాగుదార్లపై మొఖాసాదార్ల దాడి

ఆరుగురు బంజరుదార్లకు తీవ్రమైన గాయాలు

నూజివీడు, సెప్టెంబరు 15

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా లోపూడి గ్రామంలో మొఖాసాదార్లు తమ అనుచరులతో నిన్న రాత్రి కత్తులతో, బల్లెములతో పేద రైతుల యిండ్లపై దాడిచేసి పలువురిని తీవ్రంగా గాయపరచారు దాడికి గురైన వారిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది

మొఖాసాదారులైన కోటగిరి సూర్యారావు, కోటగిరి గోపాలరావు, కోటగిరి అక్కన్నారావు గార్లు 20 మంది అనుచరులతో కత్తులు, బరిసెలు బల్లెరాలతో 14వ తేదీరాత్రి పదిగంటలకు గాఢనిద్రలోవున్న కొంతమంది పేదరైతుల యిండ్లపై దాడి చేశారు.

ఈ దాడి ఫలితంగా బొట్లా శ్రీరాములు, బొట్లా నారాయణ స్వామి, నారాయణ, బొట్లా లక్ష్మన్న, వజ్జురు పోతయ్య, బొట్లా వెంకటేశ్వరరావు గార్లు తీవ్రంగా గాయపడ్డారు. నారాయణస్వామి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

మొఖాసాదారులలో ఒకరైన కోటగిరి నారాయణరావు దట్టించిన తుపాకిని చేతబట్టుకొని ఇండ్లలోని వారు బయటకు పారిపోకుండానూ, ఇరుగుపొరుగువారు ఆ యిండ్లకు వచ్చి బాధితులకుసహాయపడకుండానూ అడ్డు తగులుతూ యిండ్లముందు కాపలా కాశాడు.

సూర్యారావు, అక్కన్నారావు, ఆకేపల్లి నాగయ్య, వెల్లంకి వెంకటస్వామిగార్లు మరికొంతమందితో కలిసి పేదరైతుల యిండ్లలో ప్రవేశించి, నిద్రపోతున్న వారిని సహితం బాదినట్లు తెలుస్తున్నది. శ్రీరాములుగారి భార్య లక్ష్మమ్మ సహాయంకోసం బిగ్గరగా కేకలు పెట్టగా ఆమెను సూర్యారావు, ఆకేపల్లి నాగయ్య తీవ్రంగా కొట్టారు.

గత అయిదు మాసాలుగా ఉభయ పక్షాల తరఫున బంజరుభూమి తగాదాపై పోలీసులకు రిపోర్టులు వెళ్ళుతూనే వున్నాయి.

భూమిలేని నిరుపేదలు సుమారు 60 మంది ఇప్పుడు దాడికి గురైనవారి తదితరుల నాయకత్వాన నూటయాభై ఎకరాల బంజరును సాగుచేసుకొంటున్నారు. ఆ భూములకు పట్టాలను పొందడానికి స్థానిక మొఖాసాదారులు ప్రయత్నించి విఫలులయ్యారు అందువలన సాగుచేసుకొంటున్న పేదల నాయకులపై కక్షబూని వారిపై ఈ విధంగా దాడిచేశారు.

దెబ్బలకు గురైనవారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గయ జిల్లాలో కలరా ఉధృతం

1457 మంది బలిఅయినట్లు నివేదికల వెల్లడి

గయ, సెప్టెంబరు 15

గత మూడున్నర మాసాలలో గయ జిల్లాలో 1457 మంది కలరా వ్యాధికి బలి అయినట్లు ఇక్కడకుచేరినఅధికార నివేదికల వలన తెలుస్తున్నది. ఈకాలంలో మొత్తం సుమారు 4 వేల మందికి వ్యాధి సోకింది.

సెప్టెంబరు మొదటివారంలో మొత్తం 31 గ్రామాలలో వ్యాధి తీవ్రంగా ప్రబలింది. 125 మంది చనిపోయారు. జిల్లాలో మొత్తం 292 గ్రామాలు వ్యాధికి గురిఅయ్యాయి.

బాన్, సెప్టెంబరు 15

పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు అడినోరకు నేడు పార్సెల్‌లో ఒక బాంబు పంపబడ్డది. అయితే అది ఆయనకు చేరకముందే అధికారులు ఆపివేశారు.

ప్రజాస్వామికశక్తులపై పంజాబుప్రభుత్వదాడి

భారతదేశమంతటా నిరసన సభలు జరపాలని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

మతతత్వాన్ని అణచివేసేపేరుతో పంజాబు ప్రభుత్వం కమ్యూనిస్టుపార్టీపై అతి విచ్చలవిడిగా దాడిచేస్తూన్నదని, భాషారాష్ట్ర నిర్మాణసూత్ర ప్రాతిపదికపై పంజాబు ప్రత్యేక రాష్ట్రం నిర్మించాలనే ఆందోళనను దెబ్బకొట్టడానికే ఈ దాడి ప్రారంభించిందని కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం ఒకతీర్మానాన్ని నేడు ఆమోదించింది

పంజాబు ప్రభుత్వ దమన విధానాన్ని ఖండిస్తూ దేశమంతటా సెప్టెంబరు 24 న సభలు జరపాలని కూడా విజ్ఞప్తి చేసింది. తీర్మానం ఈ విధంగా ఉంది:

(ఈ వార్తను క్లుప్తంగా ఇదివరకే ఇచ్చాము. వివరాలు నేడిస్తున్నాం. —సం.)

మాస్టర్ తారాసింగ్ నిరాహార దీక్ష ప్రారంభించినప్పటి నుండి పంజాబు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ఘోర నిర్బంధవిధానాలను కమ్యూనిస్టు పార్టీ ఖండించుతూంది. దాదాపు 1500 మందిని అరెస్టు చేశారు. ఈ నిర్బంధకాండను ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీపై కేంద్రీకరించారు. కమ్యూనిస్టు పార్టీ సభ్యుల విషయం వచ్చేసరికి న్యాయసూత్రాలు ఎక్కడా ఉన్నట్టు కనబడదు. ఇప్పటికి 360 మంది కమ్యూనిస్టు పార్టీ సభ్యులను అరెస్టు చేశారు ఇందులో అనేక మంది ముఖ్య కార్యకర్తలుకూడా ఉన్నారు. పార్టీ సభ్యులమీద అరెస్టు వారంట్లు ఉంచి వారి భార్యలమీద దమనం జరుపుతున్నారు. చట్టవిరుద్ధమైన ఇంకా అనేక చర్యలు జరుపుతున్నారు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యాలయానికి సీలువేశారు. పార్టీ దినపత్రిక నయా జమానాను మూసివేశారు. సంపాదకవర్గ సభ్యులందరిని అరెస్టు చేశారు. ఈ నిర్బంధ కాండకు పూర్వ రంగాన్ని సిద్ధం చేయడంకోసం ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ కమ్యూనిస్టు పార్టీపై అభాండాలు వేస్తూ ప్రకటన చేశారు. కమ్యూనిస్టుపార్టీ విధ్వంసక కార్యక్రమాలను అమలుజేయడానికి పథకాలు వేస్తూందని ఆరోపించారు.

కాని వాస్తవం ఇది కాదు. శాంతిని కాపాడటంకోసం కమ్యూనిస్టుపార్టీ తన యావత్తుశక్తులను కేంద్రీకరించుతూంది.

కాని రాష్ట్రంలో మతశాంతి కాపాడటానికి నిర్బంధవిధానం అవసరమైందని ప్రభుత్వం చెబుతోంది. ఇది పూర్తిగా అసత్యంతోకూడిన విషయం.

పంజాబీ సుబాకోసం అకాలీ పార్టీ చేస్తున్న ఆందోళన మతంతో కలిసివున్నదని పార్టీ నిరంతరం స్పష్టం చేస్తూనే వుంది. పంజాబీసుబా ఆందోళనను సిక్కు మతస్తులకు జరిగే అన్యాయాలతో ముడి పెట్టడం, సిక్కుమతం పేరుతోను, పంత్ పేరుతోను పదేపదే విజ్ఞప్తులు చేయడం, గురుద్వారాలను ఉద్యమ కేంద్రాలు చేయడం ఇవన్నీ పంజాబీ సుబా ఆందోళనకు ఎంతో చెరుపు తెచ్చిపెట్టాయి. పంజాబును భాషా ప్రయుక్తంగా విభజించాలనే ఆశయానికి ఎంతో హాని కలిగించింది. మాస్టర్ తారాసింగ్ పంజాబీసుబా సమస్యను ఐరాసకు తీసుకొని వెళ్ళాలనటం భారతదేశ అఖండత్వానికి భంగకరం. భారత సార్వభౌమాధికారానికి విరుద్ధం."

"హిందూమతతత్వవాదులు కూడా పంజాబులో అభివృద్ధి నిరోధక పాత్రను నిర్వహిస్తున్నారు. రాష్ట్రాన్ని భాషా ప్రయుక్తంగా విభజించాలనే ప్రజాస్వామిక సూత్రాన్ని వారు త్రోసి రాజనటమేకాక పంజాబీ హిందువులు కూడా తమ [illegible] పంజాబీభాషను త్రోసిరాజంటున్నారు.

పంజాబు ప్రభుత్వం అవసరమైతే సిక్కు మతతత్వాన్ని కాని లేక హిందూ మతతత్వాన్ని కాని తన ప్రయోజనాలకు ఉపయోగించుకోడానికి ఎట్టి సంకోచము ప్రదర్శించడం లేదు. తాను అధికారంలో ఉండటానికి అనుగుణంగా ఎప్పుడు ఏ అంశాన్ని ఏవిధంగా ఉపయోగించుకోవడం అవసరమో ఆవిధంగా ఉపయోగించుకుంటూంది.

భాషారాష్ట్ర నిర్మాణ సూత్రాన్ని ప్రతిఘటించి పోరాడటానికి పంజాబీ ప్రభుత్వం ప్రస్తుతదశలో హిందూ మతతత్వాన్ని వాడుకుంటోంది. మతతత్వంతో సంబంధం లేకుండా, ప్రజాస్వామిక పద్ధతిపై పంజాబీసుబా సమస్యను పరిష్కరించాలని కోరే శక్తులన్నింటిని అణచి వేయడానికి తయారైంది.

పంజాబు కమ్యూనిస్టుపార్టీ శాఖ రాజ్యాంగాన్ని బలపరుస్తున్న మాట వాస్తవం. అన్ని రకాల మతతత్వాలను కమ్యూనిస్టుపార్టీ ఎదిరించి పోరాడుతూంది పంజాబీ భాష మాట్లాడే ప్రజలతో ప్రత్యేక రాష్ట్రం కావాలనే కమ్యూనిస్టుపార్టీ కోరిక భాషారాష్ట్ర నిర్మాణ సూత్రంపై ఆధారపడి ఉంది ప్రజాస్వామిక సూత్రాలపై ఆధారపడివుంది.

హిందూ సిక్కు ఐక్యతకోసం కమ్యూనిస్టుపార్టీ నిరంతరం ఆందోళన చేస్తూనే వుంది మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్ష ప్రారంభించిన తరువాత ఈ ఆందోళనను ద్విగుణీకృతం చేసింది కూడా

పంజాబు ప్రభుత్వం పౌరసత్వ హక్కులను పూర్తిగా కాలరాయడం వలన అందుకు నిరసనగా పౌరసత్వ హక్కుల రక్షణకోసం కమ్యూనిస్టు పార్టీ సత్యాగ్రహం ప్రారంభించింది. హిందూ-సిక్కు ఐక్యత చాలా అవసరమనీ, భాషా సూత్రం ప్రాతిపదికపై పంజాబీ రాష్ట్ర నిర్మాణంకోసం అటువంటి ఐక్యత తప్పనిసరనీ కమ్యూనిస్టు పార్టీ భావించుతోంది

అయినప్పటికీ ప్రభుత్వ నిర్బంధకాండ యావత్తూ కమ్యూనిస్టుపార్టీపై కేంద్రీకరించడం ఆశ్చర్యకరంగా వుంది. హెచ్చు మతశాంతి కాపాడడం కోసం ఈ నిర్బంధవిధానాన్ని సాగించవలసి వచ్చినట్లు ప్రభుత్వం చెబుతూంది. కాని వాస్తవం చెప్పాలంటే భాషా రాష్ట్ర నిర్మాణ సూత్రంకోసం జరుగుతున్న ఎట్టి ఆందోళనైనాసరే అణచివేయడమే పంజాబు ప్రభుత్వ నిజ ఉద్దేశ్యం. మతతత్వాన్ని అణచివేసే మిషక్రింద పంజాబు ప్రభుత్వం ప్రజాస్వామిక శక్తులను దెబ్బ కొడుతున్నది

ఇటీవల పార్లమెంటులో పంజాబీ సుబాపై చర్చ జరిగిన పిమ్మట కమ్యూనిస్టు పార్టీ వైఖరిలో ఏదో మార్పు వచ్చిందని వ్యాపించిన వదంతులన్నీ అసత్యమని ఈ తీర్మానం స్పష్టం చేస్తున్నదని ఒక పార్టీ ప్రతినిధి అన్నారు.

"పంజాబు ప్రభుత్వం సాగించుతున్న నిర్బంధ విధానాన్ని ఖండించుతూ దేశమంతటా సెప్టెంబరు 24 వ తేదీన అన్ని పార్టీ శాఖలు సభలు జరపాలనీ, ఇందుకు ప్రజాస్వామిక వాదులందరి సహకారం తీసుకోవాలనీ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకార్యవర్గం విజ్ఞప్తిచేస్తూంది భాషా రాష్ట్ర నిర్మాణ సూత్రంపై ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని ఆందోళన చేస్తున్న పంజాబు ప్రజలను బలపరచాలనీ, హిందూ-సిక్కు ఐక్యతను కాపాడాలనీ సభల ద్వారా కోరాలి."

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు బృహత్ పథకం తయారీ

కంట్రోల్ బోర్డు నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 15

91 కోట్ల 13 లక్షల రూ. ఖర్చు కాగల నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమగ్ర దీర్ఘకాల బృహత్పథకాన్ని తయారుచేయాలని నాగార్జునసాగర్ కంట్రోల్ బోర్డు నిర్ణయించింది.

ఈ బోర్డు సమావేశం నిన్న ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతన జరిగింది. ఇలాంటి బృహత్పథకాన్ని తయారుచేస్తే యీ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన సమస్యలను గురించి, దానిక్రింద అభివృద్ధి కాగల [illegible] ఇర్రిగేషన్ విద్యుత్ అవసరాలను గురించీ, ఆ ప్రాజెక్టు రెండు వైపులా వెలుస్తున్న పట్టణాన్ని గురించీ భారత ప్రభుత్వానికి విస్పష్టమైన అభిప్రాయం ఏర్పడడానికి అవకాశం యుంటుందని భావించారు.

ఈ సమావేశానికి మంత్రులు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ అల్లూరి గార్లు గాక భారత ప్రభుత్వ ప్రతినిధిగా కేంద్ర జల విద్యుత్ కమిషన్ సభ్యులు డా॥ కె.ఎల్. రావుకూడ హాజరైనారు.

1955 డిసెంబరులో యీప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేసినప్పటినుండి ఇప్పటివరకూ యీ ప్రాజెక్టుకు దాదాపు 42 కోట్ల రూ. ఖర్చుచేశారు. ఇందులో 22 కోట్ల 67 లక్షలు డాం కోసమూ, సుమారు 19 కోట్లు కాల్వలకోరకు ఖర్చయింది 1961-62 సంవత్సరానికి తొమ్మిది కోట్లను కేటాయించారు.

గత ఆగస్టు ఆఖరువరకు జరిగిన పనిని బోర్డువారు సమీక్షించి తమ సంతృప్తిని వెల్లడించారు.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ రాజస్థాన్లో [illegible]నందని ఫైనాన్స్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ సంతానమన్నారు.

హైవేస్ మజ్దూర్ల కోర్కెల దినం

రాష్ట్రమంతటా ఒకరోజు లాంఛన సమ్మె

హైదరాబాద్, సెప్టెంబరు 15

ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ పిలుపునందుకొని రాష్ట్రమంతటా వివిధ ప్రాంతాలలో హైవేస్ ఉద్యోగులు గత 12 వ తేదీన తమ కోర్కెల దినం జరిపి, ఆనాడు లాంఛన సమ్మె చేశారు.

ఇప్పటికి అందిన నాలుగు జిల్లాల నివేదికలను బట్టి 1200 మంది ఉద్యోగులు ఉత్సాహంగా యీ లాంఛన సమ్మెలో పాల్గొన్నారని తెలుస్తున్నది

హైదరాబాద్ జిల్లాలో 400 మంది మజ్దూర్లు పైగా పాల్గొని హిమాయత్ నగర్లో వున్న తమ కార్యాలయంవద్ద సమావేశమయినారు. ఈ సభకు శాసనసభ్యులు శ్రీ ధర్మభిక్షం అధ్యక్షత వహించారు. యూనియన్ అధ్యక్షులు శ్రీ లక్ష్మీదాస్, పి. డబ్ల్యు. డి. యూనియన్ అధ్యక్షుడు శ్రీ మీరజ్ సూఫీ, వ్యవసాయోద్యోగుల యూనియన్ అధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తి ప్రసంగించారు.

పే కమిటీ, హనుమంతరావుకమిటీలు చేసిన సిఫార్సులను గ్యాంగ్ మజ్దూర్లకు, రోడ్ రోలర్ డ్రైవర్లకు, [illegible] మేట్లకు తదితరులకు వర్తింపచేయాలనీ, వారి సర్వీసులను పర్మనెంటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

1961 నవంబరు 30 వ తేదీనాటికి తమ కోర్కెలను అంగీకరించకపోతే నిరవధిక, ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటామని హెచ్చరించారు.

అనంతరం 400 మంది పనివారు ఊరేగింపుగా వెళ్ళి కార్మిక శాఖా మంత్రిని, చీఫ్ ఇంజనీరును, పి. డబ్ల్యు. డి. డిప్యూటీ కార్యదర్శులను కలుసుకొన్నారు.

రోడ్ రోలర్ డ్రైవర్లు, ఫర్స్, తదితర సాంకేతిక కార్మికులను పర్మనెంటు చేస్తామని అధికారులు వాగ్దానం చేశారు. గ్యాంగ్ మజ్దూర్ల వేతనాల సమస్యను, వారిని పర్మనెంటు చేసే విషయాన్ని, పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమిస్తామని చెప్పారు. (వి. వి.)

విమానక్లబ్ కు ఏటా 40 వేల రు. గ్రాంట్లు

హైదరాబాద్, సెప్టెంబరు 15

హైదరాబాద్ విమానక్లబ్ కు యీ ఏడాది 50 వేల రూ., వచ్చే ఏడాది ఇంకో 50 వేల రూ. గ్రాంటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మొత్తాలుగాక మరో పదేండ్లపాటు ఏటా 40 వేల రూ గ్రాంటు యిచ్చి ఆ క్లబ్ ఒక స్వంత వర్క్ షాపు ఏర్పాటు చేసుకోనడానికీ, శిక్షణ ఇచ్చే విమానాలు నాలుగింటిని సేకరించడానికీ తోడ్పడాలనికూడా ప్రభుత్వం నిశ్చయించింది (వి. వి.)

దక్షిణమండల సమితి సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 15

ఈ నెల 28 వ తేదీన బెంగుళూరులో దక్షిణ మండల సమితి సమావేశం కాబోతున్నది భాషా మైనారిటీలకు హక్కుల విషయం పరిశీలించడాని 18 మాసాలనాడు నియమితమైన ఉపసంఘం సమర్పించిన నివేదిక చర్చకు వస్తుంది.

ఈ ఉపసంఘంలో మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, ఆంధ్ర విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, మరొక కేరళ మంత్రి సభ్యులుగా వున్నారు. (వి. వి.)

పశ్చిమ బెంగాల్లో పాకిస్తానీయుల అరెస్టు

కలకత్తా, సెప్టెంబరు 15

ఈ యేడాది ఇంతవరకు 569 మంది పాకిస్తాన్ జాతీయులు తగు అనుమతి పత్రాలు లేకుండా పశ్చిమ బెంగాల్లోకి ప్రవేశించడం వలన అరెస్టు చేయబడ్డారని ఆ రాష్ట్ర శాసన సభలో పోలీసు మంత్రి శ్రీ కె. పి. ముఖర్జీ నేడు తెలియజేశారు.

ఇందులో 403 మంది తమ శిక్షలను అనుభవించి, పాకిస్తాన్ కు వెళ్ళిపోయారు. తతిమ్మా 166 మంది యింకా విచారణలో వున్నారు. ఒకరు నిర్దోషి అని రుజువు కావడంవలన పాకిస్తాన్ కు తిరిగి పంపించివేశారు.

.ఐరాసపై షోంబే "సంపూర్ణ యుద్ధం"

తుదకంటా పోరాడుతానని ప్రగల్భాలు

లియోపాల్డ్విల్లీ, సెప్టెంబరు 15

తన 'ప్రభుత్వం' ఐరాసపై సంపూర్ణ యుద్ధాన్ని జరుపుతోందని కటాంగా అధ్యక్షుడు అయిన షోంబే నేడొక రహస్య రేడియో ప్రసంగంలో ప్రకటించాడు.

బుడాపెస్టు ఘటనలకన్నా ఘోరమైన క్రూర కృత్యాలతో అంతేలేని ఐరాస దొంగదాటుగా జరిపిన దురాక్రమణను గూర్చి స్వేచ్ఛా ప్రపంచానికి కటాంగా ప్రభుత్వం తెలియజేసిందని షోంబే అన్నాడు. ఐరాస చర్య అంతర్జాతీయ సంప్రదాయాలన్నింటికీ విరుద్ధమన్నాడు.

షోంబే యింకా యిలా అన్నాడు: "నా ప్రభుత్వం పారిపోవటంలేదు, ఎవరిచేతుల్లో బందీగానూలేదు. [illegible] మిక్కిలి ఐరాస సేనల్ని ఎదుర్కొని పోరాడడంలో తలమునకలైవుంది.

"చిత్తశుద్ధితో స్వేచ్ఛను ప్రేమించే దేశాలన్నింటికీ కటాంగా ప్రభుత్వానికి నైతిక, భౌతిక సహాయాన్ని అందివ్వవలసిందిగా నాప్రభుత్వం విజ్ఞప్తిచేసింది. ఏమంటే నాప్రభుత్వం తుదివరకూ స్వాతంత్ర్యం కోసం పోరాడ్డానికే నిశ్చయించుకున్నది"

ఇదిలావుంటగా షోంబే ప్రసంగాన్ని ప్రసారంచేసిన రేడియో ట్రాన్స్మిటర్ గల "సాబీనా" అనే బెల్జియం విమానయానసంస్థకు చెందిన సంపూర్ణ "ఎంబి-కాంగో డిసి-4" విమానం ఎలిజబెత్విల్లీ విమానాశ్రయం వద్ద అగ్నిప్రమాదానికి లోనైందని తెలిసింది.

ఐరాస అధికారితో షోంబే భేటీ

ఎలిజబెత్విల్లీలోని ఐరాస అధికారి మైఖేల్ టాంబ్లైన్ కటాంగా రేడియోలో ప్రసంగిస్తూ, షోంబే ఐరాస ప్రధానప్రతినిధియైన డాక్టర్ ఓబ్రీన్ ను కలుసుకున్నారని చెప్పాడు.

అయితే ఎలిజబెత్విల్లీలోని ఐరాస సేనలుమాత్రం కాంగోనుండి కటాంగా వేర్పాటుపరిస్థితి అంతమొందించేందుకు ఉద్దేశించబడ్డ భద్రతాసంఘ తీర్మానానికి కట్టుబడి వుంటాయని టాంబ్లైన్ చెప్పాడు.

బ్రిగేడియర్ రాజా ప్రకటన

కటాంగాలోని ఐరాస దళాలకు సేనాధిపతిగావున్న బ్రిగేడియర్ రాజా రేడియోలో ప్రసంగిస్తూ కాంగో నలుమూలలనుండి ఐరాస దళాలు కటాంగాకు వస్తున్నట్లు ప్రకటించాడు.

ఎలిజబెత్విల్లీలోని ఐరాస సేనలపై దాడి జరిగితేతప్ప కాల్పులకు దిగవద్దని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

నిన్న నగరంలో విధింపబడ్డ కర్ఫ్యూ ప్రస్తుతం రద్దయింది. నగరంలో ఆహార కొరతగానీ, తదితర అవసర వస్తువుల కొరతగానీలేదు.

టెలిఫోన్ సంబంధాలుకూడా కొంతవరకు బాగుచేయబడ్డాయి.

గత కొన్ని రోజులుగా జాడోట్ విల్లీలో చిక్కుపడ్డ ఐరాసకు చెందిన ఐరిష్ దళం ఇవ్వాళ దాడులన్నింటిని ప్రతిఘటించి నిలబడ కలిగిందని ఐరాస అధికారి టాంబ్లైన్ అన్నాడు. ఐరిష్ దళంపై నేడు కూడా షోంబే ముఠాకు చెందిన జెట్ విమానం దాడిచేసింది. షోంబే సేనలు అనేకమంది ఖైదీలను పట్టుకున్నాయి. వీరిలో ఐరాసకు ముఖ్యసమాచారం అందించిన ఇద్దరు బెల్జియన్ ఆఫీసర్లుకూడా వున్నారు.

ఐరాస సేనలను ఎదిరించి పోరాడుతున్నవారిని పట్టుకున్నప్పుడు వారిని కాల్చి చంపవలసిందిగా ఐరాస ఆజ్ఞలు జారీ చేసినట్లు వ్యాప్తమైన వదంతులను బ్రిగేడియర్ రాజా ఖండించారు. యూనిఫారంలోవున్న ఏ సైనికుడిపైనా అటువంటిచర్య తీసుకొనే సమస్యలేదన్నారు. కాని కాల్పులు సాగించే మామూలు పౌరులు మాత్రం కాల్చబడతారని రాజా అన్నారు.

ఖైదీలుగా చిక్కిన 23 గ్గురు ఐరిష్ సైనికులు

ఎలిజబెత్విల్లీలో జరిగిన కొందరు దాడుల అనంతరం కటాంగా (షోంబే) సైన్యంచేతుల్లో ఇప్పుడు ఐరాసకు చెందిన ఐరిష్ సైనికులు ఇరవైముగ్గురు బందీలుగా వున్నారు.

పశ్చిమ జర్మనీ వ్యాఖ్యాత కథనం

తాము రెండు రోజులపాటు ఆహారంగానీ, మందుగుండు సామాగ్రిగానీ, ఎట్టి ఆదేశాలుగాని లేకుండా గడిపామని ఒక ఐరిష్ సైనికుడు తనకు చెప్పినట్లు పశ్చిమ జర్మన్ టెలివిజన్ వ్యాఖ్యాత ఒకరు తెలియచేశాడు.

ఐరాస సేనలోని స్వీడిష్ సేనలు కూడా ఐరాస చర్యతో విభేదిస్తున్నాయని స్వీడిష్ సైనికాధికారి ఒకరు తెలియజేశారని అన్నారు.

ఎలిజబెత్విల్లీ పోస్టాఫీసువద్ద వున్న ఐరాస దళంపై షోంబే సేనలు నాల్గవసారి రాత్రి దాడి చేశాయి. నేటి ఉదయం ఎలిజబెత్విల్లీ నగర నడిబొడ్డున జరిగిన కాల్పుల్లో అనేకమంది పౌరులు మరణించినట్లు తెలుస్తోంది వీధులన్నీ నిర్మానుష్యమైనాయి అనేక భవనాల గోడలన్నీ [illegible]. ఒక మోర్టారు గుండు ప్రేలుడువల్ల బ్రిటిష్ విలేకరి వుంటున్న హోటల్ గది బ్రద్దలైపోయింది అయితే ఆ విలేకరి ఆ గదిలో లేరు.

షోంబే రేడియో ప్రచారం

కటాంగా సేనలకు చెందిన ఖైదీలను ఐరాసు అధికారులు విడిచిపెట్టని పక్షంలో ఐరాసకు చెందిన ఐరిష్ సైనికులు పట్టుబడితే వారిని కాల్చి చంపుతామని షోంబేకు చెందిన "కటాంగా ఫ్రీ రేడియో" బెదిరించింది. ఈ రేడియో ప్రసంగం కాంగోలీస్ భాషలో ప్రసారమైంది షోంబే దేశబహిష్కృతుడుగా ప్రకటించబడ్డట్లు కూడా ఇతర రేడియో సంకేతాల ద్వారా తెలియవచ్చింది. సాయుధుడైన ప్రతి తెల్లవాడూ కాల్చి చంపబడ్తాడు అని ఆ సంకేతాలలో వుంది.

ఐరాస చర్యపట్ల బ్రిటన్ కినుక

అంతర్యుద్ధ ప్రమాదమున్నప్పుడు అవసరమైతే బలప్రయోగానికికూడా పూనుకోవచ్చునన్న ఐరాస సర్వసభ్య సమావేశ తీర్మానానికి కటాంగాలో ఐరాసు అధికారవర్గం కల్పించిన భాష్యంతో బ్రిటన్ ఎంతమాత్రమూ ఏకీభవించదని వాషింగ్టన్లో పర్యటిస్తున్న బ్రిటిష్ విదేశాంగ శాఖ అధికారి జాకర రస్సెల్ చెప్పాడు.

కాంగో రిపబ్లిక్లో కటాంగా విలీనీకరణ బ్రిటన్ కు ఇష్టమేగాని, ఆ పని శాంతియుత పద్ధతులద్వారా మాత్రమే జరగాలని ఆయన అన్నారు.

నిన్న పశ్చిమదేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో కటాంగా పరిస్థితినిగూర్చి చర్చించారని రస్సెల్ తెలిపాడు.

ఐరాస ప్రతినిధి ఇంటిపై బాంబులు

లియోపాల్డ్విల్లీ, సెప్టెంబరు 15

కటాంగాలోని షోంబే సేనలకు చెందిన జెట్ విమానమొకటి నేటి సాయంత్రం ఎలిజబెత్విల్లీలోని ఐరాసు కేంద్రాలపైన, 20 మైళ్ళ దూరంలోవున్న కామినా విమాన స్థావరంపైన బాంబులు వేసిందని ఐరాస అధికారి తెలిపాడు.

ఎలిజబెత్విల్లీలో ఈ విమానం ఐరాస ప్రధాన ప్రతినిధియైన ఓబ్రీన్ ఇంటిపై, బలూబా తెగకు చెందిన కాందిశీక శిబిరంపైనా బాంబులు కురిపించింది.

అప్పటినుండి ఓబ్రీన్ లియోపాల్డ్విల్లీ అధికారులతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నారు.

ఎలిజబెత్విల్లీకి వాయువ్యంగా 70 మైళ్ళలోవున్న జాడోట్విల్లీ పట్టణం షోంబే సేనల వశమైనట్లు షోంబేకు చెందిన రేడియో ప్రసారంచేసినట్లు ఐరాస అధికారి ఒకరు చెప్పారు.

ఐరాసు సేనలకూ, షోంబే సేనలకూ జరిగిన పోరాటంలో 56 మంది ఐరిష్ సైనికులు చనిపోయారని షోంబే రేడియో ప్రకటించింది.

అయితే జాడోట్విల్లీ ఐరాస చేజారిపోయినట్లు ఓబ్రీన్ సూచనమాత్రంగానైనా చెప్పలేదనికూడా ఐరాస అధికారి అన్నారు.

ఐరాసనే లక్ష్యపెట్టని ఫ్రాన్స్ వైఖరి

మాలీ అధ్యక్షుడు కైటా ఖండన; తటస్థదేశాల సందేశానికి కెన్నెడీ సందేశం ప్రోత్సాహకరమని వెల్లడి

న్యూయార్క్, సెప్టెంబరు 15

"ఐరాస సర్వసభ్య సమావేశ తీర్మానాలను, వాంఛలనూ ఖాతరు చేయకుండా ఫ్రాన్స్ అణ్వస్త్ర పరీక్షలను జరుపుతుంటూ వచ్చింది. ఫ్రాన్స్ ను బలపర్చే కొన్ని అగ్రరాజ్యాలు ఐరాస తీర్మానాలను త్రోసిరాజేసే ఫ్రాన్స్ చర్యను ఖండించలేకపోయాయి. దానితో ఈ సమస్యపట్ల ఒక రకమైన విరక్తి ప్రదర్శితమవుతోందన్న అభిప్రాయం ఏర్పడింది: అందువల్ల తిరిగి అణ్వస్త్ర పరీక్షలను కొనసాగించడానికి సోవియట్ తీసుకున్న నిర్ణయంపట్ల బెల్గ్రేడ్ తటస్థ మహాసభ నిర్దిష్టమైన వైఖరిని తీసుకోలేకపోవడానికి యిదొక కారణం, అని మాలీ రిపబ్లిక్ అధ్యక్షుడు మొడిబో కైటా నేడిక్కడ ఐరాస పాత్రికేయుల సంఘం ఏర్పాటుచేసిన విందులో ఆఖరిగా విలేకరి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ స్పష్టం చేశారు.

అంతర్జాతీయ ఉద్రిక్తతా నివారణకు కెన్నెడీ క్రుశ్చేవ్ లు సమావేశం కావాలని బెల్గ్రేడ్ తటస్థ మహాసభ చేసిన విజ్ఞప్తి సందర్భంలో తనకూ, ఇండోనేషియా అధ్యక్షుడు సోకర్నోకూ అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ యిచ్చినసమాధానం "ప్రోత్సాహకరం"గా వుందని కూడా కైటా తెలిపారు.

కైటా యింకా యిలా అన్నారు: "మేము కెన్నెడీతోనూ ఇతర అమెరికా నాయకులతోనూ జరిపిన సంభాషణలు, [illegible] ఇదే విషయమై ప్రధాని కృశ్చేవ్ తో జరిపిన చర్చలలో ప్రతిధ్వనించితే నేను మరింత ఆశావాదినవుతాను."

సోవియట్ అణు పరీక్షపై కైటా వివరణ

సోవియట్ అణుపరీక్షలను తిరిగి ప్రారంభించడంపట్ల బెల్గ్రేడ్ తటస్థ దేశాల మహాసభ అనుసరించిన వైఖరి అమెరికాలోనూ ఇతరచోట్ల అనేకమంది ప్రజలను విస్మయ పరిచిందనీ, ఆశాభంగం కల్గించిందనీ ఒక అమెరికా విలేకరి ఆరోపించగా దానికి సమాధానమిస్తూ కైటా యిలా చెప్పారు:

"బెల్గ్రేడ్లో తటస్థదేశాల సభ ప్రారంభమైన మరునాడే సోవియట్ యూనియన్ తిరిగి అణుపరీక్షలు ప్రారంభించిదన్న వార్త విన్నాము.

"ఈసమస్య ద్విముఖమైనది: ఒకటి-కొన్ని అగ్రరాజ్యాలతో ఫ్రాన్స్ కున్న సంబంధాలనూ, కొన్ని సమయాల్లో అగ్రరాజ్యాల కోర్కెలనూ, ఐరాస సర్వసభ్య సమావేశం అనేక దఫాలుగా చేసిన సూచనలనూ ఖాతరు చేయకుండా ఫ్రాన్సు అణుపరీక్షలు జరుపుతూ వచ్చింది. ఐరాస నిర్ణయాలను లక్ష్యపెట్టకుండా ఫ్రాన్స్ జరిపిన ఈ చర్యను ఫ్రాన్సును బలపర్చే కొన్ని అగ్రరాజ్యాలు ఖండించలేదు. ఫలితంగా, ఈ సమస్య విషయంలో ఒక విధమైన విరక్తి అమలు జరుగుతున్నదన్న అభిప్రాయం మాకు ఏర్పడింది.

"ఇక రెండో విషయం: బెల్గ్రేడ్ మహాసభ అమెరికా, సోవియట్ యూనియన్లకు సంకేతాలివ్వాల్సి వుంది. బెల్గ్రేడ్సభ నిర్ణయాల్లో ఏ ఒక్కటీ, బెల్గ్రేడ్సభ సంయుక్త ప్రకటనలోని అంశాలలో ఏ ఒక్కటీ, రెండుకూటాలలో ఏ ఒక్కదాన్నిగాని లేదా ఏ దేశాన్నిగాని వేలుపెట్టి ఖండించి యుండలేదన్న వాస్తవాన్ని మీరు గమనించేవుంటారు.

అసమ పోరాటాలు

"ఇదే సందర్భంలో మీ దృష్టికి మరికొన్ని విషయాల్ని తీసుకువస్తాను. ఇప్పటికి ఏడు సంవత్సరాలుగా అల్జీరియాలో అసమ పోరాటం కొనసాగుతూనేవుంది. అలాగే అంగోలాలో వందలాది స్త్రీలనూ, పిల్లలనూ హత్యగావించు తున్నారు. అయినా అల్జీరియా, అంగోలాలలో సాగే ఈ పోరాటాల్లో ఫ్రాన్స్, పోర్చుగల్లుకు ఆయుధాలు సప్లయి చేస్తున్న కొన్ని దేశాలున్నాయి. ఈ సహాయం ఉద్దేశం, ఈ ఘోర హత్యాకాండలో నిమగ్నమైయున్న ఫ్రాన్స్, పోర్చుగల్లులకు సహాయం అందివ్వడమే.

"అల్జీరియా, అంగోలా ప్రజలుకూడా మనకులాగే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కోరుతున్నారు. ఏ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల పరిరక్షణకోసం ఐరాస సంస్థ ఏర్పడిందో ఆ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసమే ఈ దేశాల ప్రజలు అర్రులుచాస్తున్నారు. అందువల్ల బెల్గ్రేడ్ సభ విజయవంతం కావాలంటే, ఏ రకమైన ఖండనలకు దిగరాదని, అగ్రరాజ్యాల చిత్తశుద్ధికి, శాంతిపట్ల తమకున్న బాధ్యతలనూ, వాంఛలనూ అగ్రరాజ్యాలు గుర్తించేటట్లు విజ్ఞప్తిచేయాలని మహాసభ దేశాలు భావించాయి మరో ప్రపంచ యుద్ధం రాకుండా చేసేందుకై సంప్రతింపులకు పూనుకోవాలని అగ్ర రాజ్యాలకు విజ్ఞప్తి చేయాలని భావించాయి బెల్గ్రేడ్ మహాసభ సోవియట్ అణుపరీక్షల నిర్ణయంపట్ల లేదా యింకా అనేక ఇతర సమస్యలపైనా ఎట్టి నిర్దిష్ట నిర్ణయమూ తీసుకొనపోవడానికి ఇదే కారణం."

చండీఘర్, సెప్టెంబరు 15

అంబాలా గురుద్వారాలో సారాబుడ్లు దొరకడం తనకు చాలా అవమానకరంగా ఉందని పంజాబుముఖ్యమంత్రి శ్రీ కైరాన్ నేడు ప్రకటించారు గురుద్వారాలలో గూండాలనూ, నేరస్థులనూ దాచడమేగాక అక్కడ అనేక నీచమైన కార్యాలుకూడా చేస్తున్నారని ఆయన అన్నారు.

కేంద్ర పునరావాస శాఖ రద్దుచేయరాదు

పశ్చిమ బెంగాలు శాసనసభ ఏకగ్రీవ తీర్మానం

కలకత్తా, సెప్టెంబరు 15

అన్ని తరగతుల కాందిశీకుల పునరావాస సమస్యలను సంతృప్తికరంగా పరిష్కారమయ్యేవరకు కేంద్ర పునరావాసశాఖను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని పశ్చిమబెంగాలు శాసనసభ నేడు ఒక అనధికార తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది

తీర్మానాన్ని మొదట ఫార్వర్డుబ్లాక్-మార్క్సిస్టు సభ్యుడు శ్రీ మల్లిక్ చౌదరి ప్రతిపాదించారు. దానిని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ ముఖర్జీ సవరించిన రూపంలో సభవారు ఆమోదించారు. తీర్మానంలో ఇలా ఉంది:" నిర్వాసితుల పునరావాస సమస్య ఇంకా అపరిష్కృతంగా ఉన్నందున ఈ దశలో పునరావాస శాఖను మూసివేయడం విజ్ఞతకాదని సభ భావిస్తున్నది. అలా చేస్తే ఈ రాష్ట్రం పునరావాస భారం పడడమే కాక రాష్ట్రపు ఆర్థిక వనరులు తరిగి పోతాయి. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం పునరావాస శాఖను ఎత్తివేయాలని నిశ్చయిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పునరావాస సమస్యలను ఎదుర్కొనడానికి తగినన్ని నిధులను సమకూర్చాలి."

ప్రభుత్వ పునరావాస విధానాన్ని విమర్శిస్తూ ప్రతిపక్ష నాయకులు శ్రీ జ్యోతిబాసు కాందిశీకుల కోర్కెలకు విరుద్ధంగా వారిని దండకారణ్యానికి పంపించ కూడదని అన్నారు రాష్ట్రంలోనే వారికి పునరావాసం కల్పించడానికి సకల మార్గాలను వెతకాలని ఆయన అన్నారు. కాందిశీకుల శిబిరాలకు సమీపంగా పరిశ్రమలను స్థాపిస్తే చాలమంది కాందిశీకులకు జీవనోపాధి ఏర్పడుతుందని శ్రీ జ్యోతిబాసు అన్నారు.

3 వేల మంది కాందిశీకుల ప్రదర్శన

కలకత్తా చుట్టుప్రక్కలనుంచి, పొరుగు జిల్లాలనుంచి వచ్చిన మూడు వేలమంది కాందిశీకులు ప్రభుత్వ పునరావాస విధానానికి నిరసనగా నేడు శాసనసభా భవన ప్రాంతం వెలుపల ప్రదర్శనం జరిపారు ప్రదర్శనకు వివిధ రాజకీయ పక్షాలవారు, కమ్యూనిస్టు నాయకులు నాయకత్వం వహించారు. పి. యస్. పి. నాయకులు, పాకిస్తాన్ మాజీ న్యాయమంత్రి శ్రీ మండల్ నేతృత్వాన ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

శాసనసభ ప్రాంతంలో 144 వ సెక్షన్ విధించి, పోలీసులు ప్రదర్శకులను శాసనసభ ప్రాంగణం ముందు నిలిపివేశారు.

శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ జ్యోతిబాసు, పి.ఎస్.పి. సభ్యుడు శ్రీ హరిదాస్ మిత్రాలు ప్రసంగిస్తూ వేలాది కాందిశీకులు శాసనసభ వెలుపల వేచివున్నారని, పునరావాస మంత్రి శ్రీ పి.సి. సేన్ వారిని కలుసుకొని వారి ఇబ్బందులను తెలుసుకోవాలని కోరారు. శ్రీ సేన్ అందుకు నిరాకరించారు. ప్రదర్శకుల తరఫున అందజేయబడిన రెండు విజ్ఞప్తి పత్రాలను మాత్రం స్వీకరించారు. పునరావాస శాఖను ఎత్తివేయరాదని విజ్ఞప్తి పత్రాలలో కోరబడింది. సాధ్యమైనంతవరకు పశ్చిమబెంగాలులోనే కాందిశీకులకు పునరావాసం కల్పించాలని, రాష్ట్రంలో కాందిశీకులు కట్టుకొన్న కాలనీలకు శాశ్వతత్వం కల్పించాలనికూడా కోరబడింది.

కార్యవర్గ తీర్మానం

(1వ పేజీ తరువాయి)

లయ్యింది. పంజాబులో పరిస్థితి చాలా తీవ్రంగా వున్నది అందుచేత భారత ప్రభుత్వం తన ప్రజాతంత్ర వ్యతిరేక వైఖరిని విడనాడి, పంజాబును భాషా ప్రాతిపదికపై పునర్విభజించాలనే సూత్రాన్ని వెంటనే ఆమోదించాలని యీ కార్యవర్గం విజ్ఞప్తి చేస్తున్నది. అలాంటి చర్యల ఫలితంగా పంజాబును అవాంఛనీయమైన పరిణామాల నుండి కాపాడవచ్చుననీ, ఆ రాష్ట్రంలో మతైక్య సామరస్యాన్ని సాధించవచ్చుననీ యీ కార్యవర్గం ఆశిస్తున్నది

"పంజాబీ భాషా రాష్ట్రం కావాలన్న ప్రజాతంత్ర కోర్కెకు, మత స్వభావాన్ని ఆపాదించాలని పంజాబులోను, ఇతరత్రా కూడ సిక్కు, హిందూ మత తత్వవాదులుచేసే ప్రయత్నాలను కార్యవర్గం ఖండిస్తున్నది. ఈ మతతత్వవాదుల యత్నాలను ఓడించడానికి సర్వవిధాల కృషి సాగించాలని సకల ప్రజాతంత్ర పార్టీలను, సంస్థలను, ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నది

"పంజాబీ భాషారాష్ట్రం ఏర్పడాలన్న ప్రజాతంత్ర కోర్కెను సిక్కులకు వ్యతిరేకంగా ఏదో విచక్షణ చూపుతున్నారన్నదానితో ముడిపెట్టి యీ సమస్యను ఐరాసకు నివేదించాలన్న ప్రతిపాదనను కూడా యీ కార్యవర్గం ఖండిస్తున్నది. భాషాప్రయుక్త పునర్నిర్మాణమనే యీ ప్రజాతంత్రయుత కోర్కెను ఎలాంటి మధ్యవర్తిత్వానికి నివేదించాలని ప్రతిపాదించడమైనా దానివల్ల మతతత్వశక్తులను బలపరచడమే కాగలదని హెచ్చరిస్తున్నది. భాషా ప్రాతిపదికపై ఒకసారి పంజాబీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే యీ కలుషిత శక్తులను పూర్తిగా ఓడించవచ్చుననీ, పంజాబు అంతటా సుహృద్భావ వాతావరణం వ్యాపిస్తుందని యీ కార్యవర్గం విశ్వసిస్తున్నది.

"పంజాబీ వ్యవహారాలలో భారత ప్రభుత్వం జోక్యం కలిగించుకోవాలనీ, ఆ రాష్ట్రమంతటా విచ్చలవిడిగా నిర్బంధ విధానాన్ని అమలు జరుపుతూ ఒక ప్రమాదభరిత మార్గాన్ని అనుసరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిరోధించాలని యీ కార్యవర్గం విజ్ఞప్తి చేస్తున్నది. పంజాబీ రాష్ట్రంకోసం, పౌరసత్వ హక్కులకోసం జరిగిన ఆందోళనలో అరెస్టయినవారందరినీ విడుదల చేయాలని డిమాండు చేస్తున్నది. ఇంకా అమలులోవున్న వారంట్లను ఉపసంహరించి, ఆ రాష్ట్రంలో మామూలు పరిస్థితి ఏర్పడడానికి పూనుకోవాలని కోరుతున్నది.

"పంజాబు ప్రభుత్వం సాగిస్తున్న మూకుమ్మడి నిర్బంధ విధానాన్ని ఖండించి, దానిని నిలిపివేయించడానికి ప్రజాతంత్ర సంస్థలూ, ప్రజాస్వామ్య శక్తులూ కృషిచేయాలని ఈ కార్యవర్గం విజ్ఞప్తి చేస్తున్నది".

'విశాలాంధ్ర' వారోత్సవం

సంవత్సరం చందాలు 64, ఆరుమాసాలవి 91 కి డబ్బుచెల్లింపు

శనివారంనాడు ఆఫీసుకు చేరిన డబ్బు వివరాలు

విజయవాడ, సెప్టెంబరు 16

నేడు "విశాలాంధ్ర" కార్యాలయంలో సంవత్సరచందాలు 64, అర్థ సంవత్సర చందాలు 91, మరికొన్ని మూడు మాసాల చందాలకు వివిధప్రాంతాలనుండి డబ్బు చెల్లించబడింది

వాటి వివరాలు:

ఖమ్మం జిల్లా ఖమ్మంనుంచి 17 సంవత్సర చందాలు, 14 అర్థసంవత్సర చందాలు, మూడుమాసాల చందా 1; సిద్దిపేట నుంచి 5 సంవత్సర చందాలు, 6 అర్థసంవత్సర చందాలు, మూడుమాసాలచందాలు 2; ముప్పవరం నుంచి 2 అర్థసంవత్సరచందాలు; పశ్చిమ గోదావరిజిల్లా పాలకొల్లు నుంచి 2 సంవత్సరచందాలు, 14 అర్థ సంవత్సర చందాలు, మూడుమాసాల చందాలు 2, కృష్ణాజిల్లా కంభంపాడు నుంచి 1సం॥ చందా, 4 అర్థసం॥ చందాలు, తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరం నుంచి 4 సంవత్సర చందాలు, 1 అర్థ సంవత్సర చందా, మూడు మాసాల చందాలు 2; మహబూబ్ నగర్ నుంచి 6 అర్థ సంవత్సర చందాలు; గుంటూరు జిల్లా పరుచూరు నుంచి 8 సంవత్సర చందాలు, 5 అర్థ సంవత్సర చందాలు, యితరములు 2, కృష్ణాజిల్లా కోడాలి సెంటరునుంచి 8 సంవత్సర చందాలు, 8 అర్థ సంవత్సరచందాలు; శ్రీకాకుళం సెంటరునుంచి 3 సంవత్సర చందాలు, 3 అర్థ సంవత్సర చందాలు; గుంటూరు జిల్లా పరుచూరుతాలూకా పెదనందిపాడు నుంచి 6 అర్థసంవత్సర చందాలు; అనంతపురంజిల్లా యాడికినుంచి ఒక సంవత్సరం చందా, 4 అర్థ సంవత్సర చందాలు; పశ్చిమ గోదావరిజిల్లా పాలకొల్లునుంచి 6 అర్థసంవత్సరచందాలు; కృష్ణాజిల్లా పెడననుంచి రెండవ దఫా 5 సంవత్సర చందాలు, 7 అర్థ సంవత్సర చందాలు, మూడు మాసాల చందాలు 8, ఖమ్మంజిల్లా భద్రాచలం నుంచి 1 సంవత్సర చందా, 1 అర్థ సంవత్సర చందా; పశ్చిమ గోదావరి జిల్లా శివరావుపేటనుంచి 11 సంవత్సర చందాలు, 4 అర్థ సంవత్సర చందాలు; కర్నూలుజిల్లా నంద్యాలనుంచి మూడవ దఫా 4 సంవత్సర చందాలు, అర్థ సంవత్సర చందాలు 6 చేరాయి.

కలకత్తాలో రవాణా కార్మికుల మూకుమ్మడి రాయబారం

కలకత్తా, సెప్టెంబరు 15

కలకత్తాలోని రాష్ట్ర ప్రభుత్వ రవాణాశాఖ కార్మికులు తమ ఇబ్బందులను ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ కు నివేదించడానికి నేడు సామూహికంగా శాసనసభ భవనం వద్దకు రాయబారం వెళ్ళారు. వారితో కలకత్తా ట్రాంవేస్ కంపెనీ కార్మికులు కూడా చేరారు.

కాని శాసనసభ ప్రాంతంలో 144 వ సెక్షను విధించి కార్మికులను వెలుపలనే పోలీసులు నిలిపివేశారు. రవాణా కార్మికుల నాయకుడు, శాసనసభ్యుడు అయిన శ్రీ హేమంత్ బోస్ శాసనసభలో కార్మికుల సామూహిక రాయబారం విషయమై ప్రస్తావించి వారి మెమొరాండంను ముఖ్యమంత్రికి అందించారు. తరువాత కార్మికులు వెళ్ళిపోయారు. పని పరిస్థితులను మెరుగు పరచాలనీ, దసరాకు ఒక నెల బోనసు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

కార్మికులు సామూహికంగా రాయబారంలో పాల్గొన్నందున ట్రాం, బస్సు రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది.

భాషా సమస్యపై ప్రభుత్వ వైఖరిలో పెద్ద మార్పు రావాలి

[జాతీయైక్యతను సాధించాలనే ఉద్దేశ్యంలో ఇటీవల శ్రీ నెహ్రూ ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు ఆ సమావేశంలో ఒక్క భాషా సమస్య తప్ప, తదితర జాతీయైక్య సమస్యలు చర్చించనేలేదు చివరకు భాషా సమస్యపై ఈ సమావేశం రూపొందించిన 'మూడు భాషల సూత్రం' కూడా, ఏవిధంగా జాతీయాభీష్టాన్ని నెరవేర్చదో ఈ వ్యాసంలో వివరించబడింది]

శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్

ఆగష్టు రెండవవారంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం గురించి, దేశంలో పత్రికలు జూలై మాసాంతంలోనూ, ఆగష్టు తొలిదినాల్లోనూ అతి విరివిగా ప్రచురించాయి.

ఈ సమావేశం గురించి 'టైమ్స్ ఆఫ్ ఇండియా' విలేకరి యీ విధంగా వ్రాశాడు:

“ఈ సమావేశాన్ని శ్రీ నెహ్రూ సమావేశపరిచారు. ఇంతకు ముందు జూన్‌లో జరిగిన సమావేశం కొనసాగింపే యీ సమావేశం. జాతీయైక్యతను పెంపొందించుటకూ, కులమత తత్వాలను ఎదుర్కొనేందుకూ మార్గాలనూ, సాధనాలనూ ఈ సమావేశం చర్చిస్తుంది. మైనారిటీ మతస్థులకు న్యాయం చేకూర్చేటందుకు [illegible] ఏర్పరిచే విషయమూ చర్చింపబడుతుంది.

కాగా తీరా సమావేశం పూర్తయిన తర్వాత, వెలువడిన ప్రకటనను బట్టి, అనుకున్నదానికన్నా, యీ సమావేశ పరిధి చాలా పరిమితం చేయబడిందని తేలుతుంది. ఆ ప్రకటనలో యీవిధంగా వుంది:

ఈ సమావేశ చర్చల్లో ప్రధానమైన అంశము, 'భాషా సమస్య, దానివివిధ రూపాలు.' మతతత్వాలూ, రాష్ట్రీయ, ప్రాంతీయ ద్వేషాలూ, [illegible] జాతీయైక్య సమస్యలు సమావేశ చర్చనీయాంశాలు కాలేదు.

ఇటువంటి జాతీయైక్యతకు చెందిన ముఖ్యమైనటువంటి అంశాలు యీ సమావేశంలో ఎందుకు చర్చించలేదో ఎవరికీ అర్థం కావడంలేదు జాతీయ అనైక్యతకు వేరే ప్రమాదకారణంనుండి తరిమివేయబడినట్లు ఈ సమావేశంలో పాల్గొన్నవారు భావించలేదు కదా! జాతీయ అనైక్యతకు దారితీసే శక్తుల్లో, పరిష్కరించవలసిందెల్లా యీ భాషా సమస్య ఒక్కటేనని యీ సమావేశంలో పాల్గొన్నవారు భావించి వుండరనేది స్పష్టమేకదా!

పైన తెల్పిన ప్రకటన వెలువడిన తర్వాత రెండు రోజులకు, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ దేశంలోగల పరిస్థితిపై యీ విధంగా చెప్పారు. 'వివిధకులాల మధ్య, వివిధ మతాలమధ్యనున్న పాత భయాలూ - పాత ద్వేషాలూ, పాత గోడలూ యింకనూ మనలను చీల్చి వుంచుతున్నాయి మన ప్రజాస్వామిక వ్యవస్థ జాతీయైకత యొక్క నాలుగు సూత్రాలపైనా, సాంఘిక న్యాయమూ, లౌకిక సూత్రంపైనా ఆధారపడి వుంది లౌకిక సూత్రమనగా అన్ని మత విశ్వాసాలపట్ల గౌరవమూ, శాంతియుత సాంఘిక మార్పులపట్ల గౌరవమూను అటువంటి మన ప్రజాస్వామ్య వ్యవస్థను, పైన చెప్పిన అంశాలు దెబ్బతీస్తున్నాయి" కులమతాలపైనా, భాషపైనా గల పాత విశ్వాసాలను బ్రద్దలుగొట్టి నిజమైన ప్రజాస్వామిక రాజ్యాన్ని నిర్మింపవలసిందిగా' ఆయన విజ్ఞప్తి చేశారు

విస్మరింపబడిన ఉపరాష్ట్రపతి విజ్ఞప్తి

ఇతర భారత ప్రభుత్వ నాయకుల ప్రకటనలు చూచినా, పాలకవర్గపార్టీ నాయకుల ప్రకటన చూచినా అవి ఉపరాష్ట్రపతి విజ్ఞప్తి ధోరణిలోనే వున్నాయి. ఉపరాష్ట్రపతి అభిప్రాయమే, యథార్థంలో జాతీయనాయకత్వ దృష్టిలో వున్నప్పుడు, జాతీయ సమైక్యతను గురించి ఆలోచించే ముఖ్యమంత్రులు యీ సమావేశంలో ఆ సమస్యను మొత్తంగా ఎందుకు చర్చించలేదు? ఈ సమావేశంలోని చర్చ ఒక్క భాషా సమస్యకే ఎందుకు పరిమితం చేయబడింది? ఈ ప్రశ్నకు సమగ్రమైన సమాధానం రావడంలేదు.

భాషాసమస్యకూ, జాతీయైక్యత యొక్క యితర సమస్యలకూ గల సంబంధందృష్ట్యా ఆ సమస్యను యీ సమావేశం పరిశీలించ లేకపోయింది. తత్ఫలితంగా, యీ ముఖ్యమంత్రుల సమావేశం భాషాసమస్యను పరిశీలించిన పద్ధతికే విఘాతం కల్గింది. ఈ సమావేశంలో బోధనాభాషా, పాలకభాషా సమస్యలను చర్చించారు. ఈ సమస్యలపై సాగిన చర్చ పెత్తందారీ ధోరణిలో సాగించేగాని, జాతీయాభిప్రాయానికనుగుణ్యంగా సాగలేదు.

ప్రజాకార్యకలాపాలు, ఉన్నత తరగతి రాజకీయవాదుల సంకుచిత హద్దులను బ్రద్దలుకొట్టి, సామాన్య ప్రజల కందుబాటులోకి తేవడం వలన మాత్రమే భాషాసమస్య, రెండువిధాలుగా (బోధనాభాష, పాలకభాష) ప్రాముఖ్యానికి వచ్చింది. అప్పుడు మాత్రమే ఇంగ్లీషుస్థానే హిందీ, తదితర ప్రాంతీయభాషలను ప్రవేశపెట్టాలనే ప్రశ్న, సజీవమైన ప్రజల రాజకీయ సమస్యగా తయారైంది. ఈ పరిస్థితుల్లో, భాషారాష్ట్రాలపై కాంగ్రెసు తీర్మానాలూ కాంగ్రెసు పార్టీ నిర్మాణంలో కొన్ని సూత్రాలూ వెలువడ్డాయి.

జాతీయ డిమాండ్

ఇంగ్లీషు స్థానే హిందీని, తదితర ప్రాంతీయ భాషలనూ ప్రవేశపెట్టాలని జాతీయోద్యమం బ్రిటిషు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆ డిమాండును బ్రిటిషు పాలకులూ, వారి భారతీయ మిత్రులూ వ్యతిరేకించారు. బహుభాషలుగల మనదేశంలో, జాతీయ భాషను ప్రవేశపెట్టుటలో ఎదురయ్యే కష్టాలు అధిగమించరానివనీ, మన విద్య, పరిపాలన రంగాల్లో దీర్ఘకాలం యింగ్లీషు భాషే కొనసాగించాలనీ వారు చెప్పారు. ఆ విషయాన్ని [illegible]

ఇంగ్లీషుస్థానే హిందీ, తదితర ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టుటలో వచ్చే "అధిగమించరాని కష్టాలు" న్నాయని వారు చెప్పిన వాదనకే, ప్రధాని నెహ్రూ సమావేశపరచిన ముఖ్యమంత్రుల సమావేశం ఎట్టకేలకు అధికారయుతంగా బలపరిచింది "త్రిభాషా సూత్రానికి" యింతకన్నా వేరే వ్యాఖ్యానం యివ్వడం సాధ్యపడదు. ఈ త్రిభాషా సూత్రాన్ని గురించి పత్రికా ప్రకటనలో యీ విధంగా వుంది. “రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదింపులు చేసినమీదట, భారత ప్రభుత్వం త్రిభాషా సూత్రాన్ని రూపొందించింది. భాషా గ్రూపులను బోధించుటకుగాను సెకండరీ విద్యాదశలో అనుకూలపరచడానికి యీ సూత్రం రూపొందించబడింది.”

ఆ మూడుభాషలూ యివి: (1) ప్రాంతీయభాష, ఆ రాష్ట్రీ మాతృభాష (అనగా, రాష్ట్రీ మాతృభాష ఆ ప్రాంతీయభాష కానప్పుడుమాత్రం). (2) హిందీ, లేదా హిందీ మాట్లాడే ప్రాంతాల్లో మరోభాష. (3) ఇంగ్లీషు లేదా, మరో ఆధునిక యూరోపియన్ భాష.

ఈ త్రిభాషాసూత్రం, పైకి దోషరహితముగా కన్పించవచ్చు. ఎందుకల్లనంటే, సెకండరీ పాఠశాలల్లో విద్య పూర్తిచేసిన విద్యార్థికి, విద్యార్థినికి మూడు భాషలలో కొంత తెలుసుకొనే అవకాశం కల్గించేదా"? అని అనవచ్చు. కాని అసలుప్రశ్న ఏమంటే, ఈ మూడు భాషలనూ ఒకే పద్ధతిలో నేర్చుకోవలసి వున్నది. సెకండరీస్కూలు విద్యార్థులకు, యీ మూడు భాషల్లోనూ ఒకే అరహతా జ్ఞానమూ, ఒకే ప్రమాణంగల జ్ఞానమూ వుండవలెనా? లేదా, ఈ మూడుభాషలకూ భేదమున్నదా? ఉన్నచో సరిగ్గా ఆ భేదం ఎట్టిది, ఎంత?

ఈ సమస్యను జాతీయ, ప్రజారంజక దృష్టితో పరిశీలించితే, మాతృభాష, లేదా ప్రాంతీయ భాష అన్నది ఒక ప్రత్యేకత కల్గినట్టిదనే అభిప్రాయం తప్పక వస్తుంది. మాతృభాష, లేదా ప్రాంతీయ భాషనేది ఇంట్లో మాట్లాడుకునేభాష అన్నిరంగాల కార్యకలాపాల్లోనూ ఉపయోగించే భాష. అటువంటి భాషకుగల ప్రత్యేక, స్థానాన్ని అఖిలభారత భాషయిన, హిందిగాని, లేదా అంతర్జాతీయ భాషయిన యింగ్లీషు కాని పొందలేవు

అందువల్లనే బోధనాభాష, పాలకభాష (కేంద్రంనుండి రాష్ట్రప్రభుత్వ స్థాయి వరకూ) ప్రాంతీయభాషే ఉండాలని కాంగ్రెసు నాయకత్వం క్రింద జాతీయ ప్రజాస్వామికోద్యమం అభిప్రాయపడింది.

అఖిలభారత భాషయిన హిందీకొక విశిష్టస్థానం ఉన్నది. వ్యాపార వ్యవహారాలనూ, సాంస్కృతిక వ్యవహారాలనూ, రాజకీయ కార్యకలాపాలనూ, ఒక రాష్ట్రప్రజలు మరొక రాష్ట్రంవారితో హిందీభాష ద్వారా మాత్రమే కొనసాగించగల్గుతారు.

అంతర్రాష్ట్రీయ సంబంధ భాషగా ఉండే గౌరవప్రదమైన స్థానంనుండి ఇంగ్లీషును తొలగించడమన్న విషయానికి అద్భుతమైన ప్రాముఖ్యం వుంది. ఎందువల్లనంటే అంతర్రాష్ట్రీయ సంబంధాలకు విదేశీయ భాష నుపయోగించడం జాతీయ గౌరవానికే అవమానకరం, అంతేకాదు, ఆచరణ దృష్ట్యాకూడా, ఇంగ్లీషును నేర్చుకోవడంకన్నా, హిందీ భాషను నేర్చుకోవడం భారతీయునికి తేలిక.

కాని, అఖిలభారత సంబంధాల భాషగా హిందీని ప్రవేశపెట్టడం కూడా, రాష్ట్రస్థాయివరకూ బోధనాభాషగానూ, పాలకభాషగానూ ప్రాంతీయ భాషకుగల సముచిత స్థానానికి నష్టం వాటిల్లకుండా ఉండే పద్ధతిలో జరగాలి.

అంతర్జాతీయ భాషయిన ఇంగ్లీషు ఒక రకంగా ముఖ్యమైనది. అన్నిరంగాల్లోనూ అంతర్జాతీయంగా జరుగుతూన్న మార్పులను, ముఖ్యంగా సైన్సు, సాంకేతిక రంగాల్లో వస్తూన్న మార్పులను తెలుసుకోవడానికి, త్వరితంగా అభివృద్ధిపొందుతూన్న దేశానికి అంతర్జాతీయ భాషనుపయోగించడం అవసరం. మన చారిత్రక పరిస్థితుల దృష్ట్యా ఏ యితర భాషకన్నా ఇంగ్లీషు మనకు పైచెప్పిన అవసరాన్ని తీరుస్తుందనేది నిస్సంశయం.

ఇంగ్లీషు బోధన

అయితే, పైనతెల్పిన అవసరం నెరవేరే నిమిత్తం, బ్రిటిషు పాలకుల హయాములో ఇంగ్లీషు నేర్చుకున్న పద్ధతిగానే యిప్పుడూ నేర్చుకోవలసిన అవసరంలేదు. భారతీయ విద్యార్థికిగాని, విద్యార్థినికిగాని తమ మాతృభాషలో సంపాదించినంత అనర్గళత, ఇంగ్లీషుభాషలో అవసరంలేదు వారు, తమ కవసరమైన ఇంగ్లీషు సాహిత్యాన్ని చదువగల్గి పరిసరాలను తెలుసుకోగలిగి, కనీస స్థాయిలో యింగ్లీషు మాట్లాడగల్గితే సరిపోతుంది.

ముఖ్యమంత్రులు చేసిన నిర్ణయంలో అటువంటి తేడా కల్పించరు. ఈ సమావేశంలో మూడు భాషలకూ సమాన ప్రాముఖ్యమిచ్చినట్లే కన్పిస్తుంది. ఈ పద్ధతి మూడు భాషల్లోనూ బోధనా ప్రమాణాలు ఈ పద్ధతిమూలంగా దెబ్బతింటాయి.

మూడు భాషల్లోనూ విద్యార్థికి సమానమైన ప్రమాణం లభించేటట్లు రూపొందించడమూ, దానితో పాటుగా సైన్సు, సాంఘిక శాస్త్రాల్లోనూ సమానమైన ప్రమాణాన్ని లభింపచేయడం ఆచరణలో అసాధ్యం అట్లాకాక, ఏ భాష ఎట్టి పాత్రను నిర్వహించవలసి వుంటుందో ఆ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్వచిస్తే, అవసరమయిన పద్ధతిలో, అవసరమైనమేరలో బోధన యిచ్చే పద్ధతిని రూపొందించడం సాధ్యమవుతుంది.

చైతన్యయుత ప్రయత్నం

ఈమూడు భాషల్లో ప్రతిదానికీ సముచితమైన ప్రాముఖ్యం యిస్తూ ఉండే పథకాన్ని రూపొందించాలి

అనగా దాని అర్థం హిందీ, తదితర అన్ని ప్రాంతీయ భాషలనూ జాతీయ స్థాయిలో అభివృద్ధిచేయుటకు ఒక నిర్ణీత పథకంలో చైతన్యవంతమైన ప్రయత్నం కొనసాగించటం అన్నమాట కనీస సంఖ్యలో టెక్స్టు పుస్తకాలనూ, రిఫరెన్సు పుస్తకాలనూ, తదితర మౌలిక గ్రంథాలను పాఠశాలా, కళాశాల విద్యార్థుల ఉపయోగనిమిత్తం అన్ని భారతీయ భాషల్లోనూ జాతీయ కార్యక్రమ భాగంగా తయారు చేయించాలి అలాగే ప్రభుత్వ ఉద్యోగులుపయోగార్థం గ్లాసరీలను తయారు చేయించాలి

హిందీ భాషాభివృద్ధిని, కేంద్ర ప్రభుత్వానికీ, ప్రాంతీయ భాషలనూ, రాష్ట్రప్రభుత్వాలకూ విడిచిపెడితే ఈ పని జరగదు. ఎందువల్లనంటే, హిందీ మాట్లాడే ప్రజలకూ, హిందీయేతర భాషల ప్రజలకూ ఘర్షణ రాకుండా ఉండాలంటే, ఇంగ్లీషు నుండి ప్రాంతీయ భాషలకూ, ఇంగ్లీషు నుండి హిందీకి మార్పుచేయడం ఒకేసారి జరగాలి.

అటువంటి పద్ధతి అనుసరించి, యీ క్రమాన్ని త్వరితం చేయదగ్గన్నది యీ ముఖ్యమంత్రుల సమావేశం చేయలేదు. సరికదా, వారు తీసుకున్న నిర్ణయం అసలు అట్టిమార్పు పైననే నిషేధాన్ని విధిస్తున్నది. వారీ విధంగా వాదిస్తున్నారు: ప్రాంతీయ భాషలను విశ్వవిద్యాలయ బోధనాభాషగా చేయాలనే ధోరణి అనేక పద్ధతులకు ప్రస్తావాంఛనీయమే; కాని, అట్టి ధోరణి ఏ విశ్వవిద్యాలయానికి ఆ విశ్వవిద్యాలయం ప్రాంతీయతత్వం వంటివి పరచటకి, ఏకాకిగా చేయుచుంటుంది. అఖిలభారత భాష రూపంలో ఒకలింకు లేనిచో అధ్యాపకులూ, విద్యార్థులూ ఒక విశ్వవిద్యాలయంనుండి మరో విశ్వవిద్యాలయానికి సులభంగా వెళ్ళలేరు వివిధభాషా ప్రాంతాల్లోగల విశ్వవిద్యాలయాల మధ్య ఒక భాషాలింకు లేకపోవడంవలన విద్యాలక్ష్యమే దెబ్బతింటుంది.

విశ్వవిద్యాలయాల మధ్య అటువంటి ఉమ్మడి భాషా లింకు ప్రాముఖ్యం నొక్కి చెప్పబడింది. అటువంటి ఉమ్మడి భాషాలింకు ఇంగ్లీషూ, లేదా హిందీమాత్రమే కాగలవు. అంతిమంగా, అట్టిలింకు హిందియే కావాలి ఈ ఉద్దేశ్యం నెరవేరటకై హిందీని అనువుగా చేయుటానికి అన్నిప్రయత్నాలూ చేయాలి.

ఈ వాదన, పూర్తిగా అవాస్తవికమైనది. కారణాలివి:

ఇతర దేశాలకు మన విద్యార్థులు విద్యాభ్యాసానికై వెళ్ళినప్పుడు, ఆ దేశ భాష వారికి తెలియదు. అప్పుడు, వారా దేశభాషను, అర్థసంవత్సరంలోనో, లేదా సంవత్సరంలోనో నేర్చుకుంటున్నారు వారు భాషనూ పాఠ్యాంశాల్నీ ఒకేసారి నేర్చుకొంటున్నారు. అందువలన భాష తెలియక పోవడం అన్నది, భారతదేశంనుండి విదేశాలకు, విదేశాలనుండి భారతదేశానికి విద్యార్థుల రాకపోకలకు అడ్డుకాదనేది రుజువవుతూంది.

* ఇక, మన దేశంలోగల వివిధ విశ్వవిద్యాలయాల మధ్య విద్యార్థుల రాకపోకలకు మరింత సులువు ఏర్పడుతుందిగదా. 'మూడు భాషల సూత్రాన్ని' కొంతకాలం అమలుపరిస్తే, ప్రతి విద్యార్థికి హిందీలో, కొద్దివారాల్లో అతనికి అవసరమయిన మేరకు పరిజ్ఞానం వస్తుంది. అప్పుడు, భాషా అవధులు తొలగిపోతాయి.

ఒక హిందీయేతర విశ్వవిద్యాలయం నుండి, మరో హిందీయేతర విశ్వవిద్యాలయానికి వెళ్ళినప్పుడు, ఏ విశేష భాష కన్నా, ఆ విశ్వవిద్యాలయ భాష ద్వారగా, సులువుగా నేర్చుకోగలుగుతాడు.

వివిధ, విశ్వవిద్యాలయాల మధ్య సమాచారం యిచ్చి పుచ్చుకొనే విధానంలో, ప్రతి విశ్వవిద్యాలయంలోనూ అనువాద కార్యక్రమాన్ని ఎక్కువగా చేపట్టవలసి వుంటుందనేది స్పష్టం.

ఈ విధానం, ప్రతిదీ యింగ్లీషులోనో, హిందీలోనో సాగించాలనుకునేదానికన్నా ఎక్కువ శ్రమకూ, ఎక్కువ వ్యయానికీ దారితీస్తుంది కాని, ఇంగ్లీషునో, సర్వతోముఖంగా హిందీనో కొనసాగించడం వలన తగ్గే శ్రమా, వ్యయమూ, అన్ని భారతీయ భాషలనూ పుష్టింపచేయడం వలన వచ్చే లాభానికన్నా చాలా తక్కువ విశ్వవిద్యాలయ బోధనాభాషలుగా అన్ని భారతీయ భాషలనూ చేసినపుడూ, పరిపాలనా వ్యవహారాలూ రాష్ట్ర స్థాయిలోనూ, పరిపాలనా వ్యవహారాలకు వాటి నుపయోగించినపుడూ అవి వికసిస్తాయి

అభివృద్ధి దృష్టి

సైన్సు, సాంకేతిక, పరిపాలనా రంగాల్లో అత్యంత ఆధునిక భావాలు వహించే సాధనంగా ఉండేందుకు ఉన్నత ప్రతిపత్తికి ప్రతి భారతీయ భాషనూ అభివృద్ధి చేయాలనే దృష్టి యీ ముఖ్యమంత్రుల సమావేశంలో కొరవడింది.

ఈ సమావేశంలో, అల్పసంఖ్యాక భాషల సంరక్షణకు కొన్ని రక్షణలను కల్పించింది. ఆ రక్షణలు సరైనవే; అవి, అల్పసంఖ్యాక భాషల సమస్యలను పాక్షికంగా పరిష్కరిస్తవి. కాని, యీ నిర్ణయాలు, పన్నెండు భారతీయ భాషలను మాట్లాడే కోట్లాది ప్రజలను సంతృప్తిపరచలేవు. ఈ నిర్ణయాలవలన మన దేశ జాతీయ భాష హిందీ అనే వారూ, ప్రాంతీయ భాషాభివృద్ధి పొందాలనుకునే వారూ, తమ భాషా, సంస్కృతి అభివృద్ధి చెంది, వికసిస్తాయని అనుకోవడంలేదు. ఈ విధానం వలన, ఇంగ్లీషు పెత్తనం కొనసాగడం అందరికీ నిరుత్సాహమూ, హిందీయేతర ప్రజలకు ఆగ్రహమూ కల్గుతుంది.

ప్రేమాంజలి

శ్రీ
దాసరి దుర్గాప్రసాదరావు

ధర్మం నలు చెరగుల నేలే,
ధరణిలోనే యీ ఘోరమా?
అహింసో పరమధర్మ
మనెడి భువినె యీ పాపమా?

ఏండ్లకొలది నిరుపేదలు
ఆకట్టిన బంజరులు!
దక్కనీక కసాయిలు మొఖాసాలు.

దారుణాలు సాగించగ
ధర్మం, న్యాయం చెప్పక
తరలిన ఓ పెద్దలార,
పేదప్రజా యోధులార

బారుగుళ్ళ జోడుగుళ్ళ
తుపాకికి రొమ్మునిచ్చి
తూలి నేల కొరిగినార!
ఓ అన్నే, బోడపాటి, బొడ్డపాటి!!

నెత్తురు మడుగులు గట్టగ
నిస్సబ్బుగ నిదురించిర!
కన్న విన్న ప్రజ కన్నుల
కన్నీటిని కురిపించిర

మీ త్యాగం మరువలేము
మీ ధైర్యం నుడవలేము
మీ నడిచిన బాటనింక

మారాడక పయనిస్తాం
మీ చేసిన త్యాగానికి
ప్రేమాంజలి ఘటిస్తాం.

కన్నీటి కబురు

కౌముది

[సూరంపల్లిలో మొఖాసాదార్ల తుపాకిగుండ్లకు బలియైన అమరవీరులకు]

రాత్రీ దినములు శ్రమించి
రక్త మోడ్చి శ్రమలకోర్చి
రాజనాలు పండించే
రైతు కొరకు మరణించిన
వీరులారా మీకివె, జో
హారులు!
పూట పూట కొక బుక్కెడు
కూటి కొరకు పరితపించు
కష్టజీవిసొత్తు నపహ
రించు కాంక్షతో రేగిన
రక్త దాహనక్తంచర
శక్తులకెరయైన అమర
వీరులార మీకివె, జో
హారులు!
వందలాది ఎకరాలకు, భూ
మంద్రై తులుకువాడు
మీగుండెలపై తుపాకి
గుండ్లునాటి గెలువలేడు.
తరాలుగా రక్తమిచ్చి
సేవించెది, భూ, మాతను
తనయుడు నిరుపేద రైతు
ఎన్నటికి విడిచిపోడు
మీ ఆశయ సిద్ధి కొరకు
మేమున్నాం, మరువకండి!
యిది మాకన్నీటి కబురు
కామ్రేడ్స్ కండి వినండి!

విశాలాంధ్ర

ఏది మంచి రచన? దానిలో మంచి ఏమిటి?

— శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

మానవుడు నాగరికతలోకి అడుగు పెట్టిన నాటినుంచీ రచనలు ఉంటూ వస్తున్నవి. వేదాలు మన దేశంలో అత్యంతప్రాచీనమైన రచనలు. వాటితో బాటు ఉపనిషత్తులు, అష్టాదశ పురాణాలు ఈనాటికి కూడా నిలిచిఉన్నవి. ఇదేవిధంగా ప్రాచీన నాగరికతలు గల గ్రీకులూ, చీనావారూ, యూదులూ తదితరులూ తమ పవిత్ర గ్రంథాలను పురాతన రచనలను ఈనాటికి కూడా స్మరించుకుంటున్నారు.

ఇవన్నీ మంచి రచనలే కాని వీటిలో చాలా భాగం సజీవమైన రచనలు అనిపించుకోవు. వేదాల స్థానం ఆక్రమించడానికి పంచమ వేదంగా భారతం అవతరించింది ఉపనిషత్తుల సారం అంటూ భగవద్గీత వచ్చింది. ఏ కారణం చేతనైతేనేం వేదోపనిషత్తులు ఆనాటికే నీరసం అయిపోయి వుండాలి

అయితే ప్రజలు ఆ నీరస రచనలను ఎందుకు నిలిచి ఉండనిచ్చారు? కొన్ని వందల తరాలవాళ్ళు ఆ వేదాలను ఎందుకు 'బట్టీ' పట్టారు? దీనికి కారణం లేకపోలేదు. సాంఘిక జీవి అయిన మానవుడు గతంలోని మంచిని మరిచిపోలేడు. అందుకే వేదాలలో శ్రుతులూ, స్మృతులూ ఉన్నవి ఒక యుగంనాటి నిత్యకర్మలు ఆగారంలో మరొక యుగంనాటి నైమిత్తిక కర్మలుగా, మారినై పెళ్ళికొడుకులు కాశీకి బయలుదేరటమూ, పెళ్ళి కూతురు ఇంటికి వెళ్ళి పెళ్ళి చేసుకుని అక్కడే కొద్దిరోజులు ఉండటమూ, సమిధలతో అగ్నిహోత్రం చేసి హోమం చెయ్యటమూ, దేవతోపాసనా దీపారాధన చెయ్యటమూ - ఇటువంటి లాంఛనాలు ఒకనాటి ఆచారాలే. ఈజిప్ట్ దేశపు రాజుల కళేబరాలను చెక్కుచెదరకుండా, భద్రపరిచి ఉంచారు అదే సంస్కృతితో అనేక తరాలపాటు, వేదార్థం పాటించకుండా నిరక్షరులైన బ్రాహ్మణులు వల్లించి, వేదాధ్యయనం చేశారు.

అత్యంత ప్రాచీనమైన ఈ రచనలు ఈనాడు సజీవమైనవి కావంటే కొందరికి ఆగ్రహం రావచ్చుగాని, అందులో అబద్ధం ఏమీలేదు. చివరకు మన పురాణాలు కూడా సమకాలిక చరిత్ర పరిశోధనలకు తప్ప పనికిరావు. వీటివల్ల మనకు ప్రయోజనం లేదు. వాటిలోని ధర్మాలను అనుసరించిన వాళ్ళు జైళ్ళకు పోతారు. [illegible] కూడా అవుతారు. ఈనాటి సమాజానికి నాయకత్వం వహించేవాడుగాని, నవలోకవ్యవహారం చేసేవాడుగాని, సమగ్ర జీవితం గడపదలచినవాడుగాని ఈ ప్రాచీన గ్రంథాలు చదవవలసిన అవసరం ఏమీలేదు

ఈ మాట నమ్మనివారు అల్పసంఖ్యాకులుంటారని నాకు తెలుసు. వారి దృష్టిలో వేదాలు సర్వోత్తమమైనవి. పురాణాలుకూడ వేదాలకు తీసికట్టే అటువంటివారికి ఏది మంచి రచన అన్న ప్రశ్నరాదు అందులోని మంచిఏమిటి అన్న ప్రశ్నకు సమాధానం తెలియదు. అందుచేత వారిని వదిలి పెడదాం.

ఈ వేదాలూ, ఉపనిషత్తులూ, పురాణేతిహాసాలూ ఒకప్పుడు మంచి రచనలు అన్నవిషయంలో ఎటువంటి సందేహమూ, అవసరములేదు. ఆ కాలంలో వెలువడిన ఎన్ని రచనలు మంచితనం లోపించి కాలగర్భంలో కలిసిపోయినవో మనకు తెలియనుకూడా తెలియదు అయితే ఈ మంచి రచనలు నిర్జీవం అయినాక, వాటిలోని మంచికి కాలదోషం పట్టుతుంది ప్రాచీన రచనలకు కాలదోషం పట్టింది.

మంచి రచన సజీవంగా ఉండి తీరాలి. అప్పుడే దాని మంచిని మనం అంచనా కట్టగలుగుతాం. శాశ్వతత్వం అనేదానికి కొందరు విలువ ఇస్తారు. ఎక్కాలపుస్తకంకన్నా శాశ్వత రచన ఉండదు కాని, అది నిర్జీవ రచన అని మనం ఒప్పుకుంటాం. ఈనాడు సజీవంగా ఉండే మంచి రచనలు కొంతకాలానికి నిర్జీవమైపోవచ్చు అప్పుడు వాటిలోని మంచి నిరుపయోగం అవుతుంది. అంతకంటే సజీవమైన నిఘంటువులూ, వ్యాకరణాలూ ఎక్కువ ప్రయోజనకారిగా ఉండటం జరుగుతుంది.

ఇంతకూ నేను స్పష్టం చెయ్యదలచిన అంశమేమంటే, రచన యొక్క మంచి కాలంపై ఆధారపడి ఉండి, కాలంతోపాటు మారుతుంది. అందుకే ఇంత ప్రాచీన సాహిత్యం ఉండికూడా మనం కొత్త రచనలు చెయ్యటం మానలేదు. కొత్తరచనలతో పని లేని రోజంటూ ఎన్నటికీరాదు (ప్రతి రచనా ఎప్పటికైనా నిర్జీవం కాక తప్పదు

అందుచేత మనం ఇవాళ ఏది మంచి రచన అని ప్రశ్నించుకుంటే ఈ కాలానికి మంచి రచన ఏది అనేదాని అర్థం

ఇప్పుడు మనం ఆధునిక యుగంలో ఉన్నాం. ఈ యుగం యొక్క పోకడ చూసి తర్కం చేస్తే ఈ యుగం పారిశ్రామిక విప్లవయుగం, శాస్త్రజ్ఞానాభివృద్ధియుగం, ప్రజాతంత్రయుగం. మనం సామ్రాజ్యవాదుల పీడనకు గురిఅవుతూ కూడా వారి సంస్కృతిలోని ఉత్తమ లక్షణాలనూ, మన భవిష్యత్తుకు అనుకూలించే గుణాలనూ స్వీకరించాలి. అన్ని యుగాలలోలాగే ఈ యుగంలోకూడా అభ్యుదయ శక్తులకూ, ప్రతిపక్ష శక్తులకూ మధ్య సంఘర్షణ తీవ్రంగా సాగినప్పటికీ ఏ శక్తులు బలపరచదగినవో, ఏవి విసర్జించదగినవో మనలో చాలామంది గ్రహించారు ఉదాహరణకు, గాంధీజీ 'సామ్రాజ్యవాదంపై' ధ్వజమెత్తికూడా దేశాలమధ్య మైత్రీ సౌహార్దాలకుగల భవిష్యత్తు గ్రహించగలిగాడు బ్రిటిషు వారిపట్ల ద్వేషాన్ని ఆయన గర్హించటానికి అదే కారణం.

మానవులందరికీ సమాన హక్కులూ, భౌతిక సౌఖ్యాలను సమంగా అనుభవించే అవకాశాలూ కల్పించటానికై సాధ్యపడని యుగంలో మనిషి యొక్క ఆధ్యాత్మికాభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు మన పూర్వులు. శాస్త్రజ్ఞానాభివృద్ధితో భౌతిక సౌఖ్యాలు అందరికీ అమరే అవకాశాలు ఈనాడు ఏర్పడ్డాయి యంత్రోత్పత్తికి పరిమితి అంటూ ఉండే అవసరంలేదు మనుషుల మధ్యగల సాంఘిక వ్యత్యాసాలకు భవిష్యత్తులో తావులేదు దారిద్ర్యమూ, నిరక్షరతా, అనారోగ్యమూ, అసహాయతా నిర్మూలించటానికి మార్గాలు ఏర్పడ్డాయి. వర్గ వ్యవస్థకూడా అనివార్యం కాదు ఆర్థిక ప్రణాళికల ద్వారా సామాజిక జీవితాన్ని పెంపొందించవచ్చు. భౌతిక సౌఖ్యాలకూ, ఆధ్యాత్మికాభివృద్ధికీ పూర్వం ఉండిన వైరుధ్యం పోవటమే కాక, అవి పరస్పరాధారం కలిగి కూడా పరిణమించాయి. ఆర్థికంగా ప్రగతిశీలమైన ఉజ్వల భవిష్యత్తుతో కృషి చేసే దేశాలే ఉత్తమమైన ఆధ్యాత్మిక జీవితం గడపగలవు. వాటికి యుద్ధోన్మాదం ఉండదు అది సామ్రాజ్యవాద [illegible] గాని ఉండదు. మతాలూ, కులాలూ, ప్రాంతాలూ వాటికి అవసరం ఉండవు ఒకప్పుడు మానవులందరూ ఒక్క ఈశ్వరుని దృష్టిలోనూ, మహాజ్ఞానుల దృష్టిలోనూ మాత్రమే సమానులు. కాని ఈనాడు మానవులంతా మానవులందరి దృష్టిలోనూ సమానులుగా ఉండటానికి కృషిచేస్తున్నారు, భవిష్యత్తులో ఈ కృషి ఫలిస్తుంది.

ఇది ఈ యుగపు ధర్మం పూర్వం ఎన్నడూ ఇటువంటి పరిస్థితి లేదు ఏ పూర్వరచనకూడా ఈ కాలపు ధర్మాన్ని ప్రతిబింబించదు. ప్రతిబింబించలేదు ఈ ధర్మాన్ని అధర్మం అనిపించి పోరాడుతున్నది.

ఈ సంఘర్షణలో అభ్యుదయశక్తుల పక్షాన నిలబడునదే మంచి రచన. రచన మానవ సాంఘిక వ్యాపారాలలో ఒకటి చాలా ఉత్తమమైన వ్యాపకం కూడాను. నిత్యసమస్యలూ, వ్యక్తి సమస్యలూ మనుషుల మనస్సులనూ, ఆలోచనలనూ బహుముఖం చేస్తవి వాటిని ఏకముఖంచేసే శక్తి రచనల కున్నది చీకటిలో నడిచేవారికి వెలుగెంత అవసరమో సమాజానికి మంచి రచనలు అంత అవసరం.

రచనల మంచి చెడ్డలను చాలామంది వ్యక్తుల అభిరుచులనుబట్టి నిర్ణయించటానికి ప్రయత్నిస్తారు. నిజానికి అభిరుచులను అరికట్టలేం అవి వ్యక్తిగతమైనవి. వారి వారి మనోవికాసాన్ని బట్టి అవి లోపించటాన్నిబట్టి రచనలు బాగుంటాయి డిటెక్టివు సాహిత్యం తప్ప దేనిని ఆనందించలేని వారుంటారు. ప్రణయ కథలు చదివితేగాని తృప్తిలేని వారుంటారు. కొందరికి కరుణరసప్రధానమైన రచనలే నచ్చుతవి. ఈ అభిరుచి జిహ్వా చాపల్యం వంటిది కొందరికి తీపి ఇష్టం, కొందరికి పులుపు ఇష్టం కొందరికి కారం ఇష్టం. దీన్ని బట్టి ఆహారం యొక్క మంచిచెడ్డలను నిర్ణయించడం ఎంత కష్టమో, అభిరుచులను బట్టి రచనల మంచిచెడ్డలను నిర్ణయించటం కూడా అంత కష్టం

కాని వ్యాపార దృష్టితో నడిచే పత్రికలూ, అచ్చయే పుస్తకాలూ రచనలమంచిని అంతగా పరిగణించవు అధిక సంఖ్యాకుల అభిరుచులనే పరిగణించటం జరుగుతుంది. అందుచేత ఒకరకం రచనలకు బజారు ప్రచారం జరుగుతుంది. రాను రాను మంచి రచనల పరపతి తగ్గిపోవడంకూడా జరగవచ్చు. కాని యిది శాశ్వతంగా కొనసాగదు. ఎప్పటికైనా సాంఘిక శక్తులు, పరిస్థితులపై తిరుగుబాటుచేసి తీరుతాయి. ఒక కొత్త సాహిత్యోద్యమం బయలుదేరుతుంది ఇటువంటి తిరుగుబాటొకటి గిడుగు రామమూర్తిపంతులుగారు సాగించి, అపూర్వ విజయం సాధించారు ఆయన ఉద్యమం కేవలంగా భాషకే సంబంధించినదికాదు, రచనలు ప్రజా సామాన్యానికి సన్నిహితంగావుండి, అభ్యుదయకర భావాలు ప్రజలలో వ్యాప్తి చెంది సంఘానికి సర్వతోముఖ వికాసం కలుగటమే, పంతులుగారి ప్రధాన లక్ష్యం. ఆ ఉద్యమం యొక్క అర్థం చేసుకోకున్నా వాళ్ళు మంచిరచన వ్యావహారిక భాషలో చేయవచ్చా గ్రాంథిక భాషలో జరగటానికి వీల్లేదన్న ఘర్షణ పడితే ఇది ఎంతప్రబలమైన విశ్వాసంగా పరిణమించిందంటే [illegible] రచయితలందరినీ వ్యావహారిక భాషకేసి మళ్ళించింది. త్వరలోనే గ్రాంథిక భాషా రచనలు అడుగుకు దిగజారిపోయినై

అటువంటి వ్యతిరేక ఉద్యమం రచనలో వాస్తవికతకోసం బయలుదేరింది, రచనలో ఉండే భావ ప్రజాసామాన్యానికి సన్నిహితం కావటం ఎంత ముఖ్యమో, రచనలు జీవితానికి దగ్గరగా ఉండటంకూడా అంత ముఖ్యమే. వాస్తవిక వాదం ఆశించినది అదే. ఇది భావ వాదానికి, ఆదర్శ వాదానికి వ్యతిరేకమైంది. ఏనాడో పెద్దలు చెప్పిన ధర్మాలన్నా, నీతులన్నా ఆదర్శాలుగా నమ్మి వాటికి అనుగుణంగా జీవితాన్ని తీర్చిదిద్దాలని ప్రయత్నించేవాళ్ళు ఏమీ సాధించలేరు. జీవిత పరిణామ సూత్రాలు అవగాహన చేసుకుని, జీవితం పరిణమించే దారిలో, పురోగమించేవాళ్ళు, అంటే పాత సంప్రదాయాల నీతిలోనూ, ధర్మంలోనూ శాశ్వతత్వం లేదని తెలుసుకున్న వాళ్ళే ఏదైనా సాధించగలుగుతారు. అట్లా రాదగిన మార్పులను, బలహీనులైన ప్రజలను వాటికి సుముఖులను చేసేవే మంచి రచనలు.

గత కాలాలలో మానవజాతి పురోగమనానికి తోడ్పడిన రచనలను, ఈనాటికీ మనం ఇంకా ఆరాధిస్తూనే ఉన్నాం. ఆరాధింపదగినవే కూడా, అవే ఈనాటికికూడా మనలను నడిపిస్తాయనుకున్న నాడు మనం పెడమార్గంపట్టాం. పురాతన రచనలను ఆరాధించడంవలన ఆత్మవిశ్వాసం వృద్ధిగావడం నిజమేగాని, ఆ ఆరాధన శ్రద్ధాంధకారంలో పడితే పురోగమనానికి పెద్ద అంతరాయం ఏర్పడుతుంది.

ఏది మంచి రచన? ప్రజాసామాన్యానికి సన్నిహితమైనది, జీవితాన్ని వాస్తవ దృష్టితో చూసేది, ముందు మానవాళికి భవిష్యత్తు ఎటువున్నదీ నిర్దేశించేది, ఒక కుటుంబంలో ఉండే సభ్యుల్లాగా, ఒక దేశంలో పదిమంది మధ్యా, ప్రపంచంలో ఉన్న దేశాలన్నిటిమధ్యా సత్సంబంధాలను ప్రేరేపించేది మంచి రచన. పురోగమనం సంఘర్షణలో సాధించేది. [illegible] ఎటువంటి సంఘర్షణలో [illegible] పురోగమనానికి అంతరాయంగా ఉండే అవినీతీ, అధర్మమూ జయించేదిగాని అవసరమైన ధర్మ ప్రతిష్ఠితం కాదు. [illegible] మనుష్యులలో అభ్యుదయానికి అనుకూలమయిన బీజాలు చల్లాలి.

ఈ దేశంలో ఈనాడు మనం అదృష్టవంతులం. మన దేశం విశ్వశాంతినీ, విశ్వమానవ సౌభ్రాతృత్వాన్నీ, అన్ని దేశాలమధ్య సౌహార్దాన్నీ కాంక్షిస్తున్నది. మన నాయకులు ప్రణాళికాబద్ధమైన ఆర్థిక పురోభివృద్ధినీ, మత సామరస్యాన్నీ, దారిద్ర్య నిర్మూలనాన్నీ, వర్గ రాహిత్యాన్నీ అవలంబించారు. సామ్యవాద సంఘమే భారత ప్రయోగం ఆధ్యాత్మిక శక్తులను పెంచుతుంటేగాని తగ్గించదు. మానవులందరి మధ్యా సమానత్వమూ, దేశాలన్నిటి మధ్యా సౌభ్రాతృత్వమూ ఏర్పడటం కన్నా ఉత్తమ ఆధ్యాత్మికస్థితి ఏముంటుంది!

ఏది మంచి రచనో చెప్పటంతోనే దానిలోని మంచి కూడా స్పష్టం చెయ్య ప్రయత్నించాను మంచి రచనలు ఈనాడు వెలువడుతున్నాయి. సామాజిక వ్యధార్థాన్ని అర్థంచేసుకున్న రచయితలు చాలామంది రచనలు చేస్తున్నారు. సంఘంలోని చెడును నిర్మూలించటానికి, మంచిని పెంపొందించటానికి జీవితంలో జరిగే సంఘర్షణ ఈనాటి సాహిత్యంలో ప్రతి

(మిగతా 8 వ కాలంలో)

ఏది మంచి రచన

(8 వ కాలం తరువాయి)

బింబిత మవుతూ వున్నది. భవిష్యత్తు ఈనాడు స్పష్టంగా రచయితల ఎదుట కనిపిస్తూ వున్నది. ఆ భవిష్యత్తును చేరటానికి మార్గాలను గురించి కొద్దిగా అభిప్రాయ భేదాలు ఉన్నాయి కాని అవి కూడా తొలగిపోతై, సందేహంలేదు.

[రేడియో ప్రసంగం - మద్రాసు కేంద్రం సౌజన్యంతో.]

అక్షరతూణీరం

తిరోగమనోపనిషత్తు

తెలుగుదారి వెలిగించే
వెలుగుదారి తెలిగించే
క్రొత్త ప్రాత మాటలతో
మెత్తని పదముల బాడుదు

ఏనాడో ఒక్కనాడు సుప్రసిద్ధుడైన శ్రీ అబ్బూరి రామకృష్ణారావు, గర్ని దశాబ్దాల పర్యంతం మౌనం ఉండి, ఇటీవల మళ్ళీ కావ్యరచనకు ఉద్యమించాడు. ముసలితనమునేగి, రెండవ పసితనమంటారు. బాల్యలక్షణమైన బుద్ధిచాపల్యాన్ని వయోధికుల్లో మాస్తే ముచ్చట వేయ్యకూ సరిగదా, మొత్తబుద్ధేస్తుంది

ఆంధ్ర భావకవిత్వానికి శ్రీకారం చుట్టిన ఆదికవి కాబట్టి అబ్బూరి గౌరవార్హుడు. తెలుగు పాటల మాగాణాలకు కాలకేకీ వర్షాలను అతికించాడు కాబట్టి, శ్లాఘనీయుడు కూడా. ఆనాటి ప్రక్రియనుకూడా దాదాపు ఆయనే ప్రారంభించా దేమో!

అబ్బూరి భావుకులేని సంకలనం చేసిన "కవిత" అనుకోటి సంచికలో, అబ్బూరి రామకృష్ణారావుగారి తీక్ష్ణ ఖండకావ్యం కనిపించేసరికి, ఎగిరిఎగిరే సింది ఎదలోపలి ఎద అంతా చదివాక, గుండె గుండెలోనే ఎంతగొప్ప మనిషి ఎంత చిన్నమనిషి, అనిపించింది ఈనాటి కవిత్వ ధోరణులలో ఏఒక్కటీ ఆయనకు రుచించలేదు. ఒకవైపు శిల్ప వాతం తగిలిన సుర్రాలుపెక్కిన కోవిద కవులు ఇంకోవైపున కుహనాతాలో కాలోశృంగార ప్రసక్తిలో కోమల కవులు. మరోవైపున కాగాలాడుతూ, కిరికిరీస్తూ, "కత మహాప్రయోజన సంసార కుతూహల చంచల భావనాటు రంగసెక్కిన" అభ్యాగ దేయులైన కవులు కొందరు వట్టిడ్డల పూడిస్తూ, పూజాసంత్రాలు కవిత్వమనుకొంటున్నారు కొందరు మనిషి మాట మానిపోయి, మనిషికీ మనిషికీ మధ్య ప్రాంతాలను, దేశాలను, వర్గాలను, విద్వేష పద్యాలను ని ఉపు కున్నారు. కాబట్టి ప్రస్తుత ఆంధ్ర కవిత్వస్థితి దుస్థితికి మారిపోయింది. ఇది "చింతా దారిద్ర్యము" అని ఆయన తెలుగ్గుపేరాయ పెట్టేశారు.

"ప్రయోగాలలేని పుడులు
అయోమయపు పలుకుబడులు
శాఖలపై శాఖలుగా
పాగు తెలుగు సంసారం
ప్రతిఫలించదీ వనిలో
ఒరిగించదీ వనిలో !"

మంచిది అయితే అబ్బూరివారి ఉపదేశగ్రంథసారం ఏమిటి? "మాయలేని మహిమలేని మానవుడే మన దైవము," అనే నిజాల శంఖారావము వినమంటున్నారు. బాగుంది. ఈ మానవుడు ఎలాంటివాడు? ముందుకున్న అడవిలో పండువెన్నెల కాయించాడు. కేదారాలను మెండుగా పండించి, ఆకలి పులిని అడించాడు. చాలా గొప్పపని చేశాడు. కానైతే, అతనాడికి ఒకళ్ళాంపా గోడీలేదు, ఇరుగూ పొరుగూ లేదు, అభిమానాలూ ఆశేకాలూ లేవు అసలు వాడుసాదామనిషే కాదు ఒక బుసిపంటివాడు. దేశాలనుండీ, దేశాచారాలనుండీ, స్వతంత్రించాడు దేశంనుండీ, సంఘంనుండీ పరిసరాల ప్రభావాలనుండీ, కాలి ప్రవాహాలనుండీ ఎదకుపోయాడు. ఇట్టి మానవుడు ఊహలోనే పట్టుబడగలడు. వాస్తవంలో ప్రభవించలేని ఊహ, అపోహ. అబ్బూరివారి మానవుడు అగోచరుడు. ఈ "ఆదర్శ" మానవుడికోసం, యథార్థ మానవుణ్ణి బలిపెట్టమనేదే, వారి తత్త్వోపదేశం! ఈ మానవుడు అబ్బూరివారి హాస్యదృష్టికి గురిఅయిన కారణం ఒకటి ఉంది. కాలేజీచదివేరోజులనుండి సరాసరిగా, ఆయన యం. యస్. రాయ్ గారి "రాడికల్ హ్యూమనిజమ్" లేదా "నవ్యమానవతావాదం" ప్రాంగణానికి ప్రయాణించారు. ఈ యాత్ర అంతవరకూ ఆయన కావ్యం మీద ముద్ర విడువలేదు. తలలేని (శీర్షిక) ఈ కావ్యమే, ఆ రాయిగారి అభిప్రాయాలకు ఒక సూక్ష్మ చిత్రంగా నిలిచింది. ఈమాట అంటే, రాయిగారి అనుయాయులు ఒప్పుకోరేమో! రాయ్ బోధనలకు ఈ కావ్యచిత్రం సరిపోలేదని, ఒక బాధ్యను పంటితేనే అంటారేమో!

అబ్బూరి వారికి రాయ్ గారు అందించిన భావజాలంలో ఒక ధోరణి అంతర్గతమై ఉంది. దానికేను రష్యా మీద కసి. ఆ కసి సాధించాలంటే, తెలుగు కవులలో కొందరు దానికి గురికావాలి. వారు అభ్యుదయ కవులు. సోషలిస్టు సమాజాన్ని కాంక్షించే ప్రతి వంకకప్పా, భారతదేశం కాలంకపడు రష్యా వేర పెట్టేవారే.

ఈ తెలుగు అభ్యుదయ కవులకు మొనగాడు శ్రీ శ్రీ. ఆయన అబ్బూరి కుటుంబానికి పరమాప్తుడే కావచ్చుగాక, ఆయన మహాప్రస్థాన కావ్య ధోరణి, అబ్బూరివారికి అక్కరపోలేదు! ఎందుకంటే అందులో రష్యా మాట వాసన తగులుతున్నది. శ్రీ శ్రీ గారి తిరుగుబాటు, పొరబాటుగా కనిపిస్తున్నది. మహాప్రస్థానం "భజన" పోతున్నది.

"రష్యా గురు రూపంతో
రమణీ మృదు శిరమెత్తిన
(కింద గీతపెట్టింది అచ్చులోలేదు)
రణాచారి గణాచారి
రణగుణాల ధ్వజాలు రేగ
రష్యా బుష్యాక్రమమున
రాగిల్లిన కాగ్నధార
తెలుంగుసీమ బాలిమేరల
సెరేల్చుయి, కాలికలయి
చిరకాలం ప్రవహించే
జీవనదీ మహిను రేగ
అంతో ఇంతో చైతన్యం
అంటకు మించిన శైత్యం
అందించిన మాట నిజం
ఔను నిజం! ఔను నిజం!"

శ్రీశ్రీ కవిత్వాన్ని తర్కించే ప్రతి బడుద్ధాయీ అనే అవాకు చెవాకు మాటలే, అబ్బూరి గారంటే అబ్బురమౌతుంది. ఎందుకంటే, మహాప్రస్థాన గేయాలమీద రష్యా కవిత్వచ్ఛాయలు చాలావద్ది అప్పటికింకా శ్రీశ్రీకి ముఖాముఖీ పరిచయం కాలేదేమో! ఇంగ్లాండునుండి స్విన్‌బర్న్, అమెరికానుండి పో, ఫ్రాన్సునుండి బాడిలేర్, వెర్లెయిన్, శ్రీశ్రీ ద్వారా తెలుగు కవిత్వంలో ప్రవేశించారు. రాజకీయ, సాంఘిక వ్యవస్థల విషయంలో, అప్పటికి శ్రీశ్రీకి రష్యా ఉదాహరణ ప్రోత్సాహమిచ్చి ఉండవచ్చును. ఇప్పటికీ శ్రీశ్రీకి మయకోవస్కీ ఎంతో, డిలాన్ థామస్ అంత. అరగాన్ ఎంతో, జేమ్స్ జాయిస్ అంత. శ్రీశ్రీలో ఆరోగ్యం వ్యక్తీ, నిర్మాణం శైత్యం, రెండూ కలగలిసున్నాయి కాబట్టి, శ్రీశ్రీ గారి మహాప్రస్థానం విషయంలో రష్యా ప్రసక్తి, రామాయణంలో పిడకల వేట.

మహాప్రస్థానం ప్రారంభించిన "పదిరాళ్ళకే "దారి తప్పి పోయావా సాహిత్యా," అని జాలిని వ్యంగ్యంతో రంగరించి, దారి తప్పితే బాధ. ఉందుకు బదులు, "ఆ! ఏదీ నీ హస్తం." అని చేర తీసుకొంటున్నారు. శ్రీశ్రీ దారి తప్పి పోవడమే జరగవలసింది.

శ్రీ కె.వి.రమణారెడ్డి

"పాతపాట తిరోగమనపు
తిరుగుబాటు తిరిగిచాటు"

అని సంబోధిస్తున్నారు శేశ, అబ్బా! ఎందువల్ల మహాప్రస్థానం పోరాటో! అది కవి కర్తవ్యం కోరిందా, "మనకు లేని యాలాపము మాటలలో మారి పోవు ఎత్తిం కవితాశీపము తత్ ఉమిగిరి యారిపోవు ఎలుగులేని వెలుగులేని హేమంత హ్యాయుప్రత ఈ చీకటి రాజధాని కేలా యీ దండయాత్ర" రాజకీయంగా దీనికి అర్థం చెప్పవలెనంటే, సత్య శోధనకొంటున్న అదృశ్య సమాజంలో, భావనను భావనలో పెట్టలేని పిరికి సరళి, కవిత్వప్రయోజనానికి అవ్యాజమంజే ఏ బ్రాహ్మణం, పోసువిచ్చలేని జడతగా మారిన జనత, కాంతి కిరణం ప్రసరించని చీకటిల్లు. ప్రత్యక్ష మౌతాయి. ముందేముందో తెలియని "సగ్గాసులు గగనపుటంచు మధుపత్రావి" ఎండ మావులతో లోకం దప్పిక తీర్చాలనుకుంటున్నారు. అంతా వట్టిభ్రమ! కార్యమేమిటి? గ్రహణమేమిటి? ఈ రోగ భారోధాలా విరోధాలా ఎందుకయ్యా? జననం మరణం, కారాగృహం, ఇవే సంభావ్యాలు లేనిపోని అన్వేషణలేలనయ్యా? ఆందోళనలూ, ఆలోచనలూ, ఇవన్నీ నిరుపయోగం "అంతులేని ఈ జీవన కాంతారాంతరముల నీ చింతా దీపంబెంతటి చిన్ని చిన్ని వెలుగిడినా అంతేవాలు సంతేవాలు అంతేకన్న లేదు కేలం."

ఒక ఆదర్శాన్ని విడిచిపెట్టి, మరో ఆదర్శాన్ని చేపట్టమంటున్నారు. దృశ్యాన్నివదలి అదృశ్యాన్నీ, యథార్థాన్ని వదలి కల్పనా? సత్యాలను వదలి అనంతాలనూ కాగలించమంటున్నారు. వైదికపథులూ ఇదే అన్నారు. వారి నామరూపగుణరహిత పరబ్రహ్మ పదార్థానికి, వీరి దేశకాలాతీత మానవమూర్తికీ, అట్టే తేడాలేదు. అద్వయసత్యకాంచేమంటకావు యైందికావట్టి, ఈహా వాస్తవంకంటే బలమైనది కాబట్టి, వాటినే ఎన్నుకోమంటున్నారు. చరిత్రఅంతా పిచ్చిరాత. పూర్వగతి అనేది వెర్రికల. బయటకు చూడకు, లోనికి చూడు! ముందుకు మాడకు, మీదికిమాడు!

"నిరవధిరోహించిన యీ అల
నిత్యం శాశ్వతము సుమీ
నీ కల్పించిన యీ కల
నిజం నిజం వాస్తవికం."

అలవిరిగి పోతుండా శాశ్వత మెట్ల కుంది? కాలం ఆగిందా? అవును అబ్బూరివారికి భూతకాల మొక్కటే భూతం, భావి ఒకటాది. అందుకేనే కలఋడా వాస్తవికం కాగలిగింది. అయితే వాస్తవం ఏమైంది? కల అయింది కిల్ల అయింది.

ప్రపంచం తల్లకిందులైంది. అది కాలేదు. అబ్బూరి రామకృష్ణారావు గారు ఈ కావ్యంలో తలకిందులుగా నిలుచున్నారు కాబట్టి, ఆ విధంగా కనిపిస్తున్నది. లేకుంటే, మానవుడి చేతులో యథార్థ మానవుణ్ణి కించపరుస్తారా? కవిత్వం చేతులో రాజకీయాలను పోటవెట్టుతారా? ఒకప్పుడు కొత్తప్రయోగాలు చేసి పెట్టినవాడు, నేటి ప్రయోగాలను అర్థంచేసుకోలేదు. ఒకప్పుడు తిరుగుబాటులేవదీసి 'దిక్పాలక మహోత్సవం' ఊదినవాడు, ఇప్పుడు దానిని విసర్జించలేదు. ఒకనాటి విరూపాక్షి దాదా నేటికిపరమరాజభక్తుడు. అంటే, ఉన్నచోట ఉండదమన్నా, లేక, చాలా వెనక్కు పోయారు.

అందుచేత, ముందుకు సాగిపోయిన తెలుగు కవులను వెక్కి వెక్కిరిస్తున్నారు. ఆయనకు టుకుకాకేటి. దిని, అప్పుడూ ఇప్పుడూ ఏకతారసంగీతంలో అర్చన చేస్తున్నారు. తాను ముందుకు పోరు, మహమ్మదు మహాపర్వతంవద్దకు పోవడమా? మహాపర్వతం మహమ్మదువారి వద్దకు రావాలి ఇది ఏ ఒక్క కవి పిలుపిస్తే వెనక్కు నడిచే, కీ యిచ్చిన మోటారుబండి కాదు. ఇది రోజు రోజూకూ రెక్కుటుంటున్న చైతన్యదీప్తి మయ రథంకంటిది - బుల్‌డోజర్!

తన గేయానికి శ్రీ అబ్బూరి రామకృష్ణారావు ఏ పేరూ పెట్టలేదు. నేను పెట్టనా? దీని శీర్షిక "తిరోగమనోపనిషత్తు!"

నటుడు - పాత్రత

రచయిత సృష్టించిన పాత్రలకు నటుడు జీవం పోయాలి

[నాటకంలో రచయిత వివిధ పాత్రలను సృష్టిస్తాడు నటుడాయా పాత్రలను సర్వతోముఖంగా పరిశీలించి రంగస్థలంపై ప్రదర్శించినపుడే నాటకం రక్తికడుతుంది నాటకానికి న్యాయం చేకూరుతుంది]

మానవు లందరూ ఒకే మాదిరిగా కనపడుతున్నప్పటికీ వీరిలో ఒకేరకమైన సామ్యం ఎక్కడా కనపడదు. ఎక్కువ నడక వారిది, ఎక్కువ మాపులు వారివి- ఎవ్వరి తంతర్గతాలు వారివి-ఒక మానవునికి, వేరొక మానవునికి ఎంతో భేదం- ఎంతో తారతమ్యం, ఎవరి విశిష్టత వారిది.ఇది ప్రకృతి యందున్న లక్షణం ఇదేమాదిరిగా నాటక రచయిత ఎన్నో పాత్రలను సృష్టిస్తాడు ఏ పాత్ర కుండవలసిన పాత్రత దానికుంటుంది ఒకదానికి, మరొకదానికి సామ్యం ఉండదు. నటులు ఆ పాత్రలు పోషించవలసివచ్చు పాత్రల ప్రత్యేకత ఏమిటి? ఆపాత్రలో ఎటువంటి పాత్రత ఇమిడి ఉంది? ఏ పాత్ర ప్రాముఖ్యత ఎటువంటిది? మొదలైన ప్రశ్నలు వస్తుంటాయి. నటుడు తన పాత్రయొక్క పాత్రత గురించి ఆలోచనలకు ఇదే ప్రారంభం.

ఇందులో తాను రచయిత సృష్టించిన పాత్రను ఎంతవరకు సరిగ్గా అర్థం చేసుకుంటాడో అంతవరకు పాత్రకు న్యాయం చేస్తాడు. దీనికై నటుడు రచయిత కానక్కరలేదు. రచయితలాగ నటుడు ఆలోచించవలసిన పనిలేదు. రచయిత తాను పాత్ర సృష్టించాడు. ఆ పాత్ర యొక్క హృదయం, ఆత్మ తెలిసిగా చేసుకోవటానికి నటుడు ప్రయత్నిస్తాడు. ఇందులో రచయిత ఎటువంటి స్వరూప స్వభావాలు పాత్రలకు అన్వయించ చేశాడో పూర్తిగా అదే స్వరూప స్వభావాలు నటుడు వాటికి కలిగించాలి. అనగా రచయిత సృష్టించిన పాత్ర హృదయమే నటుని భావనాశక్తి మూలమై ఉండాలి. కాని అందుకు భిన్నంగా ఉన్నచో పాత్ర హృదయమే చెడిపోతుంది.

రచయిత నటులకు ప్రతి పాత్రలో ముడిసరుకు అందిస్తాడు. ఆ ముడి సరుకు నటులు కాచి, వడబోసి, తీర్చిదిద్ది, సంపూర్ణ స్వరూపంలో ప్రేక్షకులకు ప్రదర్శిస్తారు పనిముట్లు, పనితనం, పనిలోని నేర్పరితనం నటునికే ఉంటుంది. కాని ముడిపదార్థం మాత్రం రచయితదే. రచయిత కొన్ని పాత్రలలో కొంతవరకు స్వభావాలు అందిస్తాడు. పాత్ర చదివిన తర్వాత ఒక ఊహాచిత్రం ఏర్పడి పోతుంది. దానిని నిజమైన చిత్రంగా రంగస్థలంపై ప్రేక్షకులకు చూపించాలి. ఈ చిత్రాన్ని చిత్రించుటకై తగిన రంగులు పాత్రలోనే ఇమిడి ఉన్నవి. వాటి సహాయంతో చిత్రాన్ని చిత్రించటం ప్రారంభించాలి. ఉన్న రంగులు స్పష్టంగా వాడటం గాకుండా చిత్రకారుడు పసుపు, ఎరుపు కలిపి నారింజ రంగును సృష్టించి ఈ రంగుతో చిత్రానికి వన్నెలు దిద్దినట్లు నటుడు పాత్రయందున్న అన్ని స్వభావాలను కలిపి ఒక 'ట్రీట్ మెంట్' ఇవ్వగలగి ఉంటుంది.

వేర్వేరు స్వభావాలుగల పాత్రలు

ఒక పాత్ర కఠిన హృదయం కలది ఎప్పుడూ ఇతరులను హింసించునది. కాని పసిపిల్లలను ప్రాణంతో సమానంగా చూచుకొను స్వభావంగలది. ఇప్పుడు చిత్రకారుడు, ఎరుపు, పసుపు కలిపి నారింజని ఎట్లు సృష్టించాడో నటుడు పాత్రయందున్న ఈ రెండు స్వభావాలను కలిపి, సమన్వయపరచి పాత్ర పోషణలో ప్రదర్శించవలసి ఉంటుంది. ఈ విధంగా పాత్రత యందున్న ముడి సరుకును ఉపయోగించుకోవటంలోనే నటుని నేర్పరితనం బయటపడుతుంది. హిరణ్యకశ్యపుని పాత్ర కీ॥ శే॥ శ్రీ రాఘవ పోషించినట్టు దుష్టులంతా ఆలాంటి పాత్రలు ధరించి ఎంతో కఠిన హృదయులుగా, రాక్షస స్వభావంగలవారుగా పూర్తిపాత్రను ఒకే మూసలో పోసి ఇచ్చేవారు.

ఉగాది పండుగ పచ్చడిలోనితీపి, పులుపు ఎలా కలిసి ఉంటాయో అలాగే మంచి, చెడును కూడ నటుడు పాత్రలో ఎంతవరకు ఇమిడి ఉన్నాయో నిక్కచ్చిగా పసిగట్టగలిగిన శక్తి అంతుండి ఉండాలి.

సమాజంలో మేధావులు, మూర్ఖులు, సజ్జనులు, దుర్జనులు, కఠినచిత్తులు దయార్ద్రహృదయులు హాస్యప్రియులు గంభీర స్వభావంగలవారు, కపటచిత్తులు, ముక్కుసూటి స్వభావంగలవారు కొందరుంటే, మరికొందరు న్యాయంగా మర్యాదగా ప్రవర్తించాలని ఎప్పటికీ ఉపదేశిస్తూనే అన్యాయంగా ఇతరులను పీడిస్తుంటారు కొందరు సత్యం, అహింసలు అనిచెబుతూ వాటిని మీద్దుస్నట్టు నటిస్తూ లోలోపల ఎన్నో హింసలు దారుణాలు చేసేవారున్నారు గుడిసెల్లో నివసిస్తూ రాజభోగాలు ఎప్పుడైనా అనుభవించవలెనని కలలు కంటుంటారు కొందరు అన్నీ వసతులు ఉంచుకొని జీవితాన్ని సుఖప్రదం చేసుకోలేక అలమటిస్తుంటారు మరి కొందరు

శ్రీ పాలెం రఘుపతి

ఈవిధంగా ప్రజలయందున్న అంతులేని అంతరంగోత్సవస్వభావాలను,సకలకాలలవాట్లను నటుడు సంపూర్ణంగా తెలుసుకోవాలంటే అసాధ్యమే కావచ్చు. అలాగే సమాజంలో అడుగడుగునా ఎదురయ్యే వింత మనస్తత్వం కలిగి వింతగొంత తాళదిలతో నిత్యమూ కనువిప్పైనవారి, జీవితంలోని కొలుపులూ, స్వభావ స్వరూపాలను ప్రతి నటుడు తెలుసుకోవాలంటే-అతనికి ఉన్న ఒక్క జన్మ సరిపోదేమో అయితే కళాకారుడు ప్రకృతిని, వాస్తవికమును చిత్రిస్తున్నట్లు నటులు కొట్టక వాటిని మూలంగా తీసుకొని తన ఆలోచనలతో, సృజనాత్మక శక్తితో, సరికొత్త రూపురేఖలు దిద్దుతాడు. అందుకే నటునికి పరిశీలన, భావనాశక్తి ప్రాణంలాంటిది.

విభిన్న మనస్తత్వం కలిగినఎటువంటి స్వభావమైనప్పటికీ నటుడు అతనుర మనుకున్నవ్వదల్లా తనదిగా చేసుకొని, అతను ప్రవర్తించునట్లే తాను ప్రవర్తించి, పాత్రలోకివున్న అనుభవాలు, అలవాట్లు, ఆలోచనలు తాను కలిగి ఉన్నట్లు ప్రేక్షకులు భ్రమించునట్లు నటించవలసివుంటుంది. ఇందుకు నాట్యశాస్త్రంలో భరతముని చూపించిన మార్గం - నటుడు అవలంబింపవలసినపద్ధతి

"యథాజీవ స్వభావం
స్వయం పరిత్యజ్యాన్య దైహికమ్.
పరభావం ప్రకురుతే
పరదేహా సమాశ్రితః
ఏవం బుధం పరంభావం
స్వోస్మీతే మనసాస్మరేత్
యేవా వాగ్గీలాభి
శ్చేష్టాభిశ్చ సమాచరేత్"

(జీవుడు ఒక దేహమును తన స్వభావమును వదిలి పరభావమును పొంది, పరదేహమును ఆశ్రయించినట్లే నటుడు తాను నటించే పాత్ర భావాలను తనవిగాచేసుకొని మనసా స్మరించి వేష వాచిక అంగలీలాచేష్టలతో ఆ పాత్రను అభినయించాలి ")

జీవుడు ఒక దేహాన్ని వదిలి మరొక దేహాన్ని ఆశ్రయించి నప్పుడు మొదటి దేహం నిర్జీవమైపోతుంది కాని నటుడు తన శరీరాన్ని-వదిలి తన ఆత్మను తాను ధరించే కథానాయకునియందో, విలన్ యందో, మరోపాత్ర దేహకందో ప్రవేశించుట లేదన్నది రంగస్థలంపై వేలాది ప్రేక్షకులు చూస్తున్న ఐతిహాసిక సత్యం - అలాంటప్పుడు పాత్రయొక్క భావాలను, స్వరూప స్వభావాలను, కోరికలను తనయందు ఇముడ్చుకోటానికి నటుడు చేయవలసిన అతిముఖ్యమైన పనేమిటి? సజీవంగా పాత్రలను పోషిస్తున్న నటులు చేస్తున్న పనేమిటి? నటుడు తన ఆత్మతోపాటు పాత్ర యొక్క ఆత్మనుకూడ తన శరీరంలో ఇముడ్చుకుంటాడు అలాంటి స్థితిలోనే పాత్రకలిగి యున్న పాత్రతను అప్రయత్నంగా, సహజంగా నటుడు బహిర్గతం చేయగలుగుతాడు. అందుకే నటునికి ఎన్నో జన్మలు.

ఇంతటితో నటుడు చేయవలసిన పని పూర్తికాదు. దీనితో పాత్రకలిగివున్న మానసికస్థితి, అంతర్గతభావాలు మొదలైన అంతఃసిద్ధి ఏర్పడుతుంది. నటుడు పాత్రతకు సంబంధించిన అంతఃప్రేరణశక్తి తగినట్లు నటించగలిగినప్పుడే ప్రేక్షకుల హృదయాలకు సూటిగా, శాశ్వతంగా హత్తుకొనేటట్లు నటించగలుగుతాడు. లేకుంటే అతని హావభావ ప్రకటనలు ప్రేక్షకులకు నచ్చక, అర్థంకాక చికాకు కల్గించిఆ పాత్రయందు అసంతృప్తికలిగే ప్రమాదం ఉంది. నటుడు పాత్రయొక్క అంతర్గత స్థితిగతులను ఎంత సంపూర్ణంగా ఖచ్చితంగా అర్థంచేసుకున్నప్పటికీ దానిని హావభావ ప్రకటన ద్వారా చూపించటంలోనే అతని విజయం ఆధారపడి ఉంటుందన్న సామాన్యవిషయాన్ని యే నటుడైనా మరిచినట్లు చూస్తే అది అతని కళాసృష్టిలో అపజయానికే దారితీస్తుంది. అసలు నటునికి రచయితకే విమర్శకునికి ఉన్న తేడా అంతా ఇక్కడే ఎందుకనగా రచయిత కానీ, విమర్శకుడు కానీ పాత్రను ఎంత బాగా ప్రాణం పోసుకున్నప్పటికీ ప్రేక్షకులందు తన భావాలను ప్రదర్శించలేక వారు వివర్ణ వదల్లు తారు. అందుకే నటుడు వారిభావాలకు ఆచరణలో జీవంపోస్తాడు.

పాత్రను అర్థంచేసుకోవడం ఒకటంతు అర్థం చేసుకున్నదాన్ని ప్రదర్శనయోగ్యం విజయవంతం చేయటం మరొకటంతు పాత్రతను ధనసాప్రస్ఫురించి, బాగా ఆలోచించి పాత్ర ఆత్మను కేటూకు వశీకరించుకొన్నప్రయత్నంలో నటుడు పాత్రయొక్క మూర్తిత్వాన్ని స్పష్టంగా గ్రాహ్యం చేసుకొంటాడు వ్యక్తియందు ఇమిడి ఉన్నదంతా కలిసి మూర్తిత్వమని నిర్వచించుకుంటే అట్టి మూర్తిత్వాన్ని తానుపాత్రయందుపోషించ వలసి ఉంటుంది పాత్రయొక్క మూర్తిత్వాన్ని తనదిగా చేసుకొన్న తర్వాతనే నటునికి పాత్రతకు సంబంధించిన అంతర్గత నిర్మాణం నిర్దుష్టంగా, స్పష్టంగా ఏర్పడుతుంది. అయితే సృష్ట్యాదినుంచి ఇప్పటివరకు వివిధ కాలములందు, విభిన్న సమయాలందు స్థలములందు వ్యక్తులు కలిగియున్న మూర్తిత్వాలను నటుడు అంచనా వేయటం అతని వ్యక్తిగత చైతన్యం, మేధాసంపత్తి, మేధాశక్తిపై ఆధారపడి ఉంటుంది.

అంతటిప్రతిభగల నటులయందే వివిధ కాలాలయందు నివసించిన వారి రకరకాల మూర్తిత్వాలుగల వృత్తులు, ఆవేశాలు, ఉద్వేగాలు అందుబాటులో ఉంటాయి. అందుకే కీ॥ శే॥ శ్రీ కొప్పరపు సుబ్బారావుగారు చెప్పినట్లు "నటుడైనవాని హృదయం ఎల్లప్పుడూ ద్రవీభూతమై ఉండాలి ఆ ద్రవాన్ని ఏ పాత్రలో దింపుతావో అపాత్ర యొక్క ఆకార వికారాల్ని అది పొత్తుకుంటుంది."

పాత్రయొక్క ఆత్మ, పాత్రత, తద్వారా మూర్తిత్వము అధీనమైన తర్వాత నటుడు పాత్రతను బాహ్యరూపంలో అనగా, రంగస్థలంపై ప్రదర్శించ బూనుకుంటాడు ఇచట అతని పని నేర్పరితనం, అభినయ శిల్పజ్ఞానం ప్రేక్షకులకు విశదమౌతుంది. నటుని ప్రక్రియలు, కదలికలు, హావభావ ప్రకటనలుబహిర్గతమౌతూ టాయి నటునికి పాత్రతగురించి ఉన్న అంతర్గత నిర్మాణం, నిర్ణయానికితగినట్లు అభినయం-ప్రేక్షకులు సులభంగా అర్థంచేసుకునేటట్లు సమన్వయం కుదిరిందా లేదా నటుడు చూచుకుంటాడు ఒక్కొక్కసారి అంతఃప్రేరణశక్తులు తగ్గట్టుగా ఉండక, సమన్వయం కుదరక మోతాదుఎక్కువ ఎక్కువలు కావచ్చు లేక కొందరు పాత్రతకిగ్గిఉన్న మాననీ సంపూర్ణతను ఉత్తమ పద్ధతిలో ప్రేక్షకుల హృదయాలకు సూటిగా, ఖచ్చితంగా అందేటట్లు చూపించలేక అవసరమ ఆర్భాటం చేస్తుంటారు.

నటనా శిల్పం

ఇలా నటించటానికి కారణం నటుడు తన భావాలను భుగ్నతలను ప్రేక్షకులకు ఉత్తమ మార్గంలో చూపించ శక్తిలేనివాడైనా కావాలి. లేదా పాత్రయొక్క ఆవేశానికి ఉద్వేగానికి తాను గురియై అవసరానికి మించిన ప్రాముఖ్యత ఆ సన్నివేశ సందర్భంలో ఇచ్చినవాడై యుండాలి లేక నటుడు రంగస్థలం, నటన, ప్రేక్షకులు అను ఇహాలోకాన్ని వదిలి ఊహాజగత్తులో విహరించుచున్నవాడై ఉండాలి. కాని ఈ విషయాలకు పాత్రలో లీనం కావటానికి ముడిపెట్ట రాదు. ఎందుకనగా పాత్రలో లీనం కావటంవేరు. పాత్రలను మోతాదుకు మించి చేయటంవేరు ఆవేశానికి, ఉద్వేగానికి అభినయంలో ఎంతో ప్రాముఖ్యతయున్నప్పటికి వాటిని ఉపయోగించుకోవటంలోనే నటనాశిల్పం ఆధారపడివుంటుంది ఒకవేళ ఆవేశం, ఉద్వేగాన్ని నటుడు బాగా చూపించవలసిన ఘట్టమనుకుంటే ఆ సందర్భానికి కావలసిన ఆవేశం, ఉద్వేగం ప్రేక్షకుల హృదయాలలో కలిగించి తగిన రసోత్పత్తికి దోహదం కల్గించేటట్లు నటుడు తన ప్రక్రియలు, కదలికలు కంఠస్వరములు నిర్ణయించుకోవాలి గాని, నటుడే పూర్తిగా ఆవేశానికి, ఉద్వేగానికి గురికాకూడదు.

అలాకావటం అనేకనటుల లోపమని చెప్పవలసి వస్తుంది ఈ విధంగా పాత్రను పోషించటానికి సరియైన మార్గం నిర్ణయించుకోటం నటుని చేతిలోపని.

నాటకరచయితచే సృష్టింపబడ్డవిభిన్న ప్రవృత్తులుకలిగిన రకరకాల పాత్రలను నటుడుపోషించుటయే అతని పనిగాబట్టి అలాంటి పాత్రల మనస్తత్వాన్ని, మూర్తిత్వాన్ని తనదిగా చేసుకొని అభినయించుటకు పాత్రయొక్క ఆత్మను తనవశం చేసుకొని పాత్రతను తనలో లీనంచేసుకోవడమే ఉత్తమోత్తమం.

సభలు - సమావేశాలు

గుంటూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం 22-9-61తేదీ ఉదయం 11 గంటలకు గుంటూరులో జిల్లా కమ్యూనిస్టు ఆఫీసులో జరుగుతుంది.

◆ ◆ ◆

భీమవరం, వీరవాసరం బ్లాకు కమ్యూనిస్టు కమిటీల సంయుక్త సమావేశం 21-9-61 న పగలు 11 గంటలకు భీమవరం టవున్ కమిటీ ఆఫీసులో జరుగుతుంది.

◆ ◆ ◆

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ గుంటూరుబ్రాంచి 6వ వార్షిక మహాసభ గుంటూరు బ్రాంచి కార్యాలయములో అక్టోబరు 7,8 తేదీలలో జరుగుతుంది.

◆ ◆ ◆

ఆంధ్రప్రదేశ్ షాప్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సెంట్రల్ కౌన్సిల్ సమావేశం 24-9-61 న ఉదయం 8-30 గంటలకు, అపరాహ్ణం గం 1-00కు ప్రతినిధుల సమావేశమూ విజయవాడలో విజయవాడ బట్టల వర్తక గుమాస్తాల సంఘ భవనంలో జరుగుతుంది. సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు, ప్రతిసంఘంనుంచిఇద్దరుప్రతినిధులూహాజరు కావలసినదిగా కోరబడుతున్నారు.

సోషలిస్టు ప్రపంచం

జెకోస్లొవేకియాలో బాలల పరిపూర్ణ విద్యావికాసం

జెకోస్లొవేకియాలో విద్యావిధాన పునర్వ్యవస్థీకరణ 1959-60 విద్యాసంవత్సరంలో ఆరంభమైంది. సామ్యవాదాన్ని నిర్మిస్తున్న సమాజ జీవితశాఖలన్నిటితో, ముఖ్యంగా సాంఘిక పరిణామంలో అత్యంత ముఖ్యాంశమైన ఉత్పత్తితో పాఠశాలపనికి సన్నిహిత సంబంధం కల్పిస్తూ సామ్యవాద పరిశీలో యువసంతతి విద్యావికాసాన్ని పెంపొందించడమే దాని లక్ష్యం.

సర్వతోముఖమైన పరిపూర్ణ విద్య అంటే శాస్త్రవిజ్ఞానఆధునిక,సాంకేతిక విజ్ఞాన మూలసూత్రాలూ, వృత్తి మూలసూత్రాలపైజ్ఞానమే కాక,కొన్ని వృత్తుల గురించిన జ్ఞానమూ, ఏదో ఒక జాతీయ,ఆర్థిక, సాంస్కృతికశాఖలలో నైపుణ్యవంతమైన పని చేయడానికి ప్రాథమిక శిక్షణకూడా నని భావించబడుతున్నది.

అందుకే కొత్తపాఠశాలా విధానం ప్రకారం, సాధారణ, పాలిటెక్నికల్ విద్య, వివిధ రకాల ప్రత్యేక వృత్తి విద్యలో మేళవించడం జరిగింది విద్యార్థులు 15 సంవత్సరాల వయసు దాటినవారంతా వివిధ రకాల ఉత్పత్తి కృషిలో పాల్గొంటారు.

బాలలూ, యువజనల వయసునూ, వ్యక్తిగత ప్రత్యేకతలనూ దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది. విద్యార్థులను కృషిచేయడానికి,స్వతంత్ర కార్యాచరణకూ పురికొల్పే విద్యాబోధనా పద్ధతులు అనుసరించ బడుతున్నాయి. యువకులందరి శారీరక, మానసిక సామర్థ్యాల సర్వతో ముఖాభివృద్ధినీ, వ్యక్తిగత సామర్థ్యాలూ శ్రద్ధాసక్తుల పెంపుదలనూ సమకూర్చడమే అంతిమ లక్ష్యం.

నిర్బంధ విద్య 8 నుండి 9 ఏళ్ళకు పొడిగించబడింది నూతన పాఠశాలా వ్యవస్థలో ప్రాథమిక నవవర్ష పాఠశాల తొలిమెట్టు, 15 ఏళ్ళ వయసువరకు పైబడిన యువకుల వివిధరకాల పాఠశాలలు రెండవమెట్టు ఈ రెంటికి సన్నిహిత సంబంధం కల్పించబడింది ఈ పాఠశాలల ద్వారా మా యువకులలో అధికసంఖ్యాకులు 1970వ సంవత్సరానికల్లా సెకండరీ విద్యను అభ్యసిస్తారు. అయితే వాస్తవానికి జెకోస్లొవేకియా బాలబాలికలు నిర్బంధ నవవర్ష విద్యతో తమ చదువు ముగించక, సాధారణ సెకండరీ పాఠశాలల్లోనూ, ప్రత్యేక వృత్తి పాఠశాలల్లోనూ, అప్రెంటిస్‌షిప్ పాఠశాలల్లోనూ చేరి తమ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు.

వాక్లావ్ హాకోర్న్రీ

బాలకేంద్రాలు

ప్రాథమిక నవవర్ష పాఠశాలల పథకంవల్లనూ, దానిని గురించి జరిగిన చర్చలవల్లనూ పాఠశాలలోని విద్యకూ, పాఠశాల బయట విద్యకూ సన్నిహిత సంబంధ ముండాలనీ, పాఠశాలకు బయటవున్న సమయంలో పిల్లలపట్ల విద్యావిషయక శ్రద్ధాసక్తులు తీసుకోవడం అతి ముఖ్యమని స్పష్టం చేయబడింది. ప్రప్రథమంగా బాలకేంద్రాలు ఇటువంటి శ్రద్ధ తీసుకుంటున్నాయి. ఈ సంస్థలలో బాలలు తమ విరామ కాలంలో హోంవర్కు చేసుకుంటారు, ఆటలు ఆడుతారు, భోజనాలుచేస్తారు. 2670 పాఠశాలలలో యిలాంటి బాలకేంద్రాలు నెలకొల్పబడ్డాయి. వాటిలో 4664 విభాగాలున్నాయి. వాటికి 1,70,000 మందిపిల్లలు వెళుతున్నారు. 1958 లోని మొత్తంతో పోల్చితే 1959 లో బాలకేంద్రాల, విభాగాల వాటిలోని పిల్లలసంఖ్య రెండింతలు పెరిగింది.

ఆరునుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులపట్ల, వారివిరామ కాలంలోనూ సెలవుల్లోనూ శ్రద్ధతీసుకునేయువజనక్లబ్బులు కొన్ని సాధారణ విద్యా పాఠశాలల్లో ప్రయోగార్థం నెలకొల్పబడ్డాయి. విద్యార్థుల శారీరక, మానసికాభివృద్ధి పట్ల శ్రద్ధతీసుకోవడం, సాయంత్రం వేళలో క్రీడలతో ఆటలతో ఉత్సాహం కల్పించడమూ, వారి వ్యక్తిగత అభిరుచులకు అనుగుణ్యమైన కార్యకలాపాలలో పాల్గొనేటట్లు చేయడమూ, తమ ఉపాధ్యాయుల దగ్గరవ్యాస పాఠాల చదువుకునేటట్లు చేయడం ఈ క్లబ్బుల లక్ష్యం.

బాలవరకు 1 నుండి 5 వ తరగతి విద్యార్థుల కుద్దేశించబడిన బాలకేంద్రాలూ, హైస్కూలువారి యువజన క్లబ్బులూ పాఠశాలావ్యవస్థలో ఒక అంతర్భాగమే; వాటికార్యకలాపాలను నడిపించేబాధ్యత ప్రిన్సిపాల్ దే జెకోస్లొవాక్ యువజనసంఘానికి చెందిన పైనీర్ సంస్థ బాలకేంద్రాలలోనూ, యువజన క్లబ్బులలోనూ ప్రధానపాత్ర వహిస్తుంది. విద్యార్థులకు స్కూలుకు బయట పయొనీర్ (బాలసంఘసభ్యుడు) చేర్చుకోవలసినవిషయాలన్నీ నేర్పబడతాయి. బాలల కేంద్రాలలోనూ, యువజన క్లబ్బులలోనూ విద్యార్థులు చేరడం చేరకపోవడం వారి ఇష్టమే.

విద్యాబోధనా కృషిని అభివృద్ధి చేయడానికి, ఉపాధ్యాయుడు బాలల వయసునూ, అభిరుచులనూ బట్టి వారి పట్ల జాగ్రత్తగా శ్రద్ధ తీసుకోవడం అవసరం. బాలల కార్యాచరణ వారి విద్యాకార్యక్రమంలో ఒక భాగం.

బాలల కేంద్రాలలో పనిచేసేందుకు ఉపాధ్యాయులకు రెండేళ్లకోర్సు నెలకొల్పబడింది. వీరు వృత్తిరీత్యా ఉపాధ్యాయులు కానవసరంలేదు. వారు తమ తమ ఉద్యోగాలు చేసుకుంటూనే యీ శిక్షణ పొందవచ్చును వివిధ అభిరుచులుగలవారి వేరువేరు బృందాలకు నాయకత్వం వహించడానికి, వినోదయాత్రలు, సమావేశాలు మొదలగునవి ఏర్పాటు చెయ్యడంలోనూ తల్లిదండ్రుల సహాయమూ, ప్రజాసేవకుల సహాయమూ తీసుకోబడుతుంది.

కొత్త విద్యా సంవత్సరం ఆరంభం నుండీ ప్రయోగార్థం పాఠశాలల్లో నెలకొల్పబడే యిటువంటి సంస్థలలో బాలలపట్ల శ్రద్ధాసక్తులు అధికమై వారి పరిపూర్ణ విద్యావికాసానికి తోడ్పడడం జరుగుతుంది.

పిల్లలకథ :

పేరాశకుపోతే...

ఒకనాడు "హువాయ్" స్వగ్రామం నుండి మువాంగ్‌వాంగ్‌కు బయలుదేరాడు. మధ్యలో పెద్ద సరస్సు కనపడేసరికి, విశ్రాంతి తీసుకొందామని గట్టుమీద కూర్చున్నాడు. సరస్సు మధ్యలో బాతుల గుంపొకటి రెక్కలు కొట్టుకుంటూ ఈదులాడుతూ ఉన్నాయి మాచి సంబరపడ్డాడు. వాటినిలెక్కపెట్టాలని ప్రయత్నించి విఫలుడైపోయాడు. హఠాత్తుగా గంటల చప్పుడువిని ఉలిక్కిపడ్డాడు. స్థానిక నింబకర ప్రభువొకడు తన గోధుమ రంగు గుర్రంమీద అక్కడికి వచ్చి, "మరికి వెధవా! ఇక్కడేం చేస్తున్నావ్? గుర్రానికి దారివ్వకుండా అడ్డంగా కూర్చున్నావేం? ఈ ప్రాంతాన్ని పాలించే దొరనే నేను తెలియదా?" అని కోపంతో 'హువాయ్'ని కేకలు వేశాడు.

సమయస్ఫూర్తి గలిగిన "హువాయ్" వెంటనే,ఓదొరా! బాతుల్ని లెక్కపెడుతున్నాను, ఈ ప్రాంతం "దొరగారి"దని తెలియదు" అంటూ బాతులగుంపు వంక చూపించాడు.

పెద్ద బాతులగుంపును చూసేసరికి "దొరగారికి" పేరాశ కలిగింది.

"హువాయ్" దగ్గరకుపోయి "ఒరేయ్! ఆ బాతులు నాకు కావాలి, వాటిని నాకు అమ్ము" అని బుజ్జగించసాగాడు.

"అయ్యా! నేనమ్మలేనండి. అవే నాకు జీవనాధారం. ఇప్పుడు అమ్మితర్వాత ఎట్లా బ్రతకాలి? కొన్నిటిని "దొరగారికి" బహుమానం యిచ్చుకొంటాను. ప్రాంతీ బ్రాగేటప్పుడు వాటిమాంసం కాస రుచిచూడండి" అన్నాడు "హువాయ్" వినయం పొలకబోస్తూ.

ఇందుకు "దొరగారు" ఒప్పుకోలేదు. మొత్తం గుంపును అమ్మమని "హువాయ్"ని బ్రతిమలాడాడు. "హువాయ్" ససేమిరా ఒప్పుకోనని బెట్టుపెట్టాడు.

చివరకు "దొరగారికి" కోపంవచ్చి "నీవంటే జాలేసి, అడిగాను. కొంటానన్నాను. ఈ పొలం నాది. ఈసరస్సు నాది ఈ భూమికి యజమానిని నేను. నీవిటిని అమ్మకపోతే, బలవంతంగా లాక్కుంటాను" అంటూ "హువాయ్"ని బెదిరించాడు.

"హువాయ్" తనకు ఇష్టంలేక పోయినా, బలవంతంమీద గుంపంతా వంద రూపాయలకు అమ్మేశాడు. డబ్బు తీసుకుంటూ, "హువాయ్" "అవి సాధుజంతువులు, నాకు మచ్చికైనాయి. వాటిని ఇప్పుడు మంద చేయకూడు. వాటంతటవే గుంపుగా చేరిన తరువాత ఇంటికి తీసుకుపో. ఇప్పుడు కదలించావా ఎగిరిపోతయ్" అంటూ ఎంతో వినయంతో చెప్పి లేక చెప్పాడు.

"హువాయ్" అక్కడనుండి తన దారిన తాను వెళ్ళిపోయాడు.

సాయంత్రమైంది కొంచెం వెలుగు ఉండగానే దొరగారు సంతోషంతో వాపాలపడవ తీసుకొని బాతుల్ని యింటికి తోలుకొపోవాలని ప్రయత్నం చేశాడు. పసిగట్టిన బాతులొకటి లేచి ఎగిరిపోయింటంతో, బాతులన్నీ గుంపుగా లేచి ఆకాశంలోకి ఎగిరిపోయాయి. "హువాయ్" తనని మోసం చేశాడని "దొరగారికి" అప్పుడు గాని తెలియలా. త్వరత్వరగా ఒడ్డుకు వచ్చి "హువాయ్" కోసం గాలించాడు. అయితే "హువాయ్" ఎక్కడకు వెళ్ళిందీ భగవంతుడికే తెలియాలి (మువాంగ్ జానపదగాథ).

దేశ ఐక్యతను బోధించడానికి సుశిక్షితులైన ఉపాధ్యాయులను తయారుచేయాలని భాషా మైనారిటీల కమిషనర్ శ్రీ మాలిక్ అన్నారు.

విశాలాంధ్ర అంతటా ఇటీవలనే విడుదలచేయబడిన సారథీవారి "కలిసివుంటే కలదుసుఖం"చిత్రంలో హరనాథ్.గిరిజ

సీరియల్

అయిదు ధాన్యపు గింజల ఆత్మకథ

మూలం: కే. ఎ. అబ్బాస్ ★ అనువాదం: డి. యం. ధర్

క్రాంతి సేతువులా కాబడిని! ఈ ప్రపంచంలో సత్యాన్ని వెదకడం శాశ్వతంగా నేను భావిస్తున్నాను..' అని చెప్పాడు.

పదిహేను నెలల తరువాత ఆ బౌద్ధ భిక్షువు భారతదేశమంతా పర్యటించి తిరిగివచ్చి తను వదలివెళ్ళిన గ్రామములోనే చాంగ్ చున్ వుండడం చూసి ఆశ్చర్యపోయాడు.

'చాంగ్ చున్' ఇంకా యిక్కడనే వున్నావా ? నేను భారతదేశమంతా చుట్టివచ్చాను.'

"నేను ఒక్క గ్రామములోనే యావత్ భారతదేశాన్ని చూసి నేర్చుకోవలసినది నేర్చుకున్నాను" అని చాంగ్ చున్ గంభీరంగా సమాధానం చెప్పాడు.

"నిజంగా యిది అద్భుతమైన దేశం! ఇక్కడివారు చాలా నిజాయితీపరులు! కనీసం తలుపులు యిళ్ళకు తాళాలుకూడా వేసుకోరు!" - అని భిక్షువు అన్నాడు.

'ఇంతకంటే కూడా అద్భుతమైన సంగతి మరొకటి వున్నది - ఇక్కడివారు తమ హృదయకవాటాలను నిత్యం తెరచివుంచుతారు!' చాంగ్ చున్ చిరునవ్వు నవ్వుతూ అన్నాడు

'నేను వెళ్ళినచోట మంచినీళ్ళు అడిగితే - తాగడానికి పాలుయిచ్చేవారు!' అని భిక్షువు అన్నాడు.

కుటీరం లోపలినుంచి రెండుకప్పులు ఒక చెంబు తీసుకొనివస్తున్న రాధవైపు తిరిగి చాంగ్ చున్ - 'రాధా! బౌద్ధ భిక్షువుకు పాలు తెచ్చావా?' అంటూ భిక్షువు మొహంమీద వ్యాపించివున్న ఆశ్చర్యాన్ని గమనించి. 'ఈమె మా వదిన అండి!' అన్నాడు

భిక్షువు భారతదేశ సంప్రదాయానుసారంగా రాధకు నమస్కరిస్తూ - 'చైనా భారతదేశాల మధ్య జరిగిన ఈ వివాహ సంబంధం శాశ్వతంగా వుండిపోతుందని ఆకాంక్షిస్తున్నాను' అన్నాడు. తీర్థయాత్రా విశేషాలను గురించి చెబుతూ- 'పాటలీపుత్రం, కన్నౌజ్, కాశీ మొదలైన ప్రదేశాల దేవాలయాలలోని కలశాలు బంగారంతో తయారుచేశారు. అవి సూర్యకాంతికి ఎలా మెరుస్తాయో తెలుసునా ?' అన్నాడు.

'అవును, మా రాధ బిందెమాదిరిగా మెరుస్తాయి' అని చాంగ్ చున్ నవ్వుతూ, నూతికి నీటికోసం వెడుతున్న తన భార్యను చూపిస్తూ అన్నాడు.

ఇంకా భిక్షువు చెప్పబోతూనే వున్నాడు- 'మానససరోవరం ఎంత లోతైనదనుకున్నావ్ ?'

"మా చంగూ నేత్రాలలో వున్నంత లోతు !" అని చాంగ్ చున్ తన పసిపాపను తొడ మీద కూర్చోబెట్టుకుంటూ అన్నాడు. చంగూ కళ్ళు కూడా తనతండ్రి కళ్ళమాదిరిగా చిన్నవిగా వున్నాయికాని అతనితల్లి కళ్ళల్లోని కాంతి, లోతుదనంకూడా ఆకళ్ళల్లో ప్రతి ఫలిస్తున్నాయి.

భిక్షువు గుడ్డలో కట్టివుంచిన పవిత్ర గ్రంథాలను తీసుకుంటూ- 'భారతీయులు సత్యాన్ని కనుగొన్నారు.' అన్నాడు.

'అవునవును' - చాంగ్ చున్ అన్నాడు. 'సత్యం అనేది కేవలం పాళీ, సంస్కృతభాషలకుచెందిన ఈ పురాతన గ్రంథాలలో లేదు. ఈ వటవృక్షంలో కూడ వున్నది. ఈ గ్రామంలోని పిల్లలు ఎంత కాలంనుంచి దీని క్రింద ఆడుకుంటున్నారో ! ఆ ఎదురుగా కన్పించే రచ్చబండలో కూడా సత్యం వున్నది. ఆ బండ మీద కూర్చొని గ్రామపెద్దలు ఎన్నో తగాదాలను పరిష్కరించి వుంటారు!

సమీపంలోవున్న ధాన్యపు రాశి నుంచి ఒక పిడికెడు ధాన్యపు గింజలు చేతిలోనికి తీసుకొని- 'సత్యం అనేది ఈ ధాన్యపు గింజలలో కూడావున్నది! ఈ ధాన్యాన్ని నేను, రాధ కలిసి శ్రమించి పండించాము. నిజమైన శ్రమవున్న చోటే నిజమైనఆనందంవుంటుంది, ప్రేమ వుంటుంది' అని చాంగ్ చున్ అన్నాడు.

కాని చాంగ్ చున్, రాధలమధ్య వున్న పవిత్ర ప్రేమలో అకాంతం ఏర్పడింది. ఒకరోజున చాంగ్ చున్ పొలంనుంచి తిరిగి వస్తూవుండగా మార్గమధ్యాన విషసర్పమొకటి అతన్ని కాటువేసింది. ఈ విషయం తెలుసుకొని రాధ బొమ్మలా పరుగెత్తుకుంటూ తనభర్తను సమీపించి కాటువేసినచోట పెదాలు రెండూవుంచి విషాన్ని ఎలాగైనా బయటికి పీల్చివేయాలని ప్రయత్నించింది కాని అప్పటికే చాలారక్తం అతని శరీరంలో ప్రవేశించింది. చాంగ్ చున్ యిక బ్రతకడని తెలిసినప్పుడు రాధ కళ్ళల్లోని కన్నీరంతా ఒక్కసారిగా యింకిపోయింది. ఒక విచిత్రమైన నిశ్చలత్వం ఆమె మొహంమీద వ్యాపించింది. మరొక పర్యాయం తన యౌవనశక్తిని వుపయోగించి విషాన్ని లోనికి పీల్చుకుని ఉమ్మి వేయడానికి బదులు గుటకలు వేసి మింగేసింది.

['విదేశాలనుండి ధాన్యం బొంబాయి ఓడరేవులో దిగింది భారతదేశంలోని యితర ప్రాంతాలకు రవాణా కాగా, 'వార్పు'లో అయిదు ధాన్యపుగింజలు మిగిలిపోయాయి మొదట అమెరికా గోధుమగింజ తన ఆత్మకథ చెప్పింది. తర్వాత చైనా తన ఆత్మ కథను ప్రారంభించింది]

చైనాగింజ చెప్పిన కథ

సాయంత్రానికల్లా ఇద్దరి ప్రాణాలు అనంతవాయువులో విలీనమైపోయాయి. చనిపోవడానికి పూర్వం చాంగ్ చున్ భిక్షువును సమీపానికి పిలిచి- 'మిత్రమా ! నేను చైనా తిరిగి రావడమనేది అసంభవం! మా చంగూను చైనా తీసుకెళ్ళి నీ కొడుకు మాదిరిగా పెంచుకో! ఆ తరువాత...." అని చెబుతూ సమీపంలోవున్న వడ్ల రాశినుంచి పిడికెడు వడ్లు అతనికిస్తూ 'ఈధాన్యాన్ని తీసుకెళ్ళి నీపొలంలో వేసి మొలిపించు ! ఈ ధాన్యపు గింజలలో నా యొక్క, రాధయొక్క రక్తం మిళితమైవున్నది, మా శ్రమతో చెమట మిశ్రితమైవున్నది. ఇది మా ప్రేమకు చిహ్నం !, అన్నాడు.

ఈ విధంగా చంగూను, భారత దేశానికి చెందిన ఆ పిడికెడు వడ్లగింజలను భిక్షువు చైనా తీసుకొనివెళ్లాడు. చంగూ పెరిగి పెద్దవాడయ్యాడు వ్యవసాయం చేసి ఈడు కూడా వచ్చింది. తన తలిదండ్రులను అతను మరచిపోలేదు. చాంగ్ చున్ భారతదేశం నుంచి పంపించిన ఆ పిడికెడు ధాన్యంతోనే ఉత్పత్తిని పెంచుతూ వచ్చాడు. గ్రామ ప్రజలు చంగూను భారతీయ చంగూ అని పిలిచేవారు. వందలకొలది సంవత్సరాలవరకు అతని భూమిలో పండిన ధాన్యాన్ని 'భారతీయధాన్యం' అని అంటూ వుండేవారు. నేనూ ఆ 'భారతీయ ధాన్యా'నికి చెందిన ఒక గింజను !...

చంగూ తొంభై సంవత్సరాల వయస్సులో మరణించాడు. అతను మరణించేనాటికి తొమ్మిదిమంది కొడుకులు, అయిదుగురు కూతుర్లు, లెక్కలేనంతమంది మనుమలూ, మనుమరాండ్రు, మునిమనుమలూ, మునిమనుమరాండ్రూ వున్నారు. ఆ తరువాత ఆ కుటుంబం మరింత విస్తరించింది.

అయితే 19 వ శతాబ్దంలో పెద్ద కరువు ఒకటి వచ్చింది. భారతీయచంగూ సంతతి తమ యావదాస్తిని జమీందారు లూఫాన్‌కు అమ్ముకోవలసివచ్చింది. లూఫాన్ ఛేంగ్ యేన్‌చ్యాన్పు, గుల్ లాలా సంతతికి చెందినవాడు.

ఆ తరువాత భారతీయచంగూ సంతతికి చెందినవాళ్ళందరూ పీకింగ్, కాంటన్, షాంగై, హాంకాంగు మొదలైన నగరాలకు చీలి విడిపోయారు వాళ్ళపొలాలకు చెందిన 'భారతీయ ధాన్యం' జమీందారులూఫాన్ ఇతర దేశాలకు అమ్మివేస్తున్నాడు.

'భారతీయచంగూ' పదమూడవ తరానికిచెందిన డాక్టరుచింగ్ మావో ఇంగ్లీషు స్కూలులో చదువుకొని యూరప్ విశ్వవిద్యాలయాలలో వైద్యవిద్య అభ్యసించాడు డాక్టర్‌చింగ్ చదువుసంధ్యలు పూర్తి చేసుకొని కాంటన్ తిరిగి వచ్చాడు.

డాక్టరు చింగ్ తిరిగివచ్చేనాటికి దేశ పరిస్థితులు సక్రమంగాలేవు. మంచూ రాజులు పీకింగులో భోగలాలసులై వినోదాలతో కాలక్షేపం చేస్తున్నారు. దేశంలోని రైతులను జమీందారులు, ధనవంతులు తమ గుప్పెట్లలో పెట్టుకొని ఇష్టంవచ్చినట్లుఆడిస్తున్నారు దేశంలోని నగరాల వాణిజ్యంమీదవిదేశసామ్రాజ్యవాదులు ఆధిపత్యం వుండేది. పేరుకు మాత్రమే మంచూ చక్రవర్తిగా మిగిలాడు. వాస్తవం చూస్తే చైనాను విదేశీయులుపరిపాలిస్తున్నారు. ప్రజలు తమ హక్కులకోసం ఆందోళన జరిపినప్పుడు మంచూ విదేశీఆయుధాల సహాయంతో వాళ్ళను అణచివేసేవాడు.

ఈ పరిస్థితులలో డాక్టర్ సన్ యట్ సేన్ ఆయనమిత్రుల సహాయంతో విప్లవం జరపడానికి రహస్యంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి డాక్టర్ చింగ్ సన్‌యట్ సేన్‌కు ముఖ్యులైన వాళ్ళలో ఒకడు అతను, అతనిభార్య చెన్‌సింగ్ విప్లవపక్షంలో ప్రముఖ సభ్యులు వాళ్ళయిల్లు విప్లవపక్షానికి చెందిన కార్యక్రమాలకు కేంద్ర స్థానంగా పరిణమించింది.

రాత్రిపూట లోపలి లైట్లన్నీ ఆర్పివేసి భూగృహంలో సభ్యులు జరిపేవారు. బయటనుంచి వచ్చే విప్లవపక్ష సభ్యులను పోలీసులబారినుంచి రక్షించే ఉద్దేశ్యంతో డాక్టర్ చింగ్ వైద్య చికిత్సకువచ్చిన వ్యక్తులుగా పేర్కొని ఏవేవో మారుపేర్లు రిజిస్టరులో వ్రాయించేవాడు. పోలీసుల నిఘాలో వున్న వ్యక్తుల మొహాలమీద ఏవో కట్లుకట్టి పగలంతా పడుకోబెట్టించేవాడు. రాత్రికి మీటింగుకుహాజరయ్యే వాడు.

డాక్టర్ చింగ్ కు, అతనిభార్య చెన్‌సింగ్ కు ప్రపంచంలో రెండే రెండు విషయాలంటే ప్రేమున్నది. ఒకటి: విప్లవం, రెండవది: వాళ్ళ నాలుగుసంవత్సరాల పాప చింగ్ లాన్. చింగ్ లాన్ కు ఎన్నో బొమ్మలు, పుస్తకాలు యిచ్చి అప్పుడప్పుడు తీసుకెళ్ళి తోలుబొమ్మలాట చూపించేవాళ్ళు తమ బిడ్డను బాగా చదివించి లేడీ డాక్టర్‌ను చేయాలని తలిదండ్రులిద్దరూ నిర్ణయించుకున్నారు.

చింగ్ లాన్ చాలా చురుకైనపిల్ల ! ఆస్పత్రికి వెళ్ళి రోగులను నవ్వించేది. రాత్రిపూట వాళ్ళింట్లో జరిగే విప్లవపక్ష రహస్య సమావేశాలకు హాజరై ఒక మూలన మెదలకుండా కూర్చునేది ! 'విప్లవం' అంటే ఏమిటో అర్థం తెలియకపోయినా 'విప్లవం', సన్ యెట్ సేన్ - దేశంలోని పేద ప్రజలకు సహాయపడే వారనిమాత్రం తెలుసుకున్నది.

ప్రభుత్వ గూఢచారులు ఒక రోజున డాక్టర్ చింగ్ ఇంటిని చుట్టుముట్టారు. బయట ఆయుధాలు పట్టుకుని పోలీసులు నిల్చున్నారు. ఆ సమయంలో డాక్టర్ చింగ్ ఇంట్లో లేడు. చెన్‌సింగ్, కూతురు చింగ్ లాన్ మాత్రం వున్నారు. పోలీసులు రావడంచూసి చెన్‌సింగ్ వెంటనే భూగృహం లోపలికి వెళ్లి విప్లవకారులకు చెందిన సాహిత్యాన్ని, ఇతర కేంద్రాల చిరునామాలుగల కాగితాలను చించి నిప్పులో వేయడం ప్రారంభించింది.

చింగ్ లాన్ పసిహృదయానికి వాళ్లెవరో, ఎందుకువచ్చారో తెలియదు. నల్లమందు మత్తులోవున్న కళ్ళను చికిలిస్తూ పోలీసు ఇన్‌స్పెక్టర్ "చిట్టిపాప ! మీ నాన్న యెక్కడమ్మా" అని అడిగాడు. చింగ్ లాన్ అమాయకంగా అతను నిన్నరాత్రే బయటికి వెళ్లి పోయాడు అని సమాధానం చెప్పింది.

గారబట్టిన పళ్లు కన్పించేలా యికిలిస్తూ "ఎక్కడికెళ్లాడమ్మా, అతనితో చాలా అవసరమైన పనివున్నది" అని మరల మరల ప్రశ్నించాడు.

చింగ్ లాన్ తను ఆడుకుంటున్న బొమ్మలను అవతలపడేసి గంభీరంగా మొహంపెట్టి "విప్లవంవడిపే తాతగారు వస్తున్నారుగాబట్టి ఆయనను ఆహ్వానించడానికి వెళ్లారేమో" అని అన్నది

ఇన్‌స్పెక్టరు విరుగబడి నవ్వాడు. తనవెంటవున్న పోలీసులను కన్నుగీటి చింగ్ లాను తలనిమురుతూ 'శభాష్! పాపా, శభాష్ ! నీవు చాలా మంచి దానవు ! మీ అమ్మ ఎక్కడున్నదో కాస్త చెబుతావా ?' అని అడగడంలో చింగ్ లాన్ బొమ్మలను పెట్టెలో పెట్టేసి -'అమ్మ కిందవున్న భూగృహంలోకి వెళ్ళింది' అని అన్నది.

'భూగృహమా ?' ఇన్‌స్పెక్టర్ ఆశ్చర్యపడుతూ అన్నాడు.

"అవునవును భూగృహంలోవున్నది. అక్కడే నాన్న, అమ్మ, ఫాంగ్ బాబాయి, మావోమామ కూర్చొని విప్లవానికి చెందినసంగతులు చెప్పుకుంటూ వుంటారు."

తాను చెప్పేమాట పూర్తిగా వినకుండానే కిందికి దిగివెళుతున్న వాళ్ళను చూసి ఆపాప ఆశ్చర్యపడింది. వాళ్లు కూడా విప్లవ సంఘానికి చెందినవాళ్ళేమోననుకొన్నది. ఇంతమందికి ఈ రోజున అమ్మ వంటచేయాలిగాబోలు! బాబోయ్ !!....

ఆ మరుక్షణంలో ఆమె చెవులకు తన తల్లి భయంకరమైన అరుపు విన్పించింది. ఆ పసిహృదయం తల్లడిల్లిపోయింది. ఆపాప మొహంమీద చిరునవ్వు యింకా అలాగే వున్నది, సూర్యాస్తమయంతరువాత కొద్దిగా మిగిలి వుండే ఎండమల్లే! చింగ్ లాన్ పసి హృదయంకూడా ఆ నిముషంలో జీవాన్ని కోల్పోయింది. ఆమెతల్లి అరుపులో బాధ వున్నది, ఆక్రోశంవున్నది; భయం వున్నది; సాహసమూ ఉన్నది. అయితే చింగ్ లాన్ కు ఆ అరుపులో మృత్యు సంకేతం విన్పించింది. ఆ నల్లమందుకళ్ళ ఇన్‌స్పెక్టరు, ఆగారపట్టిన పళ్ళ ఇన్‌స్పెక్టరు తన తల్లిని చంపివుంటాడని ఆమెకుఎందుకో అనిపించింది.

మృత్యుభయం, ఒంటరితనం ఆపసిపాపను కలవరపరచాయి. అధరంలో ఆపాప నోటనుంచి మాట రాలేదు సరికదా, ఏడవటానికి కూడా సాహసించింది కాదు. ఆమె నిల్చున్నచోట నిల్చున్న చోటనే వుండిపోయింది. తనతల్లిని రక్షించాలనిఆమెభూగృహం వైపు కాలుకదల్చలేకపోయింది. ఆ ఆస్పత్రిలో వున్న కాంపౌండరును కేక వేయడానికి నోరు మెదపలేకపోయింది........

కొన్ని నిమిషాల తరువాత పోలీసులు కాగితాలకట్టలు, అచ్చుయంత్రం, పుస్తకాలు తీసుకొని భూగృహంనుంచి బయటికి వచ్చారు. ఆమె మాత్రం నిల్చున్నచోటునుంచికదలలేకపోయింది. ఎదురుగా, అతి హుందాగా కోటు గుండీలను సర్దుకుంటూ వస్తున్న ఇన్‌స్పెక్టర్‌ను ఆమె నేత్రాలు చూశాయి. అతనికళ్ళల్లో ఒక విచిత్రమైన భయానకమైన మెరుపు కన్పించింది. చింగ్ లాన్ ఇలాంటి మెరుపు ఒక పర్యాయం తోలుబొమ్మలాటలోపెనుభూతపు కళ్ళల్లో చూసింది.

ఈ పర్యాయం ఇన్‌స్పెక్టరుగాని, పోలీసులుగాని చింగ్ లాన్‌ను ఎటువంటి ప్రశ్న వేయలేదు. అంతటా ప్రశాంతత తాండవమాడుతున్నది. అప్పుడు చింగ్ లాన్ మెల్లగా భయపడుతూ భయపడుతూ భూగృహం మెట్లుదిగిలోనికి వెళ్లింది. అక్కడ వెలుగుతున్న బల్బుకాంతిలో చనిపోయి క్రిందపడివున్న తనతల్లి మొహంలో యింకా జీవం వున్నట్లు, ఇంకొంచెం సేపటిలో ఆమె తనతో మాట్లాడనున్నట్లుచింగ్ లాన్ భావించింది........ ఆమె నేత్రాలు అలాగే తెరుచుకుని వున్నాయి. ఆమెపెదాలు ఎవరినో అసహ్యించుకుంటున్నట్లు ముడుచుకొని వున్నాయి. పిడికిళ్ళు రెండూ బిగించి వున్నాయి. ఆమె చిరిగిన తెల్లచీర మీద తాజా రక్తపుమరకలుకన్పిస్తున్నాయి.

బంధువులు మరణించినప్పుడు అందరూ కూర్చొని ఏడుస్తారని చింగ్ లాన్‌కు తెలుసు క్రిందటి సంవత్సరం వాళ్ళతాత చనిపోయినప్పుడు ఇంటిలో ఎంత గొడవ జరగలేదు ! ఎంత ప్రయత్నించినా చింగ్ లాన్ తన కళ్ళనుంచి ఒక కన్నీటి బిందువునుకూడా రాల్చలేకపోయింది. ఆమెహృదయంలో ఏదో ఒక వస్తువు పగిలిపోయింది. ఆమె ఆనందం, ఆమె అమాయకత్వం- ఒక్క క్షణంలో ఆమె బాల్యం ఆమె నుంచి దూరమైంది.

చెన్‌సింగ్‌వంటి ఎంతోమంది అమరవీరుల త్యాగాలు చివరకు ఫలించాయి.....విప్లవం వర్ధిల్లింది మంచూ చక్రవర్తుల సామ్రాజ్యానికి అంత్యక్రియలు జరిగాయి. చైనాలో ప్రజా

(మిగతా 6 వ పేజీలో)

అంతరిక్షానికి బాట-6

'వోస్టాక్' నౌక అంతరిక్షంలోకి వెళ్ళే ముందు, అంతరిక్ష నౌకాశ్రయ కేంద్రంలో ప్రతిదీ మళ్ళిమళ్ళి [illegible] చేసింది. అంతరిక్ష రాకెట్లను ప్రయోగించేందుకు భూమిపై చేసిన ఏర్పాట్లు, రాకెట్లను పరీక్షించడానికి చేసిన బహుశా అంతరిక్ష నౌకా నిర్మాణం కన్నా సంక్లిష్టంగా ఉన్నాయి.

కాలం త్వరితంగా గడిచిపోయింది. ప్రయాణానికి ముందురోజు వచ్చేసింది. మేము పూర్తి విశ్రాంతి తీసుకున్నాం. గ్రామఫోను రికార్డు చక్కటిసంగీతాన్ని వినిపిస్తోంది. సాయంత్రం మేము బిలియర్డ్సు ఆట ఆడుతున్నాం, కాని ఎక్కువసేపు ఆడలేదు. మాలో ముగ్గురంకలిసి భోజనం చేశాం. అనేక రోజులుగా మేము ట్యూబుల్లో ఏర్పాటుచేయబడిన రుచికరమైన ఆహారాన్ని తిన్నాం. మేము ప్రయాణాన్ని గురించి మాట్లాడుకోలేదు. కాని మేము మా బాల్యాన్ని గురించి, చదివిన పుస్తకాలను గురించి, భవిష్యత్తును గురించి చెప్పుకున్నాం. మా సంభాషణ మంచి ఉత్సాహవంతంగా ఉంది. మంచి హుషారుగా పరిహాసాలాడుకున్నాం.

ఛీఫ్ డిజైనరు వచ్చారు. ఆయన యథాప్రకారంగానే శ్రద్ధనూ, దయనూ కనపరిచారు. ఆయన మమ్మల్ని ఏమీ అడుగలేదు. కాని ఆయన మాత్రం యిలా అన్నారు :

"ఇక అయిదు సంవత్సరాలకు సోవియట్ దేశస్తుడు అంతరిక్షయానం చేయవచ్చు ఆ యానం ట్రేడ్ యూనియన్ ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చు."

మేం హృదయపూర్తిగా నవ్వుకున్నాం. అప్పుడు మేము వ్యక్తపరచిన ఉల్లాసధోరణి ఆయనకు నచ్చినది. ఆయన తనచేతి గడియారాన్ని చూసుకొని వెంటనే వెళ్ళిపోయాడు ఆయనలో కించిత్ కూడా భయసందేహాలేమీ కన్పించలేదు ఆయన తనను గురించి ఎంత ధీమాగా వున్నాడో, నన్ను గురించీ అంత ధీమాగానే వున్నాడు.

శరీర అవయవాలు ఏవిధంగా పని చేస్తున్నవో తెలిపే యంత్రాలను డాక్టరు నా శరీరానికి అమర్చాడు. ఈ పని ఎక్కువసేపు పట్టదు; అంత ఆనందదాయకమైన పనికాదు, కాని నేను దాని కలవాటు పడిపోయాను. ఎందుకల్లనంటే, మేము శిక్షణపొందిన కాలంలో మేమీపని చాలాసార్లుచేశాం.

రాత్రి 9-50 గంటలకు డాక్టరు నా రక్తపుపోటును, ఉష్ణోగ్రతనూ, నాడినీ పరీక్షచేశాడు. ప్రతీదీ మామూలుగానే వుంది: రక్తపుపోటు 115/75, ఉష్ణోగ్రత 36.7 సెంటిగ్రేడ్, నాడి 64.

"ఇక నిద్రపో" అన్నాడు నన్ను.

"నిద్రా ? ఓ ! అలాగే మీరు చెప్పినట్లే చేస్తాను." అని నేను వినయంగా జవాబు చెప్పి, పక్కమీద ఒరిగాను.

నేను పడుకున్న గదిలోనే రెండవ అంతరిక్ష ప్రయాణీకుడు పడుకున్నాడు. అనేక రోజులుగా మేమిద్దరమూ ఒకే విధంగా పనిచేస్తున్నాం. మేము కవలపిల్లల్లా అన్ని అంశాల్లోనూ యిద్దరం ఒకే విధంగానే చేస్తున్నాం. మేమిద్దరమూ, నిజంగా సోదరులం. మేమిద్దరమూ ఒకే లక్ష్యానికి మాజీవితాలను అంకితం చేశాం.

మేమిద్దరం ఒకసారిగో, రెండుసార్లో పరిహాసమాడుకున్నాం. డాక్టరు గదిలోకి వచ్చాడు.

"అబ్బాయిలూ, మీకు నిద్రవచ్చేటట్లు చేయమంటారా ?" అని ఆయన అడిగాడు.

మాకు నిద్రపోవడానికి మాత్ర లేమీ అక్కర్లేదని ఇద్దరం చెప్పాం. నా స్వభావానికి నిద్రవచ్చే మాత్రలు ఆయనవద్ద వున్నాయని నేననుకోను. ఆ మాత్రలు మాకక్కర్లేదని ఆయనకు గట్టిగా తెలుసు. ఆయన చాలా మంచి డాక్టరు. తన రోగుల కేమిచేయాలో ఆయనకు బాగా తెలుసు. ఒకసారి ఒక వైమానికునికి తలనొప్పిగా వుండి, యీ డాక్టరును పిరామిడాన్ అనే మందడిగితే ఆయనసోడా బైకార్బొనేట్ యిచ్చి తాగమన్నాడట అతడా మందును తాగగానే తలనొప్పి వెంటనే తగ్గిందట. అంత చక్కగా వుంటుంది ఆడాక్టరుపరిశీలన. ఏడు నిముషాల్లో మేము నిద్రపోయాం.

* * *

అరగంట తర్వాత డాక్టరు

ఆంటోలావిచ్ మా గదిలోకి వచ్చి చూచినట్లు, నేను హాయిగా, ప్రశాంతంగా నిద్రపోతూన్నట్లూ ప్రయాణం తర్వాత ఆయన నాతో చెప్పాడు. అదే విధంగా రెండవ అంతరిక్ష యాత్రికుడు కూడా నిద్రపోయాడు. ఆ రాత్రి డాక్టరు మా గదిలోకి చాలాసార్లు వచ్చివెళ్ళాడు. కాని, ఆయన వచ్చివెళ్ళినట్లు మాకు తెలీదు. మేము ఏ ప్రక్కన పడుకున్నామో ఆ పక్కనే నిద్రపోయామనీ, అటూ యిటూ తిరగనైనాలేదని ఆయన చెప్పారు. నేను బాగా నిద్రపోయాను. నన్నేమీ వేధించలేదు. నాకు కలలేమీ రాలేదు

ఆ రాత్రి మూడు గంటలకు ముఖ్యడిజైనర్ మా గదిలోకివచ్చి, మేం నిద్రపోతూవుండే మాట్లాడించకుండా వెళ్లిపోయాడు. ఆయనవద్ద 'మాస్కో' అనే పత్రిక తాజాసంచిక ఉన్నదనీ, ఆయన నిద్రపోలేక పోయాడనీ, అర్థరాత్రి దాకేవరకూ చదివాడనీ మేం తర్వాత విన్నాం.

డాక్టరు అంటోలావిచ్ ఆ రాత్రి కన్నుమూసుకోలేదు; రాత్రంతా యింటి చుట్టూ తిరుగుతూ గడిపాడు. రోడ్డు వెంబడి పోతూన్న లారీలు చేస్తున్న గోలా ఆయనను వేధించింది. కాని మేమా, అప్పుడే పుట్టిన బిడ్డల్లా నిద్రపోయాం. ఆ గోల మాకేమీ విన్పించలేదు. ఈ విషయం మాకు తర్వాత తెలిసింది.

ఉదయం 5-30 గంటలకు డాక్టరు అంటోలావిచ్ మా గదిలోకి వచ్చి నా భుజాన్ని తట్టాడు.

"యూరీ, టైం అయింది. లే"

"టైం అయిందా ? నిజమేనండీ" అని నేను వెంటనే లేచాను. రెండవ అంతరిక్ష యాత్రికుడుకూడా లేచాడు. విల్లీ పుష్పాలను గురించి హాస్యపూరితమైన పాటపాడుతూ లేశాం.

"మీకు ఎలా నిద్ర పట్టింది?" అని డాక్టరడిగాడు.

"మీరు మాకు చెప్పినట్లుగానే నిద్ర పట్టింది" అన్నాను.

మేము, మామూలు వ్యాయామ ప్రక్రియలు గావించుకున్నాం. మేం స్నానం చేశాం, మేం ట్యూబుల్లో ఉదయం ఫలహారం తిన్నాం; మాంసం గుజ్జు, జాం, కాఫీ తీసుకున్నాం. ఆ తర్వాత వైద్యపరీక్ష జరిగింది. మా శరీర అవయవాలేవిధంగా పని చేస్తున్నాయో పరీక్ష జరిగింది. ప్రతి అవయవమూ మామూలుగానే పనిచేశాయి. ఆవిధంగానే వైద్య పరిశీలనా నివేదిక తయారైంది. నేను అంతరిక్ష దుస్తులు ధరించే సమయం ఆసన్నమైంది. నేను వెచ్చగా మృదువుగా, లేత నీలి రంగు ఫ్లయింగ్ ఎగిరేదుస్తులు వేసుకున్నాను. ఆ తరువాత నా కామ్రేడ్లు, రక్షణ కొరకై నాకు నారింజరంగు దుస్తులు తొడిగారు. నౌకలోనున్న కేబిన్ (చోదకుడు కూర్చునే గది) కక్ష్యలో ప్రవేశించినతర్వాత, గాలి చొరబడనంత బిగువుగా ఉండనక్కర్లేనప్పుడు, నేను పనిచేయడానికి ఆ దుస్తులవలన వీలుంటుంది. అంతరిక్షయాన దుస్తులయందుగల సాధనాలూ, పరికరాలూ పరీక్షింపబడ్డాయి. ఈ కార్యక్రమం చాలాసేపు పట్టింది. వార్తలను వినడానికీ, వార్తలను పంపడానికి వీలుండే టోపీని నా తలకు తగిలించుకున్నతర్వాత దానిపైన 'యు. యస్. యస్ ఆర్' అన్న అక్షరాలు గల్గిన టోపీని ధరించాను.

నన్ను ప్రయాణానికి సన్నద్ధం చేస్తూ, యీ దుస్తులను తొడిగింది నికోలాయ్ కాన్‌స్టాంటినోవిచ్. ఆయన గౌరవనీయుడైన పారాచూటిస్టు (గాలి గుమ్మటాల ద్వారా భూమిపై దిగువాడు.) ఆయనే మాకు కష్టభూయిష్ట పారాచూట్ జంపులను నేర్పాడు. ఆయన్న సలహా చాలా విలువైనది. ఎందుకల్లనగా ఆయన విమానాల్లో కూర్చున్న సీటుతోపాటు బయటకు దూకాడు. అట్టి సీటునే అంతరిక్షనౌకలోకూడా ఏర్పాటుచేశారు. ఈ నౌకలోకూడా ప్రత్యేక పారాచూట్ యంత్రం ఏర్పాటు చేయబడింది ఈ ఏర్పాటు చాలా అవసరం. దానికి కారణం యీ మొదటి అంతరిక్షయాన కార్యక్రమం ప్రకారం అనువుగాని ప్రదేశంలో అంతరిక్ష నౌక దిగినట్లయితే, యాత్రికునకు ఎక్కువ రక్షణ అవసరం, అందుకుగాను, ఒక పద్ధతి ఏర్పాటు చేయబడింది. ఆ పద్ధతివలన తక్కువ ఎత్తులో నౌకనుండి యాత్రికుడు బయటకు దూకినపుడు, ఆ సీటునుండి ఆ యాత్రికుడు వేరైపోయినపుడు అతడు పారాచూట్‌తో దిగుతాడు. నౌక మామూలుగా భూమిమీదకు దిగుతుంది. (సశేషం)

చిన్నారిలోకం

పిల్లల కథ

తల్లి ప్రేమ

మూలం: శ్రీ నారాయణ్ నటరాజన్

అనువాదం: శ్రీ వి. సుబ్బయ్య.

ఐదు సంవత్సరాలక్రితం మేము మా స్వగ్రామంలో నివసిస్తున్నాం. మా యింటికి దగ్గర్లో యిరుగు పొరుగు వారిలో నాకన్న పెద్దవాడైన కిట్టూ అనే అబ్బాయి వుండేవాడు. మేమిద్దరం చాల సన్నిహిత మిత్రులము అతను ఎప్పుడూ ఆడుకోవటానికి మా యింటికి వచ్చేవాడు. కొన్ని సమయాల్లో మేముఆడుకోవాలనుకొని కూడా, మా ఆవరణలోవున్న చింత చెట్టు నీడన కూర్చునే వాళ్ళం. అలాంటి సమయాల్లో కిట్టూ, తన సాహసకృత్యాలను గురించి చెప్పేవాడు. తాను మామిడికాయలను రాళ్ళతో పడగొట్టుకొని, ఎంత యిరుకు ప్రదేశాల్లోనైనా తోటమాలికి తెలియకుండా ఎలా తప్పించుకొనేది: గ్రామంలో పుత్తనాలు పండేవానిమీద తన కుక్కను ఎట్లా వుసిగొల్పేది; పాతకాల గేటువద్ద చేరువగాచూపు లమ్ముకొనే ఆమెకు తట్టెట్లా మోసం చేసేది మొదలైనవన్నీ చెప్పేవాడు.

ఒక రోజు వుదయం మా అమ్మ 'రోజా మా చిన్న పాప వెండిగిన్నె యింట్లో లేనట్లు తెలుసుకుంది. ఎంత వెతికినా ఆమె కనుక్కోలేకపోయింది. మేముకూడా యింట్లో ప్రతిచోటా వెతికినా గిన్నె మాత్రం కనబడలేదు. ఇది నన్నుకూడా కొంత కలవరపర్చింది. ప్రతిరోజు యథాప్రకారం ప్రాతఃకాలమే గోళీలాట ఆడుకోవటానికి వస్తూవున్న నా మిత్రుడు కిట్టూ రాకపోవటంవల్ల అతనేదీని వుండవచ్చునని నేను కొంత అనుమానించాను.

"ఎవరు తీసుకుపోగలరు గిన్నెను ?" అని మా అమ్మ చిరాకుగా అడిగింది.

"నీవు మనిషివా ! వస్తువుల జాగ్రత్తగావుంచే విషయమే తెలియదు నీకు, అది నిన్న వున్నట్లు నీకు తెలుసా ?" అని కోపంతో గద్దించాడు మా నాన్న.

"ఎందుకని, గతరాత్రి పాప అన్నం తినేప్పుడు నారాయణా, కిట్టూ పాపకు దగ్గర్లోనే ఆడుకొంటూ వున్నారు, కావాలంటే వాళ్ళనడుగు" అన్నది మా అమ్మ.

"అమ్మా, ఒకవేళ కిట్టూయే. .." అని నేను ప్రారంభించేసరికి, మధ్యలోనే ఆమె అందుకొని "పేదవాడైన కిట్టూ మీదనిందవేయటానికెట్లా సాహసించగలవు ? అదీకాక అతను నీ మిత్రుడు కూడా !" అన్నది. ఈ ఎదురుదెబ్బతో ఎటుచూచినా కిట్టూ యింత నీచానికి పాల్పడతాడని నేనూహించలేకపోయాను.

"అలాంటప్పుడు ఎవరు తీసుకెళ్లారో ఆలోచించు" అన్నాడు మానాన్న కోపంతో.

ఈ వాగ్వాదంలో నేను ధైర్యంచేసి "నీవు చూడు అమ్మా, కిట్టూ వాళ్ళమ్మ దగ్గరనుంచి పలుమార్లు డబ్బులు దొంగిలించినట్లు తనే నాకు చెప్పాడు. కాబట్టి ఈ గిన్నెకూడా ."

"చాలు ! చాలు ! వృథాగా దీనిని గురించిమాట్లాడుకొంటూ కాలయాపన చేయటం మంచిదికాదు. తక్షణమే వాళ్లింటికెళ్ళి కిట్టూను తీసుకురా" అని ఆజ్ఞాపించాడు నన్ను మా నాన్న.

"కానీ అది మంచిదికాదు, మీకు తెలియందా !" అని ప్రారంభించింది అమ్మ.

"నాకు వదిలేసెయ్యి, నేను చూసుకుంటాను దాన్ని" అని నిష్కర్షగా అన్నాడు నాన్న. నేను వీధిలోకి వచ్చేశాను.

నేను అంగలేసుకొంటూ వీధిలోకి రాగానే, అదృష్టవశాత్తు, కిట్టూ వాళ్ళమ్మకు కిరోసిన్‌ను తెచ్చిపెట్టటానికి ఒక ఖాళీ సీసాతో అంగడికి వెళుతూవున్నట్లు వీధిమలుపులోచూచి, అతన్ని మా ఇంటికి రమ్మని పిలిచాను. కాని అతను చాల పని ఒత్తిడిలో వున్నానని, కొంతసేపయిన తర్వాత వస్తానని చెప్పాడు. అయితే, ఇంతలో నా వెనకాలనే మా నాన్న "ఏయ్ కిట్టూ ! యిక్కడికిరా. లేకపోతే నిన్నేమిచేస్తానో చూడు" అని కేక పెట్టాడు. మాట ప్రకారం నేను గనుక అతన్ని మా యింటికి బలవంతంగా లాక్కురాకపోతే కిట్టూ భయపడి పరుగెత్తి పోయివుండేవాడు.

"మా పాప వెండిగిన్నె చూచావా కిట్టూ ? మేము ఎంత వెతికినా కనుక్కోలేకపోయాము" అన్నది మా అమ్మ

"అబద్ధపుమాటలు, నిరర్థకభాషణము వదలి అసలు విషయానికిరా. గిన్నె ఎక్కడుంది? చెప్పు తీసుకురా దాన్ని ! లేదా త్వరగా ! లేకపోతే పోలీసుల్ని పిలుస్తాను. వాడు నిన్ను కొట్టి, జైల్లో పెడతారని తెలియదేమో?" అని మా నాన్న బెదిరించాడు.

మొదట్లో గిన్నె విషయం నాకేమీ తెలియదన్నాడు కిట్టూ. కాని తర్వాత మా నాన్న బెదిరింపులతో, చివరకు తనకు తానే దొంగననిఒప్పుకున్నాడు. అతను మౌనంతో తలవంచుకున్నాడు అక్కడక్కడే గిట్టుగేచి, నొక్కుబడి వున్న గిన్నె మాకు తెచ్చియిచ్చాడు. అతను యీ గిన్నెను అమ్మి, ఆ ప్రాంతంలో వున్న మిఠాయి అంగళ్ళలో తనకున్న అనేక చిన్న అప్పులను తీర్చివేసి, మిగిలినడబ్బుతో చక్కగా కాలం గడపాలని నిశ్చయించుకుంది నిజమేనని ఒప్పుకున్నాడు.

మా నాన్న చాల కోపంతో, యీ విషయాన్ని పోలీసులకు తెలియజేయాలన్నాడు. కాని మా అమ్మ పట్టినపట్టు వదలకుండా కిట్టూ అమ్మకు తెలియపరుస్తాను, యింతటితో దీన్ని వదలివేయమన్నది.

"నీకు తెలియదు ! తప్పుచేసినవాణ్ణి వెనకేసుకు రావటం తప్పు. అది సమాజానికే చేటుచేస్తుంది. వీనికి ఒక గుణపాఠం అవసరం" అన్నాడు మా నాన్న అమ్మతో.

"అవును దానికి నే నంగీకరిస్తాను. కాని అతని తల్లి భావాలెలా వుంటాయో మీ రూహించలేకపోతున్నారు. నేను, మీరు మన నారాయణ్ నుప్రేమించినట్లుగానే, ఆమెకూడ తన కొడుకుని ప్రేమిస్తోంది. మీరేమీ అనుకోవద్దండి. తన కుమారుడు దొంగని తెలిస్తే, ఆమె తన శిక్షపుతుంది. దాన్ని గురించి మనందరికి కళ్లారా తెలుసు కదా! అతన్ని పోలీసుకు పట్టిస్తే, అప్పుడతను దొంగని ప్రపంచమంతా చాటితే, తద్వారా ఆ పేద యిల్లాలికి దుఃఖం కలిగించాలనుకుంటున్నారా? ఆ పేదతల్లి దుఃఖంతో విలపించదా ?" అని మా అమ్మ సమాధానం చెప్పింది.

కిట్టూ కళ్ళ నుంచి అశ్రుధార ప్రవహించింది. కూర్చున్న స్థలాన్నుంచి మా నాన్న లేచి "నీవు చెప్పేదంతా సరి నిజమే. కాని నీవుమాడు. ఈ అబ్బాయికి ఒకగుణపాఠం నేర్పవలసిన అవసరముందో లేదో" అని మళ్ళీ ప్రారంభించాడు.

"దానిని అతని తల్లికి వదలేయండి ఆమె పుత్రుని ఆమె ప్రేమిస్తుంది. ఆమే తగినచర్య తీసుకొని సన్మార్గంలో పెడుతుంది. తను దుర్మార్గుడయినందువల్ల, తన తల్లికి ఎంత దుఃఖము, ఎంత భారము కలిగించాడో, కిట్టూ తెలుసుకొన్నప్పుడు, తనకుతానే సన్మార్గుడౌతాడు. కిట్టూఅంతేనా ?" అన్నది మా అమ్మ.

కిట్టూ పసిపిల్లవానిలా వెక్కి వెక్కి యేడ్చాడు. ఈ చిన్న విషయానికే, నేను నా తల్లి వైపు చూడగానే నాలో పూసిరి కప్పుకోలేనంతగా బాధ కలిగింది.

"నారాయణే దొంగైతే ఒక సారి క్షమించేవారుకదా? మన నారాయణ మనకు ఎలాంటివాడో అలాగే కిట్టూకూడా తన తల్లికి అలాంటివాడే గదా ! అతనిబాగోగులు అతని తల్లి చూసుకొంటుంది" అని గట్టిగావాదించి మా అమ్మ కిట్టూను అతని తల్లికి అప్పగించింది.

రెండురోజులతర్వాత నేను పాఠశాలనుంచి వస్తూవున్నప్పుడు, "రావు సాహెబ్ సుందరరామ్" యొక్క తోటలో గోడపైనున్న కొమ్మలనిండ పచ్చి మామిడికాయలు వ్రేలాడుతూ ఉండటం నాదృష్టికోపడి నా నోరూరింది. ఆ మధురమైన పండ్లను అందుకోవడానికి నేనుగోడపైకెక్కాను. కాని సరిగా అదే సమయానికి కిట్టూ-గిన్నె కథ నాకు గుర్తుకొచ్చింది. అది నా కళ్లు తెరపించి, నామనసును విరమింప చేసింది. ఒక్కసారిగా నేను క్రిందికి దుమికి, యిక భవిష్యత్తులో ఎప్పుడూ ఇలాంటి దుష్టకార్యాలకు తలపడకూడదని నిశ్చయించుకొని యింటికి వెళ్ళాను.

ఈ రోజుకు కూడా నేను కొంచెం చెడుపనిగాని, దుష్టకార్యంగాని చేయబోయినప్పుడు మా అమ్మ ప్రత్యక్షంగా కనిపిస్తుంది.

('శంకర్సువీక్లీ' వారు యేర్పాటుచేసిన బాలబాలికల కథలపోటీలో బహుమతి పొందినకథ — 'శంకర్సువీక్లీ' ప్రత్యేకసంచికనుండి.)

స్వీకారం

వాల్ పోస్టర్ నవ్వింది
(కీర్తిప్రియ కథలు)
రచన: కీర్తిప్రియ. పుటల సంఖ్య 108.
వెల: రూపాయిన్నర
ప్రతులకు:
బుక్ సెంటర్, విశాఖపట్నం - 1.

సుధ (కావ్యం)
రచన: చలం. పుటలు 108.
వెల: రెండురూపాయలు.
ముద్రణ: సరస్వతీ ప్రింటింగ్ వర్క్సు. విశాఖపట్నం - 1.

ఏజెంట్లు కావలెను
ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. మంచి కమీషను. వివరాలకువ్రాయండి.
Ajanta Art Calendar Mfg, Co,
P B. 255, Madras-1

ఇంకుయొక్క ప్రవాహము ఆలోచనలకు సహాయము!
కృష్ణవేణి ఇంకు
అన్ని రకముల పెన్నులనుండి హాయిగా ప్రవహించుననే పేరొందినది.
నాణ్యతను నిరూపించెడు ISI మార్కుతో అమ్మబడుచున్నది

ప్రసాద్ గోప్ & ప్రభ పెన్సు
ప్రసాద్ పెన్ వర్క్సు, సీతానగరం తెనాలి

నెర్విటాల్
నరముల బలహీనతకును, రక్తపోటుకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది. 8 ఔ. సీసా 5-75, పోస్టేజి రు 1-75
ఇండియన్ మెడిసన్‌హౌస్,
విజయవాడ - 2

శూలహారిణి



పరిమాణశూలలకు, లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము. పై వ్యాధి ఎన్ని సంవత్సరముల నుండి యున్ననూ, ఎంత సోడా వుప్పు సేవించియున్ననూ, ఏ వయస్సులో యున్ననూ ఆపరేషన్ కన్నను బాగుచేయబడును.
15 రోజుల మందు ఖరీదు రు 20/- ముందుగా రు 5/-అడ్వాన్సుపంపవలెను.
అనుభవ వైద్యశాల
బ్రాంచి. 77/ గోవిందప్ప నాయక్ వీధి, మద్రాసు-1
స్టాకిస్టు: జ్యోతి మెడికల్ హాల్, గవర్నరుపేట. విజయవాడ-2.
గుడివాడ హనుమంతరావు, తెనాలి.
పద్మనాభ మెడికల్ స్టోర్సు - గుంటూరు.



వచ్చే యేడాదిలో భారతీయ ఫిలిం స్వర్ణోత్సవాలు

1962 లో భారత ఫిలిం చిత్రాలకు యాభైయేండ్లు నిండుతాయి. అందువలన వచ్చే సంవత్సరం భారత ఫిలిం ఫెడరేషన్ ఆధ్వర్యాన తగు విధంగా భారత ఫిలింలకు స్వర్ణోత్సవాలను జరపాలని ఉద్దేశించుతున్నారు.

1939 వ సంవత్సరంలో భారతీయ ఫిలింలకు రజతోత్సవాలు జరిగాయి. అప్పుడు ఫిలింపరిశ్రమలో ప్రధానసంస్థగావున్న మోషన్ పిక్చర్ సొసైటీవారు రజతోత్సవాలను జరపడంలో నాయకత్వంవహించి పనిచేశారు. ఆనాడు ఉత్సవాలు ఏడురోజులపాటు జరిగాయి. బొంబాయిలోని బ్రిటిషు గవర్నరు ఉత్సవాలను ప్రారంభించారు. దేశం అంతటనుండీ పరిశ్రమకు చెందిన నాయకులువచ్చి ఆ ఉత్సవాల్లోపాల్గొన్నారు.

ఆనాడు సులోచన, మాధురి, గోహార్ పదితాదేవి, నళిని తార్ఖాడ్ ప్రధాన ఫిలింతారలుగా వుండేవారు. వారంతా ఇప్పుడు తెరమరుగున పడిపోయారు. ఐతే అప్పటి వారిలో ఇప్పటికీ ఇద్దరు- శోభనాసమర్థ్, దుర్గాఖోటే రంగంలో వున్నారు.

భారత ఫిలిం స్వర్ణోత్సవాలను పెద్ద ఎత్తున జరపాలని ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోషియేషన్ వారు భావించుతున్నారు.

ఢిల్లీలో అంతర్జాతీయ ఫిలిం ఉత్సవాలు

అక్టోబరు 27 నుండి నవంబరు 2 వరకూ ఢిల్లీలో జరగబోయే భారత అంతర్జాతీయ ఫిలిం ఉత్సవాల్లో 36 దేశాల వరకు పాల్గొనడానికి ఇప్పటివరకూ తమ సమ్మతిని తెలియజేశాయి.

ఫిలిం పరిశ్రమవారికి అనుకూలంగా వుండేందుకుగాను కలకత్తా, మద్రాసు, బొంబాయిలలో జరిగే ఉత్సవాల తేదీలను మార్చడానికి ప్రభుత్వం నిశ్చయించింది. కలకత్తాలో నవంబరు 3-9 వరకూ, మద్రాసులో నవంబరు 7-13 వరకూ, బొంబాయిలో నవంబరు 10 నుండి 16 వరకూ యిప్పుడు ఉత్సవాలు జరుగుతాయి.

ఫిలిం ఉత్సవాలను ఏర్పాటు చేస్తున్న కేంద్ర కమిటీకి అధ్యక్షునిగా సమాచారశాఖా మంత్రి డాక్టర్ కేస్కర్ వున్నారు. సభ్యులుగా ఆర్. ఆర్. దివాకర్, డాక్టర్ పి. వి. రాజమన్నార్, మామా వారేర్కర్, సర్దార్ ఉజ్జ్వలసింగ్, కృష్ణకృపలానీ, శ్రీమతి రాణు ముఖర్జీ, శ్రీమతి దేవికారాణి రోరిక్, శ్రీమతి అమ్ము స్వామినాథన్, శ్రీమతి రాజన్ నెహ్రూ వున్నారు.

భగత్‌సింగ్ పాత్ర:శివాజీ గణేశన్ అభిలాష

విప్లవవీరుడు భగత్‌సింగ్ పాత్రను హిందీ చిత్రంలో నటించాలని అభిలాష తనకు గలదని ప్రఖ్యాత తమిళ సినిమానటుడు శివాజీగణేశన్ వెలిబుచ్చారు.

శివాజీగణేశన్ గత వారంలో బొంబాయిని సందర్శించినప్పుడు ఫిలిం పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఈ విషయాన్ని చెప్పారు. భగత్ సింగ్ అంటే తనకెంతో యిష్టమనీ, ఆయన జీవితాన్ని ఫిలింగా చిత్రించి, ఆ పాత్రను తానే నటించాలనే అభిలాష వుంటున్నదని చెప్పారు.

హరీన్ చట్టో ప్రధాన నటుడుగా చిత్రం

ఈ యేడాది రాష్ట్రపతి స్వర్ణ పతకాన్ని పొందిన 'అనూరాధ' చిత్రానికి దర్శకత్వం వహించిన హృషీకేశ ముఖర్జీ త్వరలోనే తన నూతన చిత్రాన్ని నిర్మించబోతున్నారు. ఈ చిత్రంలో ప్రఖ్యాత కవి, గాయకుడూ అయిన హారీంద్రనాథ ఛటోపాధ్యాయ ప్రధాన నటుడుగా వుంటారు. చిత్రంలో ప్రధానపాత్రకూడా ఆయనదే వుంటుంది.

హేమంతకుమార్ ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూర్చుతారు.

ఒక కవి జీవితాన్ని ఇతివృత్తంగా ఈ చిత్రంలో తీసుకుంటామని దర్శక-నిర్మాత హృషీకేశముఖర్జీ తెలియజేశారు. కవి పాత్రను హారీంద్రనాథ చటోపాధ్యాయ నటిస్తారు.

ఈ చిత్రంలో నటించేవారిలో హెచ్చుమంది యింతకుముందు సినిమాల్లో నటించినవారై వుండరని శ్రీ ముఖర్జీ చెప్పారు

హిందీ 'ఇల్లరికం' విజయపరంపర

ప్రసాద్ ప్రొడక్షన్స్‌వారు హిందీలో తీసిన 'ఇల్లరికం' (ససురాల్) ఆర్థికంగా గొప్ప విజయాన్ని సాధించుతున్నదని వార్తలు తెలుపుతున్నాయి.

శ్రీ తాతినేని ప్రకాశరావు దర్శకత్వాన తయారైన ఈ చిత్రం ఇప్పుడు భారతదేశం మొత్తంమీద వంద కేంద్రాల్లో ప్రదర్శించబడుతున్నది. యాభై కేంద్రాల్లో వందరోజులు నడిచింది. నాలుకేంద్రాల్లో రజతోత్సవం చేసుకోగలదని అంటున్నారు. ఈ చిత్రంలో బి. సరోజాదేవి, రాజేంద్రకుమార్‌లు నటించారు.

కె. పి. యస్. మీనన్‌తో ఫిలిం రచయితల గోష్ఠి

దాదాపు తొమ్మిది సంవత్సరాలపాటు సోవియట్ యూనియన్‌లో భారత రాయబారిగా వుండి ఇటీవలనే పదవీ విరమణచేసిన శ్రీ కె. పి. యస్. మీనన్ గౌరవార్థం బొంబాయిలో గత శనివారంనాడు ప్రసిద్ధ పాత్రికేయుడు, ఫిలిం నిర్మాత అయిన శ్రీ కె.ఎ. అబ్బాస్ ఒక విందును ఏర్పాటు చేశారు.

ఈ విందుకు ప్రఖ్యాత భారతీయ ఫిలిం రచయితలైన రాజేంద్రసింగ్ బేడి, ఇందర్ రాజ్ ఆనంద్, సర్దార్ జాఫ్రీ, నటుడు బలరాజ్ సహానీ మొదలుగాగల వారు హాజరయ్యారు. ఈ సందర్భంలో వారు శ్రీ మీనన్‌తో అనేక విషయాలను గురించి ముచ్చటించారు.

కవితా చిత్రవారి "వాగ్దానం"లో నాగేశ్వరరావు, కృష్ణకుమారి

"దున్నేవారిదే భూమి"

ఛత్రపతి ప్రొడక్షన్స్‌వారు (తమిళ) "దున్నేవారిదే భూమి" అనే సాంఘిక చిత్రాన్ని తీయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఈ చిత్రానికి కథను శ్రీ కె. కె. రత్నం వ్రాస్తున్నారు. దర్శకత్వం శ్రీ టి. రామారావుగారు నిర్వహిస్తారు. సంగీతాన్ని శ్రీ టి. ఎ. స్వామి సమర్పిస్తారు.

ఈ చిత్రనిర్మాత. శ్రీ కె. వాచ. రావునాయుడు.

"ఏడుకొండలస్వామి"

యస్. కళ్యాణరావు అండ్ కో వారు "ఏడుకొండలస్వామి మాహాత్మ్యం" అనే డాక్యుమెంటరీ చిత్రాన్ని తీయడానికి సంకల్పించారు

ఈ చిత్రానికి తిరుపతి దేవస్థానం ఆవరణలో దేవస్థానం కార్యనిర్వాహక అధికారి శ్రీ సి. అన్నారావుగారు సెప్టెంబరు 17వ తేదీ ఉదయం ప్రారంభోత్సవం జరుపబోతున్నారు.

స్వప్న మంజరి

అంజలీ పిక్చర్స్ వారు "స్వప్న మంజరి" అనే పేరుతో మరో తెలుగు చిత్రాన్ని తీయబోతున్నారు.

పి. ఎ. పి. వారి తదుపరిచిత్రం

"ఇల్లరికం", "భార్యాభర్తలు" లాంటి జయప్రదమైన చిత్రాలను తీసిన ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ (పి. ఎ. పి) వారు మరో సాంఘిక చిత్రాన్ని తీయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఈచిత్రానికి శ్రీ ప్రత్యగాత్మ దర్శకత్వం వహించుతారు ఈ చిత్రానికి అవసరమైన కథను శ్రీ ప్రత్యగాత్మ, అభ్యుదయ రచయిత శ్రీ కొండేపూడి లక్ష్మీనారాయణగార్లు రూపొందించుతున్నారు.

సంభాషణలను శ్రీ కొండేపూడి వ్రాస్తారు.

వారసత్వం

"మమకారం" అన్న పేరుతో శుభోదయా పిక్చర్స్‌వారు తీస్తున్న చిత్రానికి "వారసత్వం" అని పేరు మార్చినట్లు తెలుస్తున్నది.

ఇందులో అంజలీదేవి, రామారావు, రేలంగి, బాలసరస్వతి, గిరిజ మున్నగువారు నటిస్తున్నారు.

దీనికి శ్రీ తాపీ చాణక్య దర్శకత్వం వహిస్తున్నారు

హైదరాబాద్ మూవీస్‌వారి "పెళ్ళికాని పిల్లలు" చిత్రంలో పెళ్ళికాని ఆడ పిల్లలు

ఫిలిం పరిశ్రమ సంక్షోభానికి సెన్సార్‌షిప్ కారణంకాదు

— యస్. యస్. వాసన్ అభిప్రాయాలు

మన దేశంలోని పెద్ద పరిశ్రమల్లో కెల్లా రెండోదైన ఫిలిం పరిశ్రమను నేడు ఎదుర్కొంటున్న సంక్షోభానికి గల కారణాలనుగురించి పలువురు పలువిధాలుగా చెపుతున్నారు.

భారత ఫిలిం ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ ఫిలిం నిర్మాత, డిస్ట్రిబ్యూటరూ అయిన శ్రీ యస్. యస్. వాసన్ ఇటీవల బొంబాయిలో పత్రికా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా ముచ్చటిస్తూ సినీ పరిశ్రమలోని ఆర్థిక సంక్షోభానికి ప్రధానమైన మూడు కారణాలను పేర్కొన్నారు.

అందులో ఒకటి షెడ్యూల్డు బ్యాంకులు రుణాలిచ్చే విషయంలో నిబంధనలను కట్టుదిట్టం చేయడం. దీనితో నిర్మాతల చేతులూ, కాళ్ళూ చాలవరకు కట్టుబడిపోయాయి. ఇదేమంత ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదంటూ శ్రీ వాసన్ మనదేశంలోని ఫిలిం నిర్మాతల వాస్తవ పరిస్థితిని వివరించారు. నిర్మాతలకు స్వంతంగా పెట్టుబడి లేకుండా చిత్రనిర్మాణంకోసం బ్యాంకులమీద, వడ్డీవ్యాపారస్థులపైనా, డిస్ట్రిబ్యూటర్లపైనా ఆధారపడటం మామూలైంది.

దీనితోడు రెండో ప్రధానమైన కారణం ఉత్పత్తి ఖర్చులు పెచ్చు పెరిగిపోవడం. పరిశ్రమ యింతటి సంక్షోభాన్ని ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ ఖర్చులను ఏమాత్రం తగ్గించుకోలేకపోతున్నారు.

ఎక్సైజు సుంకాన్ని విధించడాన్ని కూడా ఒక ప్రధానమైన కారణంగా శ్రీ వాసన్ పేర్కొన్నారు

నేటి పరిశ్రమలోని సంక్షోభానికి సెన్సార్‌షిప్ ప్రధానమైన కారణమని చెపుతున్న వారితో తాను ఏకీభవించలేనని ఆయన ఖచ్చితంగా చెప్పారు.

గగారిన్ రాక

బొంబాయిలో సన్నాహాలు

సోవియట్ ప్రథమ రోదసీయాత్రికుడు మేజర్ గగారిన్ భారతదేశానికి వచ్చినప్పుడు ఆయనకు ఘనమైన స్వాగతం యివ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఆయన బొంబాయికి వచ్చినప్పుడు భారత - సోవియట్ సాంస్కృతిక సంఘంవారు ఒక సంస్కృతీ ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నారు ఆ ప్రదర్శన సందర్భంలో కుమారి వైజయంతిమాల నాట్యం చేయబోతున్నది.

ఇసీకానామ్ దునియాహై

జె బి ప్రొడక్షన్స్‌వారు శ్రీ శక్తి సామంత దర్శకత్వాన "ఇసీకానామ్ దునియాహై" అనే హిందీ చిత్రాన్ని తీస్తున్నారు. అశోక్‌కుమార్, మహమూద్, కె. యన్. సింగ్, శ్యామా, హెలెన్, నాజిర్ హుస్సేన్ నటిస్తున్న ఈ చిత్రానికి రవి సంగీతాన్ని సమకూర్చుతున్నారు. చిత్ర నిర్మాణం పూర్తి అయింది. త్వరలోనే విడుదల కాబోతున్నది.

సౌతేలా భాయ్

'సౌతేలాభాయ్' అనే చిత్రాన్ని ఆలోక్‌భారతివారు శరత్ వ్రాసిన "వైకుంఠుని వీలునామా" ఆధారంగా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ నిర్మిస్తున్న తొలిచిత్రమిదే దర్శకుడు మహేశ్ కౌల్. దీపావళి నాటికి విడుదల కావచ్చు గురుదత్, ప్రణోతి, బిపిన్ గుప్త, రత్న (బాలతార), మున్నగు వారు నటిస్తున్నారు. దర్శకత్వం అనిల్ బిస్వాస్, పాటలు: శైలేంద్ర.

"పెళ్ళికాని పిల్లలు"

జూలై 28 తేదీన హైదరాబాదు సారథీస్టూడియోలో ప్రారంభింపబడిన హైదరాబాదు మూవీస్‌వారి ద్వితీయ చిత్రం "పెళ్ళికాని పిల్లలు" ఈనెలలో పూర్తి అవుతుందని తెలుస్తోంది. నిర్మాత శ్రీ గంగాధరరావు ఈచిత్రాన్ని దసరాకు విడుదలచేసే ప్రయత్నంలో వున్నారని కూడా తెలుస్తోంది.

దర్శకత్వం : పి. యస్. రావు.

తారాగణం : జగ్గయ్య, జమున, రమణారెడ్డి, సూర్యకాంతం, గుమ్మడి (గెస్టు), హేమలత, కాంతారావు, చలం, హరనాథ్, పద్మనాభం, రామకృష్ణ, చదలవాడ కుటుంబరావు, రాజశ్రీ, సూర్యకళ, పార్వతి, కృష్ణవేణి, [illegible]. మాస్టర్‌గా పేరున్నికగన్న వేణు మాధవ్ కూడా ఒక మంచి వేషంతో ఈ చిత్రంలో కనపడతారు.

ఆరుద్ర మాటలు, పాటలతో, మాస్టర్ వేణు సంగీతంలో ఆరుజంటల పెళ్ళి ప్రయత్నాలు ఇతివృత్తంగా ఈ చిత్రం సరిక్రొత్త పోకడలతో వినోదకరంగా వుంటుందని తెలుస్తోంది.

రామకృష్ణ ప్రొడక్షన్‌వారి "టాక్సీరాముడు"లో యన్.టి. రామారావు, రేలంగి

చిత్ర సమీక్ష

కన్యకా పరమేశ్వరి మాహాత్మ్యం

'కన్యకా పరమేశ్వరీ మాహాత్మ్యం' అంటే వాసవీ కన్యకా చరిత్ర అనుకోవలసిందే. కాని చిత్రంలోని కథ అది కాదు ప్రమాదంలో చిక్కుకున్న భర్తను కాపాడే నిమిత్తం తన యిష్టదేవత కన్యకాదేవి విగ్రహం కన్నులలో వున్న రెండు రత్నాలను పూడబెరకగా, దానికి ఫలితమా అన్నట్లు భర్త కన్నులు పోగా, తిరిగి దేవి రత్నాలను కన్నులలో పొదిగి భర్త కన్నులను ఆమెచే పొందగల్గిన పతివ్రత చరిత్ర జూపిటర్ పిక్చర్సువారి (డబ్బింగ్) "కన్యకా పరమేశ్వరీ మహాత్మ్యం"

ఉగ్రపురిలో నగలవ్యాపారి మహేశ్వరయ్య ఏకైక పుత్రిక లక్ష్మి (పద్మిని) అతని మేనల్లుడు విక్రముడు (నంబియార్) కపాలపురి సేనాధిపతి. ఆ రాజు చెల్లెలు రాజవదన (ఎం. ఎన్. రాజం) ఇద్దరు [illegible] రత్నవ్యాపారానికి [illegible]

ఉగ్రపురిలోని కన్యకాదేవి విగ్రహం కన్నుల్లో రెండు అసాధారణమైన రత్నాలున్నవన్న సంగతి, తెలిసి వాటిని తెమ్మని రాజవదన విక్రమునికి కోరుతుంది. రాజ్యమోహంతోను, రాజవదన మోహంలోను చిక్కుకున్న విక్రముడు ఆ రత్నాలను స్త్రీ ధనంగా యిస్తే లక్ష్మినిచేసుకుంటానని మహేశ్వరయ్యవద్ద ఎత్తువేశాడు. కాని అది లక్ష్మి [illegible].

లక్ష్మికి, ధైర్యశాలైన మనోహర్ (శివాజీగణేశన్)కి వివాహం జరుగుతుంది. ఈ సంసారాన్ని నాశనం చేయాలని రాజవదన, విక్రముడు మోహిని (టి. ఆర్. రాజకుమారి)ని పంపారు ఆమె మోహంలో చిక్కిన మనోహర్ తండ్రి, మామల ఆస్తులన్నీ మోహినికి అప్పగించి ఆమెకు బానిసగా వుండసాగాడు

ఈ బానిసత్వాన్ని తప్పించేందుకు లక్ష్మి ఎన్నో త్యాగాలను చేసింది. రాజవదన, విక్రముడు కుట్రతో మనోహర్ పైన రాజహత్యా నేరంమోపి అతనికి ఉరిశిక్ష వేయ తయారయ్యారు. అతను మోహిస్తే విడుదల చేయిస్తానన్న రాజవదనను పశ్చాత్తాపుడైన మనోహర్ నిరాకరించగా ఆమె అతని కన్నులను పొడిపించింది. రత్నాలను తీసుకొస్తే భర్త విడుదలవుతాడన్న రాజవదన మాటనమ్మి లక్ష్మి వాటిని తెచ్చింది. తీరా తీసుకురాగా భర్త ఉరికంబం ఎక్కేస్థితిలో వున్నాడు. రాజ్యాపహరణకు రాజవదన, విక్రముడు చేసిన కుట్రలు, అఘాయిత్యాలు బయటపడిపోగా, [illegible] ఇక లక్ష్మికి మిగిలిందల్లా దైవసాక్షి, ఒక్కటే రత్నాల [illegible] ప్రమాణం చేయవలసివుంటుంది. రాజవదన వాటిని తనకీగాకే రాజధర్మానికి నిప్పంటుకొని ఆమె, ఆమె ప్రియుడు విక్రముడు కాలిపోయారు. తిరిగి ఆ రత్నాలను దేవి విగ్రహానికి పొదిగి ఆమె కటాక్షంతో భర్త కన్నులను పొందింది.

నాయికగా పద్మిని నటన బాగుంది. తక్కినవారూ ఫరవాలేదు.

దర్శకుడు : ఎ. ఎస్. ఎ. రామస్వామి, నిర్మాత: టి. కె. ఎం. సోమసుందరం, మాటలు-పాటలు: అనిసెట్టి.

ఆంధ్రలో 'ససురాల్' విడుదల

బొంబాయి, కలకత్తా, హైదరాబాద్, తదితరహిందీ రాష్ట్రములలో యీనెల 29 వ తేదీనుండి రజతోత్సవములు జరుపుకుంటున్న, శ్రీ తాతినేని ప్రకాశరావుగారి దర్శకత్వంలో, ప్రసాద్ ప్రొడక్షన్స్‌వారు నిర్మించిన "ససురాల్"(హిందీ) ఆంధ్ర కోస్తా రాయలసీమలోను అన్ని ముఖ్య కేంద్రములలో పూర్ణా పిక్చర్స్‌వారు అతిత్వరలో విడుదల చేయుచున్నారు.

* * *

రూపక్ మూవీస్ (మద్రాస్) అనే క్రొత్త సంస్థ నూతన నేపథ్యగాయకులను కూడా పరిచయంచేసి, అతిత్వరలో సర్వహంగులతో 'జగదేకసుందరి'ని విడుదల చేయుటకు సర్వసన్నాహాలు చేయుచున్నారు.

దక్షిణ భారతంలో డబ్బింగ్ చిత్రాలు

1961 సంవత్సరం మొదటి ఆరు మాసాల్లో మా దక్షిణ భారతంలో ఫిలిం చిత్రాల నిర్మాణం తగ్గినప్పటికీ డబ్బింగ్ చిత్రాల సంఖ్య ముఖ్యంగా తెలుగులో హెచ్చింది

1961 జూన్ 30 వ తేదీతోముగిసే ఆరుమాసాల్లోనూ చిత్ర నిర్మాణాన్ని గురించి దక్షిణభారత ఫిలిం ఛాంబర్ పత్రిక ప్రకటించినదానినిబట్టి ఈ క్రింది వివరాలు తెలియవస్తున్నాయి.

ఈ ఆరు మాసాల్లోనూ మొత్తం 57 చిత్రాలు సెన్సారుకాబడ్డాయి. ఇదే కాలానికి1960లో64చిత్రాలు సెన్సార్ చేయబడినాయి సెన్సార్ కాబడిన 57 చిత్రాల్లోనూ తమిళం 18, తెలుగు24, కన్నడం 8, మళయాళం 4, హిందీ 3 చిత్రాలున్నాయి. గత సంవత్సరంలో యిదే ఆరుమాసాల్లోనూ తమిళంలో 29, తెలుగులో 24, కన్నడంలో 4, మళయాళంలో 2, హిందీ లో 5 చిత్రాలు సెన్సార్ చేయబడి బయటకు వచ్చాయి.

1961 సంవత్సరం మొదటి ఆరు మాసాల్లోనూ బయటపడ్డ 57 చిత్రాల్లోనూ 22 డబ్బింగ్ చిత్రాలు డబ్బింగ్ చిత్రాల్లో తమిళం 7, తెలుగు 12, కన్నడం 2, మళయాళం 1 వున్నాయి. క్రితం సంవత్సరంతో పోల్చిచూస్తే చిత్రనిర్మాణంలో 10 శాతం తగ్గిపోయింది.

అన్నపూర్ణా వారిచిత్రం

బెంగాలీ నవల "సాగరిక" ఆధారంగా అన్నపూర్ణావారు నిర్మిస్తున్న సాంఘికచిత్రం 10 రీళ్ళకుపైగా పూర్తి అయింది. ఇందులో సారూప్యమైన రెండు పాత్రలను నాగేశ్వరరావు నటిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇంకా యిందులో గుమ్మడి, రేలంగి, పద్మనాభం, రమణారెడ్డి, ఇ. వి. సరోజ, శారదా కుమారి, జి వరలక్ష్మి, సూర్యకాంతం మొదలగు వారు నటిస్తున్నారు. దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు, నిర్మాత: డి మధుసూదనరావు, సంభాషణలు డా. [illegible], పాటలు : శ్రీ శ్రీ, దాశరథి, ఆరుద్ర, కొసరాజు సంక్రాంతి పండుగకు విడుదల కావచ్చు

వాగ్దానం

శరత్ బాబు నవలకు ఆధారంచేసుకొని, కవితాచిత్రవారు నిర్మిస్తున్న సాంఘికచిత్రం "వాగ్దానం" విడుదలకు సిద్ధంగా వుంది. ఈ చిత్రంలో నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, చలం, పద్మనాభం, కృష్ణకుమారి, గిరిజ, సూర్యకాంతంగార్లు నటించారు. దర్శకుడు : ఆచార్య ఆత్రేయ, సంభాషణలుకూడ వీరే సమకూర్చారు. సంగీత దర్శకుడు : శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు, పాటలు: శ్రీ నార్ల చిరంజీవి, శ్రీ దాశరథి, శ్రీ శ్రీ. చిత్ర నిర్మాతలు : శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ డి. శ్రీరామమూర్తి.

* * *

శ్రీనాథ కృష్ణమూర్తి, [illegible] వీర ఘటోత్కచ మున్నగు చిత్రముల నిర్మించి, ప్రఖ్యాతి పొందిన నిర్మాత [illegible] తమ 'సంపూర్ణ రామాయణం' పూర్వ రంగులలో శ్రీ శ్రీ గారి మాటలు, పాటలతో [illegible] ఫిలిమ్స్ [illegible] తయారగుచున్నది. యీ చిత్రానికి సంగీతం వసంత్ దేశాయి, విజయభాస్కర్; దర్శకత్వం బాబూభాయ్ మిస్త్రీ. త్వరలో పూర్ణావారు విడుదల చేయుచున్నారు.

సభలు - సమావేశాలు

తెనాలి పట్టణ డ్రైవర్ల సర్వసభ్య సమావేశం 17-9-61 ఉదయము 8 గంటలకు జరుగుతుంది. సమావేశంలో రాష్ట్ర యూనియన్ కార్యదర్శి శ్రీ నెల్లూరి సుబ్బారావు, విజయవాడ సిటీ యూనియన్ కార్యదర్శి శ్రీ వెల్లపు శ్రీరాములు గార్లు పాల్గొంటారు.

◆ ◆ ◆

భట్టిప్రోలుఫిర్కా రాజకీయపాఠశాల ఈనెల 19, 20, 21 తేదీలలో గూడవల్లిలోను, 23, 24, 25 తేదీలలో పల్నాడు తాలూకా రాజకీయ పాఠశాల నడికూడెంలోను పార్టీ సభ్యులకు, సానుభూతి పరులకు జిల్లా కమ్యూనిస్టు సమితి ఏర్పాటు చేసింది. ఉపాధ్యాయులుగా, శ్రీయుతులు యల్. వి గంగాధరరావు, వేములపల్లి శ్రీకృష్ణ, కొరటాల సత్యనారాయణ, బెల్లంకొండ వీరయ్య, మాదాల నారాయణ స్వామిగారలు హాజరవుతారు.

◆ ◆ ◆

పశ్చిమ గోదావరిజిల్లా కల్లుగీత సంఘం సర్వసభ్యసమావేశం 19-9-61 తేదీ ఉదయం 11 గంటలకు వీరవాసరంలో జరుగుతుంది.

* * *

కంభం ప్రాంతీయ కమ్యూనిస్టు సమితి సమావేశం యీనెల 21వ తేదీన గిద్దలూరులోజరుగుతుంది. సభ్యులు 20న రాత్రికి గిద్దలూరుచేరుకోవలసివుంది.

* * *

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం తాలూకా, భీమవరం, వీరవాసరం ఫిర్కాల కమ్యూనిస్టు పార్టీ శాఖల సంయుక్త సమావేశం 21-9-61 న పగలు 12 గంటలకు భీమవరం పార్టీ ఆఫీసులో జరుగుతుంది. సమావేశములో జిల్లా సమితి కార్యదర్శి, శ్రీ నెక్కలపూడి రామారావుగారు పాల్గొంటారు

* * *

శ్రీకాకుళంజిల్లా కమ్యూనిస్టు సమితి సెక్రటేరియట్ సమావేశం సెప్టెంబరు 19, 20, 21 తేదీలలో శ్రీకాకుళం పార్టీ ఆఫీసులో జరుగుతుంది రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ సుంకు అప్పారావుగారు హాజరవుతారు.

◆ ◆ ◆

రేపల్లె తాలూకా - టౌను కమ్యూనిస్టు కమిటీ అధ్వర్యాన ఈనెల 18, 19, 20 తేదీల్లో రేపల్లెలో రాజకీయపాఠశాల జరగుతుంది అధ్యాపకులుగా శ్రీయుతులు లావు బాలగంగాధరరావు, మాదాల నారాయణస్వామి, బెల్లంకొండ వీరయ్యగార్లు వస్తారు.

ఐదు ధాన్యపుగింజల ఆత్మకథ

(5వ పేజీ తరువాయి)

ప్రభుత్వం ఏర్పడింది. డాక్టర్ సన్ యెట్ సేన్ మొదటి అధ్యక్షునిగా ఎన్నికైనారు. ఒకరోజున డాక్టర్ చింగ్ యింట్లో ఆయనకు విందుజరిగింది. ఆ సందర్భంలో ఆయన చింగ్‌లాన్‌ని చూసి ప్రేమతోనిమిరి తనప్రభుత్వంలో ఆమె వైద్యశాఖను నిర్వహించాలని కోరారు ఈ మాటకు డాక్టర్ చింగ్ కళ్ళనుంచి రెండు అశ్రుబిందువులు రాలాయి.

"చెన్‌సింగ్ పాపం ఎన్నో కలలు కన్నది - తన కూతురిని డాక్టరును చేయాలని!" అని డాక్టర్ చింగ్ అన్నాడు. ఎదురుగా గోడకి వేలాడుతున్న తన భార్య ఫోటోవైపు చూస్తూ!

"ఇదుగో చింగ్! మీ అమ్మాయిని తప్పకుండా డాక్టర్ కోర్సు చదివించు- ఏమమ్మా! నీవు లేడీ డాక్టరవుతావా ?" అని డాక్టర్ సన్ యెట్ సేన్ ప్రశ్నించారు.

కొంతకాలానికి డాక్టర్ సేన్ మరణించారు మరల పరిస్థితులు మారిపోసాగాయి. రైతు కూలీలపట్ల సానుభూతి కలిగిన వ్యక్తులనందరిని ప్రభుత్వ వుద్యోగాలనుంచి తీసివేయడం జరిగింది మరల గూఢచారిశాఖ పట్టికలో డాక్టర్ చింగ్ మొదలుగాగల వ్యక్తుల పేర్లు నమోదు చేసుకున్నారు.

పీకింగ్ వైద్యకళాశాలలో చదువుతున్న చింగ్‌లాన్ సెలవుల్లో యింటికొచ్చింది తనతండ్రి తలమీద వెంట్రుకలన్నీ తెల్లబడిపోవడం చూసింది. మొహం ముడతలు పడిపోయింది. అయితే ఆయనలో ఉత్సాహంమాత్రం రవ్వంతకూడా తగ్గలేదు. ఇప్పటికి వాళ్ళింటి భూగృహంలో విప్లవకారులు సమావేశాలుజరిపి చర్చలు జరుపుతూనే వున్నారు.

'విప్లవం జరిగింది; కాని మార్పంటూ ఏమీరాలేదు. త్వరగా ఈప్రభుత్వాన్ని మార్చకపోతే లాభంలేదు. మంచూ సామ్రాజ్యంలో మాదిరిగానే జమీందార్లు, ధనికులు, సామ్రాజ్యవాదుల తొత్తులూ రైతు, కూలీల రక్తాన్ని పీల్చుకొని బాగుపడతారు' అని చింగ్‌లాన్ ఆలోచించింది

ఇప్పుడు చింగ్‌లాన్‌కు రాజకీయాల పట్ల ఆసక్తి పెరిగింది ఒకరోజున ఆమె తండ్రిచింగ్‌లాన్‌తో - 'అమ్మాయీ! మనం యిక్కడినుంచి ఉత్తర చైనా వెళ్ళిపోదాం. అక్కడ అనేక ప్రాంతాలలో రైతు కూలీ ప్రజారాజ్యం ఏర్పడిందట! సైన్యాన్నికూడా సమకూర్చుకొని అభివృద్ధిని నిరోధించే కేంద్రప్రభుత్వ సేనలను ఎదుర్కొంటున్నారట! అని అన్నాడు.

తండ్రీ కూతుళ్ళు రేపటికి, వదిలి వెళ్ళడానికి సిద్ధపడుతున్న రోజునే పోలీసులువాళ్ళింటిమీదదాడిజరిపారు, పోలీసులవేషాలుమారిపోయాయి అక్కడ వారంతా మంచూ ప్రభువు తరఫునుంచి కాక, రాష్ట్రపతి పేరుమీద జారీ చేయడం జరిగింది

పోలీసులను వెంటబెట్టుకొనివచ్చిన ఇన్‌స్పెక్టరును చింగ్‌లాన్ గుర్తించింది. 14 సంవత్సరాలక్రింద చూసిన అతని ఆ కళ్ళ మధ్య [illegible], గారపట్టిన పళ్ళను ఆమె యింకా మరచిపోలేదు డాక్టర్ చింగ్‌ను అరెస్టుచేసి తీసుకెళ్ళారు. డాక్టర్ చింగ్ గుమ్మందాటి వెడుతూ తన కూతురు వైపు ఒకసారి చూసి - 'అమ్మాయి చింగ్‌లాన్! గాభరాపడకు తల్లీ! కాలేజీలో చేరి చదువుకుంటూ వుండమ్మా!" అని అన్నాడు. చింగ్‌లాన్‌కు అర్థమైంది. ఉత్తరచైనాకెళ్ళి విప్లవోద్యమంలో పాల్గొనవలసిందిగా ఆమె తండ్రి ఆదేశించాడు ఆమె ఆ రాత్రే రెండవ పర్యాయం పోలీసులు ఆమె యింటి మీద దాడిచేయడానికి పూర్వమే, అక్కడినుంచి తన మకాం మార్చింది. ఆ తరవాతరోజున దేశద్రోహం నేరం క్రింద మరొక ఇరవైమంది విప్లవ వాదులతోపాటు డాక్టర్ చింగ్‌ను పిస్తోలుతో కాల్చి చంపారు.

తల్లి మరణం, తండ్రి హత్య, ఇంటిని ప్రభుత్వం స్వాధీన పరచుకోవడం, ఆ పైన కాలేజీ చదువుకు స్వస్తిచెప్పడం యివన్నీ వరుసగా జరిగిపోయాయి. చింగ్‌లాన్ మనస్సు ఎన్నో వ్యథలకు లోనై ఎంతో గాయపడింది. ఉత్తర చైనాకు ప్రయాణమై వెడితే తప్ప తనకు శాంతిలేదని ఆమె భావించింది. ఇంతలోనే ఆమె నర్సుగా పనిచేస్తున్న మిలిటరీ ఆస్పత్రిమీద కేంద్ర ప్రభుత్వ సైన్యాలు బలవంతంగా దాడి జరిపారు. అక్కడవున్న విప్లవవాదులకు ఏంచేయడానికి తోచలేదు ఓడిపోవడమూ, లేక ఆ అర్ధరాత్రివేళ తప్పించుకొని ఉత్తర చైనా వైపు బయలుదేరి వెళ్ళి అక్కడ కొండలలో తలదాచుకుంటూ రైతుకూలీ ప్రజారాజ్యాన్ని స్థాపించడమా అని ఆలోచించారు.

అర్ధరాత్రివేళ విప్లవకారుల దళాలు బయలుదేరాయి. ఒక నూతన శాసన ప్రణాళికను, ఒక నూతన ప్రపంచాన్ని వూహించుకొంటూ ఆ దళాలు తమ ప్రయాణాన్ని సాగించాయి. నదులు, ఎడారులు, కొండలు, మైదానాలు దాటి ముందుకు సాగిపోయారు. మార్గమధ్యాన వారు అనేక విపత్తులకు లోనైనారు ఆకలికి, జబ్బులకు, శత్రువుల దాడికి తట్టుకుంటూ ముందుకు సాగారు అనేక మంది ప్రాణాలను కోల్పోయారు ఎంతో మంది అక్కడిక్కడ సగమైపోయారు. చింగ్‌లాన్ మదరు మందులనుంచి తగిలించుకొని నర్సుగా తన డ్యూటీని తను నిర్వర్తించింది. ఆమె ఎన్నో బాధలను, జబ్బులను, నిస్సహాయతను కళ్ళారా చూడడంవల్ల ఆమె మొహం మీదినుంచి చిరునవ్వు నెమ్మదిగా తొలిగిపోయింది. పసిపిల్లల మాదిరిగా తన పాదుగాంటి మెరిసే జుట్టు కత్తిరించుకున్నది. ఆమెతోడుకున్న గౌను చిరిగిపోయింది. విప్లవకారుల సైనిక సిబ్బందికి చెందిన డ్రెస్సును ఆమె కూడా ధరించింది. చలికాలమంతా ఒక్క కోటుతో కాలక్షేపం చేసింది. ఇరవయ్యేని రోజుల దాకా స్నానం అంటూ వుండేదికాదు.

చివరకు వాళ్ళందరూ ఒకరోజున యెనాన్ చేరుకున్నారు ఆ ప్రాంతం కొండలమధ్య వుండడం వలన శత్రువుల దాడులకు గురికాకుండా నిలిచి వున్నది. సమీప గ్రామస్థులు, విప్లవకారులు కలిసి అక్కడ కొండలను తొలిచి ఆఫీసులు, నివాస గృహాలు, ఆస్పత్రి మొదలైన వాటిని ఏర్పాటు చేసుకున్నారు. నెలలుగడిచిన తరువాత చింగ్‌లాన్ అద్దంలో తన మొహం తాను చూసుకొని నమ్మలేకపోయింది.

చింగ్‌లాన్ పనిచేసే యంత్రం మాదిరిగా తయారైంది. బాధలు, అన్యాయాలు ప్రబలివున్న ప్రపంచంలో ప్రేమించడం, సింగారించుకోవడం, పిల్లలను కనడం మొదలైన వాటికి ఆస్కారం లేదట్టు ఆమె భావించింది. రోజులు, వారాలు, మాసాలు, సంవత్సరాలు గడిచిపోయాయి. కరువులు వచ్చాయి. నదులలో వరదలువచ్చాయి. జపాను వాళ్ళు దండయాత్రలు జరిపారు. సగంకంటే ఎక్కువప్రాంతాన్ని జపానువాళ్ళు ఆక్రమించుకొని జపాను సామ్రాజ్యాన్ని స్థాపించుకొన్నారు. చివరకు కేంద్ర ప్రభుత్వానికి విప్లవకారులతో సంధిచేసుకొనక తప్పలేదు.

ఆ పైన మరల యుద్ధాలు జరిగాయి. విప్లవకారుల సైన్యాలు ఎంతో మంది శత్రువులనుఎదుర్కొని హతమార్చారు. ఇంతలో ద్వితీయ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. సంయుక్తంగా దానిని ఎదుర్కోవడం జరిగింది. అప్పుడు చింగ్‌లాన్ తన ఆస్పత్రిలో రోగులకు సపర్యలుచేస్తూ కాలం గడుపుతున్నది. కాని ఆమె మొహం మీద చిరునవ్వు మాత్రం ఎప్పుడో మటుమాయమైంది. (సశేషం)

ప్రసాద్ ప్రొడక్షన్స్‌వారి హిందీచిత్రం "ససురాల్"లో రాజేంద్రకుమార్, సరోజాదేవి.

చక్రబంధంలోని ఐరాస సేనపై షోంబే ముఠా విమాన దాడి

లియోపోల్డ్‌విల్లీ, సెప్టెంబరు 15

కాటంగాలో జాడోట్‌విల్లీవద్ద షోంబే సైనికులు కొద్ది రోజుల క్రితం చుట్టుముట్టిన ఐరాసకుచెందిన ఐర్లాండు సైనికదళంపైన షోంబేవర్గానికి చెందిన ఒక జెట్ యుద్ధవిమానం నేడు బాంబులను కురిపించి, మరతుపాకులనుకూడా ప్రయోగించింది.

ఐరాస అధికారి ఒకరు నేడు ఈ విషయాన్ని తెలిపారు.

ఇంతకుమించి ఈ ఘటనను గురించి విశేషాలేమీ తెలియలేదని అన్నారు.

జాడోట్‌విల్లీ వద్ద చుట్టుముట్టిన ఐర్లాండు దళంపై దాడిచేయడానికి షోంబే ముఠా అయోకా అనే తెగకు చెందిన వేయిమంది సాయుధమూకను సన్నద్ధం చేసిందనీ, ఐర్లాండు దళాన్ని పూర్తిగా నాశనమొనర్చాలని అనుకుంటున్నారనీ, అంతకు ముందు సమాచారం అందింది.

కాటంగాలోని ఐరాస సేనల సర్వసేనాని బ్రిగేడియర్ రాజా, ఈ రోజే ఉదయం ఆ ఐర్లాండు దళం సైనికాధికారులతో టెలిఫోన్‌లో మాట్లాడారని ఐరాస అధికారి తెలిపాడు.

ఐర్లాండు సైనిక దళంపై ఈ దురాగతానికి ఒడిగట్టిన జెట్ విమానాన్ని ఒక రొడీషియా వైమానికుడు నడిపాడనీ, అతను నిన్ననే రొడీషియానుండి కాటంగాలోని కోల్వీజి విమాన స్థావరానికి వచ్చాడనీ, ఈ ఐరాస అధికారి తెలిపాడు.

కాటంగాను కాంగోలో విలీనం చేయడానికి, కాంగో కేంద్ర ప్రభుత్వం కోరికపై ఐరాస సైనిక చర్యను తీసుకోడాన్ని రొడీషియా ఇంగ్లీషు ప్రధాని మొదట్లోనే ఖండించారు.

జాడోట్‌విల్లీలో చిక్కుకున్న ఐర్లాండు సైనిక దళానికి సహాయంగా ఐరాస అధికారులు పంపిన మరొక ఐర్లాండు సైనిక దళాన్ని అక్కడికి చేరుకోకుండా, పదమూడు మైళ్ళ దూరంలోనే షోంబే సైనికులు మోర్టారు ఫిరంగులను ప్రయోగించి తోలారని తెలిసింది.

కాటంగాలో మొత్తం 4781 మంది ఐరాస సైనికులున్నారు. ముఖ్య పట్టణం ఎలిజబెత్‌విల్లీలో భారతీయ, ఐర్లాండు, స్వీడన్ సైనికులు 2279 మంది ఉన్నారు. ఆ రాష్ట్రంలో 11 వేల మంది షోంబే సైనికులున్నారని తెలుస్తూంది.

విదేశీ కిరాయి సైనికోద్యోగుల ధోరణి

షోంబే సేనలో పనిచేస్తున్న విదేశీ కిరాయి సైనికోద్యోగులు కాటంగాలో ఐరాస సైనిక చర్య ప్రారంభించగానే తోకముడిచి తలదాచుకొన్నారు. వీరంతా ఇప్పుడు కాటంగా ఎలిజబెత్‌విల్లీ బజారుల్లో తిరుగుతూ, ఐరాస సేనలపై షోంబే సేనల ఎదురుదాడిని తామే నడుపుతున్నామని చెప్పుకొంటున్నారు.

ఎలిజబెత్‌విల్లీలో ఐరాస స్థావరాలపై షోంబే సైనికుల ఎదురుదాడి ప్రయత్నాలు నిన్న అంతా సాగాయి కాని, ఐరాస సైనికులు తమ స్థావరాలను నిలుపుకొన్నారు.

పశ్చిమ కాటంగాలో ఐరాస స్వాధీనంలో ఉన్న కామినా సైనిక కేంద్రంపైన కూడా షోంబే సైనికులు నిన్న దాడి జరిపారు. సాయుధశకటాలనూ, భారీ మోర్టారు ఫిరంగులనూ ప్రయోగించారు. కామినాస్థావరంతో గత రాత్రినుండి రేడియో సంబంధాలు తెగిపోయాయని ఐరాస అధికారి తెలిపారు. 85మంది సివిలియన్ ఉద్యోగులనూ, వారి కుటుంబాలనూ అక్కడ నుండి లియోపోల్డ్‌విల్లీ పంపివేశారు.

తీవ్రనష్టాలు

జాడోట్‌విల్లీ ఘటనల్లో ఐర్లాండు సైనికదళం తీవ్ర నష్టాలు పొందిందని కాటంగాలోని ఐరాసప్రతినిధి ఓ.బ్రీన్ అన్నారు.

కాటంగాలో జరిగిన యుద్ధాల్లో షోంబే సైనికులు ఇంతవరకు రెండు వందలమంది చనిపోయారనీ, అయిదు వందలమంది గాయపడ్డారనీ ఆయన తెలిపారు. ఐరాస సైనికులు ఏడుగురు చనిపోయారనీ, 26 మంది గాయపడ్డారనీ అన్నారు.

జాడోట్‌విల్లీలో చనిపోయినవారి సంఖ్య ఇందులో చేర్చలేదట.

అక్కడ షోంబే విమాన దాడిలో చనిపోగా మిగిలిన ఐర్లాండు సైనికులు తమకు లొంగిపోయారని షోంబేవర్గం చేసిన ప్రకటన నిజానిజాలు తాను చెప్పలేనని ఓ.బ్రీన్ అన్నారు. అయితే ఐర్లాండు సైనికుల ప్రతిఘటన అంతమయినట్లుందన్నారు.

జాడోట్‌విల్లీలోని యూరోపియన్ల రక్షణకోసం దౌత్యప్రతినిధుల అభ్యర్థనపై ఐరాస సైన్యంలోని ఈ ఐర్లాండు దళాన్ని ఇటీవల అక్కడికి పంపారు. దానిని షోంబే సైనికులు చుట్టుముట్టి, ఇప్పుడు విమాన దాడికి గురిచేశారు.

ఎలిజబెత్‌విల్లీలోని ఆసుపత్రులలో ఐరాస సైనికులకు చికిత్స చేయకూడదని షోంబే వర్గంవారు తమను బెదిరిస్తున్నారని బెల్జియన్ వైద్యులు అంటున్నారు.

అమెరికా అణ్వస్త్ర పరీక్ష

వాషింగ్టన్, సెప్టెంబరు 15

అమెరికా నేడు అణ్వస్త్రపరీక్షలను తిరిగి ప్రారంభించింది. నెవాడాలో ఒక భూగర్భ అణ్వస్త్రపరీక్ష తాము జరిపామని అమెరికా అధ్యక్ష కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది.

సోవియట్ అంతరిక్షంలో జరిపిన పది పరీక్షలకు ఈ భూగర్భ ప్రయోగం పరిమితమౌతుందని కెన్నెడీ అన్నారు.

అమెరికా అణ్వస్త్ర పరీక్షలను తిరిగి ప్రారంభించడాన్ని పూర్తిగా బలపరుస్తూ బ్రిటిష్ నేడొక ప్రకటన చేసింది.

కేంద్ర ఉద్యోగులు: హిందీ భాష

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

హిందీ భాష తెలియని కేంద్ర మంత్రివర్గానికి సంబంధించిన అధికారులు, ప్రాంతీయ ఆఫీసులకు చెందిన ఆఫీసర్లు 1964 మార్చిలోగా హిందీని నేర్చుకొని వుండాలని హోంవ్యవహారాల మంత్రిత్వశాఖ ఆదేశించింది.

హిందీ తెలియని కేంద్ర ప్రభుత్వానికి చెందిన స్థానిక కార్యాలయాలలోని ఉద్యోగులు 1966 మార్చికల్లా హిందీ తెలిసి వుండాలి.

అయితే క్రొత్తగా ఉద్యోగాల్లో రిక్రూట్ కాబడినవారికోసం అవసరమైనంత కాలమూ హిందీ భాషాబోధన కొనసాగించబడుతుందని నేడు వెలువడిన అధికార పత్రికా ప్రకటనలో తెలియజేయబడింది.

హిందీ టైప్‌రైటింగ్, సంక్షిప్త లేఖనానికి సంబంధించినంతవరకూ కేంద్ర మంత్రిత్వశాఖలకు సంబంధించిన ఉద్యోగులు, సెక్రటేరియట్, ప్రాంతీయ ఆఫీసులకు సంబంధించిన ఉద్యోగులు 1964 ఆఖరులోగా వీటిలో ట్రైనింగ్‌ను పూర్తి చేయాలి.

కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన స్థానిక కార్యాలయాలలోని ఉద్యోగులకు 1963-64 నుండి హిందీ టైప్‌రైటింగ్‌లోనూ, సంక్షిప్త లేఖనంలోనూ ట్రైనింగ్ ప్రారంభించి 1966-67 కల్లా పూర్తి చేస్తారు.

నూరంపల్లి హత్యాకాండ

చీరాల పట్టణ కమ్యూనిస్టు కమిటీ ఖండన

చీరాల, సెప్టెంబరు 15

చీరాల పట్టణ కమ్యూనిస్టు కమిటీ నేడిక్కడ సమావేశమై నూరంపల్లిలో కాంగ్రెసువాదులు జరిపిన ఘోరహత్యాకాండను ఖండించారు. ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై బహిరంగ విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ తీర్మానించారు. మృతవీరులకు జోహారు లర్పిస్తూ వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తపరుస్తూ తీర్మానించారు.

కాటంగాలో కాంగో కమిషనర్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

కాటంగాలో కాంగో కేంద్ర ప్రభుత్వం తరఫున పరిపాలనాధికారాన్నంతా నిర్వహించేందుకు అసాధారణ కమిషనర్‌గా నియమితుడైన ఎగిడెబో చెలీ డేవిడ్సన్ కాటంగా ముఖ్య పట్టణం ఎలిజబెత్‌విల్లీ చేరారని ఒక రేడియో వార్త అందింది.

ఎలిజబెత్‌విల్లీలోని పరిస్థితి బాగా అదుపులోకి వచ్చిందని, కాటంగాలోని ఐరాస సైనికాధికారులు ప్రకటించారు. ఐరాస ప్రతినిధులను కలుసుకొని సంప్రదించేందుకు మొదట నిరాకరించిన షోంబే, ఇప్పుడందుకు తన సంసిద్ధతను తెలిపాడనీ, అందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయనీ ఐరాస అధికారులు తెలిపారు.

మొదట్లో ఎటో పరారైన షోంబే, ఇప్పుడు ఎలిజబెత్‌విల్లీలోని తన భవనానికి తిరిగివచ్చాడని తెలుస్తూంది.

పంజాబీసుబా కోర్కె న్యాయమైనదే

— అల్హాబాద్ హైకోర్టు న్యాయమూర్తి

అల్హాబాద్, సెప్టెంబరు 14

పంజాబీసుబా కోరుకోవడం, ప్రమాదరహితమూ అయిన కోర్కె అని అల్హాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ యస్. యస్. ధవాన్ నేడు అన్నారు. పంజాబీసుబా ఉద్యమ నాయకులు అవలంబించిన వ్యూహం సరిఅయినది కానందున పంజాబీసుబా కోర్కె వివాదాస్పదమైందని ఆయన అన్నారు.

అల్హాబాదు విశ్వవిద్యాలయంలో భాషా సమైక్యతపై జరిగిన గోష్టిలో ప్రసంగిస్తూ ఆయన యింకా యిలా అన్నారు. "నేను సరిహద్దు రాష్ట్రంలో [illegible] నివసించాను. పంజాబ్‌లో చదువుకొన్నాను. పంజాబీ భాషారాష్ట్రంలో సిక్కులకు కొద్దిపాటి మెజారిటీ ఉంటే హిందువులకు, భారత దేశానికి ప్రమాద మేర్పడుతుందని చెప్పడానికి సిక్కుల చరిత్రలో ఆధారమేమీలేదు. ఇది హిందువుగా నా వ్యక్తిగత అభిప్రాయం. గతంలో హిందూమతాన్ని సిక్కులు కాపాడారు కూడా.

దురదృష్టవశాత్తు పంజాబీ సుబా ఉద్యమ నాయకులు అవలంబించిన దోషభూయిష్టమైన వ్యూహం కారణంగా ఈ కోర్కె వివాదాస్పదమైంది. సిక్కులుకాని పంజాబీయులతో సంప్రదింపులు జరిపి వారిని ఒప్పించడం సిక్కులకు సక్రమమైన మార్గంగా ఉండేది. అప్పుడు పంజాబీసుబా కోర్కె లౌకికమైనదిగా ఉండేది. ఆవిధంగా చేయడానికి బదులు ఉద్యమ నాయకులు, సిక్కులను రక్షించడానికి పంజాబీసుబా అవసరమని ప్రకటనలు చేయడం వలన సహేతుకమైన పంజాబీసుబా కోర్కె మతసంబంధమైన కోర్కె అయింది" అని శ్రీ ధవాన్ అన్నారు.

జాతీయ ఐక్యతకు అఖిల భారత సర్వీసుల ఆవశ్యకత

జాతీయైక్యతను పెంపొందించడం కోసం అఖిలభారత సర్వీసులను అధికంగా నెలకొల్పవలసిన ఆవశ్యకత వుందని శ్రీ ధవాన్ నొక్కిచెప్పారు.

ఆయనింకా ఇలా అన్నారు: "పాత అఖిలభారత విద్యాసర్వీసు పునరుద్ధరణ, కొత్తగా అఖిల భారత జుడీషియల్ సర్వీసు నిర్మాణం జరిగితే నేను సంతోషిస్తాను. అఖిల భారత సర్వీసుల నిర్మాణ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిఘటిస్తున్నాయి. రాష్ట్ర సర్వీసులపై తమ ప్రాబల్యం, పలుకుబడిపోతుందనే కారణంతో రాష్ట్రప్రభుత్వాలు ఈ ప్రతిపాదనకు అయిష్టంగా ఉన్నాయి. భారతదేశ ఐక్యతపై సామాన్య మానవుడికి రాజకీయ నాయకులు ధర్మపన్నాలను బోధించడం అర్థ-హీనం. ఎందుకంటే ఆ నాయకులే రాష్ట్ర ప్రభుత్వాల అధిపతులుగా తమ అధికారాలను కేంద్ర ప్రభుత్వానికి దఖలు పరచడానికి నిరాకరిస్తున్నారు.

అనేక భాషలు, జాతులు కలిగిన భారతదేశంలో సమైక్యత సాధన సమస్య క్లిష్టమైనది. సామాన్యమానవుడికి నీతులు బోధించడంవల్ల ఈ సమస్య పరిష్కారంకాదు. విచ్ఛిన్నకర శక్తులను నాశనంచేసి, జాతీయైక్యత వృద్ధిని పటిష్ఠం చేయగల పరిస్థితులను సృష్టించాలి. తద్వారా జాతీయ దృక్పథం పెంపొందించాలి.

హిందీయేతర ప్రజల కోర్కెలకు విరుద్ధంగా వారిపై హిందీని రుద్దడం తెలివితక్కువ అవుతుంది. దేశభక్తి పేరుతో చేస్తున్నట్లు మనం నటించినప్పటికీ అలా చేయడం కేవలం కృత్రిమమైనపనే అవుతుంది. సంఖ్యాబలాన్ని మనం అవకాశంగా తీసుకోరాదు. ఎందుకంటే హిందీభాష మాట్లాడే వారికి మొత్తం జనాభాలో కొద్దిపాటి మెజారిటీ మాత్రమే ఉందని గుర్తించాలి" అని శ్రీ ధవాన్ అన్నారు.

టర్కీ మాజీఅధ్యక్ష, ప్రధానులకు మరణ శిక్షలు

ఇస్తాంబుల్, సెప్టెంబరు 15

టర్కీ మాజీ అధ్యక్షుడు సెలాల్ బయార్‌కీ, మాజీ ప్రధాని అద్నాన్ మెండరెస్‌కీ, ప్రత్యేక న్యాయస్థానం నేడు మరణశిక్ష విధించారు.

టర్కీ రాజ్యాంగ చట్టానికి విరుద్ధంగానూ, అవినీతికరంగానూ, వ్యవహరించారన్న అభియోగంకింద, మాజీ ప్రభుత్వ ముఖ్యులపై ప్రత్యేక కోర్టులో కొంతకాలంగా విచారణ జరుగుతున్న విషయం పాఠకులకు తెలిసినదే.

మాజీ అధ్యక్ష, ప్రధానులే కాకుండా, మరొక ఎనిమిదిమంది మాజీ ప్రభుత్వాధికారులకు కూడా మరణశిక్ష విధించారు. మాజీ విదేశాంగమంత్రి ఫతన్ జోర్లు వీరిలో ఒకడు.

మరొక 14 మందికి యావజ్జీవ ఖైదు శిక్ష విధించారు.

ప్రస్తుత పాలక సంస్థ అయిన "నేషనల్ యూనిటీ కమిటీ" ఈ మరణశిక్షను ఆమోదించవలసివుంది. ఆమోదిస్తే 24 గంటలలోనే అవి అమలు జరుగుతాయట.

వీరిపై విచారణ రెండు వందల రోజులు సాగింది. 1068 మంది సాక్షులున్నారు.

ఉపా. తిరిగి ప్రారంభించిన అణుపరీక్షలు

శ్రీ కృష్ణమీనన్ అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

తనంత తానుగా అణు పరీక్షలను నిలిపివేసిన సోవియట్ రష్యా ఇప్పుడు ఆ పరీక్షలను మళ్ళీ ప్రారంభించకుండా ఉండవలసిందని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ అన్నారు.

పత్రికా విలేకరుల గోష్టిలో మాట్లాడుతూ, "ఈ పరీక్షలను ఎవరు జరిపినా మేము అంగీకరించలేము. ఎట్టి పరిస్థితుల్లోనైనప్పటికీ రష్యా తిరిగి అణుపరీక్షలను ప్రారంభించకుండా ఉండవలసింది. అణునాశనం జరగకుండా చేసే ఏర్పాటు వాస్తవం కావచ్చు కాని అణుపరీక్షలు జరపడమంటే అణు యుద్ధానికి సన్నాహం చేయడమేనన్న మాట" అని అన్నారు.

వాతావరణంలో మాత్రమే జరిపే అణు పరీక్షలు నిషేధించాలంటూ పశ్చిమ రాజ్యాలు చేసిన ప్రతిపాదనను కూడా కృష్ణమీనన్ విమర్శించారు. "మీరుమంచి అనువైన స్థితిలో వుండగా ఇతరులను విరమించవలసిందిగా చెప్పడం నిష్ప్రయోజనం" అని అన్నారు.

కాటంగాలో ఐరాస సైనిక చర్యను గురించి చెబుతూ అక్కడ ఎక్కువగా ప్రాణనష్టం జరగదని అన్నారు. షోంబే సైన్యాలను చుట్టుముట్టి వారిని కారాగారాలలో నిర్బంధించి ఉంచుతారని అన్నారు.

జపానులో పెనుతుపాను

టోకియో, సెప్టెంబరు 15

జపాను దక్షిణప్రాంతంలోని దీవులపై నేడు పెనుతుపాను విరుచుకు పడింది. ఇంచుమించు వెనువెంటనే మరణాలవార్తలూ, గాయపడినవారి సమాచారమూ టోకియోకు అందసాగాయి.

ఇప్పటికి నలుగురు చనిపోయారనీ, 48 మంది గాయపడ్డారనీ, 11 మంది కనబడడంలేదనీ తెలుస్తూంది. 476 ఇళ్లు ధ్వంసమయాయి. వేలకొలది ఇళ్లు జలమయమయాయి. తుపానుకి కుంభవృష్టి కూడా తోడయింది.

మాజీ బ్రెజిల్ అధ్యక్షుడు లండన్ రాక

లండన్, సెప్టెంబరు 15

ఇటీవల బ్రెజిల్ అధ్యక్షపదవికి రాజీనామా నిచ్చిన డాక్టర్ జానియో క్వాడ్రోస్ ఈ రోజు రియో డి జనీరోనుండి లండన్ చేరుకున్నారు.

వలసపాలన క్రింద ఏ ఒక్క దేశమున్నా నిజమైన శాంతి వుండదు:

కీన్యా ఆఫ్రికా నాయకుని ఉద్ఘాటన

బొంబాయి, సెప్టెంబరు 15

వలస పరిపాలనక్రింద ఒక్క దేశం మిగిలి వున్నప్పటికీ ప్రపంచంలో నిజమైన శాంతి వుండజాలదని తాము గట్టిగా అభిప్రాయ పడుతున్నామని కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ టామ్‌బోయా నేడిక్కడ ఉద్ఘాటించారు.

టామ్‌బోయాకూ, కీన్యా శాసన సభ్యుడైన శ్రీ యమ్. కె. కోక్వేకు బొంబాయి మేయర్ శ్రీ వి. బి. కోర్లాకార్ సన్మానించుచూ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

పోర్చుగీసు వలస పరిపాలననుండి గోవా విముక్తి కావడానికి తోడ్పడవలసిన నైతిక బాధ్యత భారత ప్రభుత్వంపై గలదని ఆయన అన్నారు.

ఆఫ్రికాలోనూ, ప్రపంచంలోని యితర ప్రాంతాల్లోనూ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ప్రజలతో సంఘీభావాన్ని భారతదేశం వెల్లడించాలనికూడా ఆయన కోరారు.

వలస పాలననుండి విముక్తి కావడానికి ప్రయత్నించుచున్న గోవా ప్రజలతో కీన్యా ప్రజలు తమ సంపూర్ణమైన సంఘీభావాన్ని వెల్లడిస్తున్నారని ఆయన చెప్పారు.

"ఈ ప్రపంచంలో వలస పాలన క్రింద ఏ ఒక్క దేశం మిగిలివున్నప్పటికీ నిజమైన శాంతి వుండజాలదని మేము గట్టిగా అభిప్రాయపడుతున్నాం" అని టామ్‌బోయా ఉద్ఘాటించారు.

స్వాతంత్ర్యంకోసం జరుగుతున్న పోరాటాన్ని యావత్ప్రపంచ పోరాటంగా తాము పరిగణించుతామనీ, ఈ పోరాటాన్ని వేరుపరచి చూడరాదనీ ఆయన అన్నారు.

చైనాకు భారత ప్రభుత్వ నిరసన

బెల్‌గ్రేడ్‌లో నెహ్రూ ప్రసంగాలపై వ్యాఖ్యాన గురించి

పెకింగ్, సెప్టెంబరు 15

ప్రధాని నెహ్రూ ప్రకటనలపై - ప్రధానంగా బెల్‌గ్రేడ్‌లో మొన్న జరిగిన తటస్థదేశాల సమావేశంలో నెహ్రూ చేసిన ప్రసంగాలపై ఇటీవల చైనాలో జరిగిన పత్రికావ్యాఖ్యల విషయమై భారతప్రభుత్వం చైనా ప్రభుత్వానికి తన నిరసన తెలిపిందని నమ్మదగిన వర్గాలవల్ల తెలుస్తూంది.

పెకింగ్‌లో తాత్కాలిక భారత రాయబారిగా ఉన్న డాక్టర్ పి. కె. బెనర్జీ ఈ నిరసనను చైనా విదేశాంగ శాఖకు అందచేశారు. భారతదేశం గురించీ, ప్రధాని నెహ్రూను గురించీ చైనా అధికార పత్రికల్లో చైనా ప్రభుత్వం అసత్య, దుష్ప్రచారం సాగిస్తున్నదని ఈ నిరసనలో తెలిపారు.

శ్రీ మహాంసింగ్ అస్సాంలో [illegible] మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఎలిజబెత్‌విల్లీ విమానాశ్రయంపై బాంబులు

లియోపోల్డ్‌విల్లీ, సెప్టెంబరు 15

షోంబే ముఠాకు చెందిన జెట్ యుద్ధవిమానం ఎలిజబెత్‌విల్లీ విమానాశ్రయంపైనకూడా రెండు బాంబులు వేసింది.

అక్కడనుండి వాయువ్యంగా 300 మైళ్ళ దూరాన కామినా విమాన స్థావరంపైకి వెళ్ళి, అక్కడి కంట్రోలు టవరుపై రాకెట్ ఆయుధాలను ప్రయోగించింది.

ఐరాస సేనల్లోని భారత, స్వీడన్, మలయా సైనికుల్ని హుటాహుటిగా కామినా కేంద్రానికి, ఎలిజబెత్‌విల్లీకి కాంగోనుండి వివిధ ప్రాంతాలనుండి పంపుతున్నారని ఐరాస అధికారి తెలిపాడు.

రొడీషియా ప్రధాని ఆరాటం

సాలిస్బరీ, సెప్టెంబరు 15

కాటంగాలో వెంటనే యుద్ధ విరమణ జరగాలని '[illegible]' డిమాండు చేయాలని రొడీషియా ఫెడరేషన్ ఇంగ్లీషు ప్రధాని సర్ రాయ్ వెలెన్స్కీ నేడు ఒక ప్రకటన చేశాడు.

"కాటంగాలో మరొకసారి ఐరాసు పొరపాటు అంచనా వేసింది. ఒక్క దెబ్బతో షోంబే ప్రభుత్వం కూలి పోతుందని అనుకున్నదంతా కాటంగా ప్రజలకూ ఐరాసకూ మధ్య తీవ్ర సంఘర్షణగా పరిణమిస్తూంది"ని ఆయన తన ప్రకటనలో అన్నారు.

పశ్చిమ యూరప్ ఆర్థిక పరిస్థితి

పారిస్, సెప్టెంబరు 13

పశ్చిమ జర్మనీలో జూలైలో పారిశ్రామికోత్పత్తి నిరుటి కంటే 5 పాళ్లు పెరిగింది.

కాని చిల్లరసరుకుల ధరలుకూడ మాటికిమూడుపాళ్లు పెరిగాయి. ధరలు ఇంకా పెరిగే సూచనలున్నాయి.

బెర్లిన్ పరిస్థితి మూలంగా స్టాక్ మార్కెట్ షేర్లు 652 నుండి 636 కు పడిపోయినాయి (ఆగస్టు15-28 తేదీల మధ్య).

లక్షరూపాయలకు జామీను యివ్వాలట!

పంజాబు కమ్యూనిస్టు నాయకుల విడుదలకు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

పంజాబు కమ్యూనిస్టు అగ్ర నాయకులైన శ్రీ హరికిషన్‌సింగ్ సూర్జిత్, సర్దార్ సోహన్‌సింగ్ జోష్ ప్రభృతులను ఇటీవల పంజాబు ప్రభుత్వం అరెస్టు చేసిన సందర్భంలో వారిని జామీనుపై విడుదల చేయవలసిందిగా వారి తరఫున పిటీషన్ పెట్టగా ఒక్కొక్కరికి లక్షరూపాయల ధరావతు చెల్లించాలని కోర్టువారు షరతు పెట్టారు.

ఇప్పటికి పంజాబులో కమ్యూనిస్టు కార్యకర్తలను 860 మంది అరెస్టు చేశారు. (వి. వి)

అమెరికా రాయబారి తిరిగి ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

తన ప్రభుత్వంతో సంప్రదించడానికి వాషింగ్టన్ వెళ్లిన అమెరికా రాయబారి గాల్‌బ్రెయిత్ నేటి ఉదయం ఇక్కడకు తిరిగి వచ్చారు. తటస్థ రాజ్యాల సభలో ప్రధాని నెహ్రూ వహించిన పాత్రను కెన్నెడీ వ్యక్తిగతంగా అభినందించారని గాల్‌బ్రెయిత్ పత్రికలవారితో అన్నారు. వాషింగ్టన్‌లో తాను బెర్లిన్, అణుపరీక్షలు, బెల్‌గ్రేడ్‌సభ మొదలైన అన్ని విషయాలను చర్చించినట్లు తెలియజేశారు.

గురుద్వారాలపై పోలీసుల దాడి

44 అకాలీల అరెస్టు

అమృతసర్, సెప్టెంబరు 15

పోలీసులు నేడు పంజాబులోని అంబాలా, లూధియానా, నాభా, ఫతేగఢ్ సాహిబ్ గురుద్వారాలపై దాడిజరిపి 44 మంది అకాలీలను అరెస్టు చేశారు.

లూధియానాలో ఎనిమిది మందినీ, నాభాలో 5 గురినీ, ఫతేఘర్‌లో 11 మందినీ అంబాలాలో 20 మందినీ అరెస్టు చేశారు.

అకాలీ దళం నిరసన

అమృతసర్, సెప్టెంబరు 15

అంబాలా గురుద్వారంపై పోలీసులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించుతూ, ఇటువంటి దాడి చాలా తీవ్ర పరిస్థితులకు దారితీస్తుందని హెచ్చరించుతూ అకాలీదళ కార్యవర్గం నేడు తీర్మానించింది. కార్యవర్గ అత్యవసర సమావేశం నేడు జరిగింది. పిల్లలను, స్త్రీలను కూడా పోలీసులు హింసించారనీ, పిల్లలపై దాడిలో ఒకపిల్లవాని కాలుపోయిందనీ తీర్మానంలో తెలియజేశారు.

సిక్కుమత పవిత్రతను ఈ దాడుల ద్వారా ప్రభుత్వం మంటగలిపిందనీ, ఇందుకు పరిహారంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోకపోతే పరిస్థితులు చాలా విషమంగా ఉండగలవనీ, అందుకు బాధ్యత ప్రభుత్వానిదేననీ తెలియజేశారు. సిక్కు ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తిచేశారు. సెప్టెంబరు 17వ తేదీన నిరసనదినం జరిపి సిక్కులందరూ ఒకపూట భోజనం మానివేయాలనీ, నేలమీద పడుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.

గురుద్వారాలపై దాడులు జరిపిన సందర్భంలో అసమ్మతి తెలుపుతూ సంత్ ఫతేసింగ్ ప్రధాని నెహ్రూకు ఒక టెలిగ్రాముకూడా పంపారు.

1955లో ఒక పర్యాయం ఇదే విధంగా పోలీసులు అమృతసర్‌లో గురుద్వారాపై దాడిచేశారు.

పంజాబ్ ప్రభుత్వ సమాధానం

అమృతసర్, సెప్టెంబరు 15

అంబాల గురుద్వారాపై జరిగిన దాడిలో ఒక పిల్లవానికి కాలు పోయిందన్న వార్త పూర్తిగా అబద్ధమని పంజాబు ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది. ఈ దాడిలో ప్రజలకు గాయాలు తగిలాయన్న మాట కూడా వాస్తవంకాదని తెలియజేశారు.

నాభాలో దాడి

పోలీసులు పాటియాలా సమీపంలోని నాభా గురుద్వారాపై కూడా దాడి చేశారు.

కాల్ధిఫర్ గురుద్వారాపై దాడి

లూధియానాజిల్లా కాల్ధిఫర్ గురుద్వారాపై పోలీసులు దాడిచేసి అక్కడ అజ్ఞాతవాసంలో ఉంటున్న 8 మంది అకాలీలను అరెస్టుచేశారు. పోలీసులు కాలిజోళ్ళు తీసివేసి గురుద్వారాలోకి వెళ్ళారు. అకాలీలు ప్రతిఘటన ఏమీ చేయలేదు.

* * *

గయ జిల్లాలో పిడుగుపాటువల్ల ముగ్గురు చనిపోయినట్లు అధికార వార్త.

కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రణాళిక

రూపొందించేందుకు ఐదుగురు సభ్యులతో ఉపసంఘ నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

పార్టీ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను తయారు చేసేందుకు నేడు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం అయిదుగురు సభ్యులతో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమించింది.

గత మూడురోజులుగా కార్యవర్గ సమావేశంలో జరిగిన చర్చలను ఆధారం చేసుకొని ఈ ఉపసంఘం ప్రణాళికా ముసాయిదాను తయారు చేస్తుంది.

ఉపసంఘంలో ఈ క్రిందివారు సభ్యులుగా వుంటారు: యస్. ఏ. డాంగే, భూపేష్‌గుప్త, నంబూద్రిపాద్, పి. రామమూర్తి, భవానీసేన్.

ఇదే ఉపసంఘం అంతర్జాతీయ వ్యవహారాలమీదకూడా ఒక ముసాయిదాను తయారుచేస్తుంది.

బెర్లిన్ సమస్య

తటస్థ దేశాలకు కెన్నెడీ లేఖ

వాషింగ్టన్, సెప్టెంబరు 15

ముందు ముందు సంప్రతింపులు జరిగి, బెర్లిన్ సమస్య పరిష్కారం కాగలదనే ఆశిస్తున్నానని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ, బెల్గ్రేడ్ సమావేశంలో పాల్గొన్న 25 తటస్థ దేశాలకు పంపిన లేఖలో తెలిపారు.

అయితే బెదిరింపులకు అమెరికా లొంగిపోదన్నారు.

"ఉభయపక్షాల ప్రయోజనాలకూ రక్షణ ఇవ్వగల పరిష్కారం సాధ్యమనేదే" తన నమ్మకమన్నారు.

శాంతి సంరక్షణకై కృశ్చేవ్, కెన్నెడీలు అత్యవసరంగా సమావేశం కావాలని బెల్గ్రేడ్ సమావేశం చేసిన విజ్ఞప్తిని తన కందజేయడానికి వచ్చిన ఇండొనీషియా, మాలి, రిపబ్లిక్‌ల అధ్యక్షులకు కెన్నెడీ ఈ లేఖ ప్రతులను అందజేశారు.

షోంబేపై బ్రిటన్ మమకారం

లండన్, సెప్టెంబరు 15

కాటంగాలో వెంటనే యుద్ధ విరమణ జరగడం అత్యవసరమనీ, ఈ విషయంలో ఆసక్తికలవారందరూ ఇందుకై తీవ్రంగా కృషిచేయాలని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నదనీ, బ్రిటిష్ అధికార వర్గాలవలన తెలుస్తూంది. ప్రస్తుతం కాంగోలో ఉన్న ఐరాస ప్రధాన కార్యదర్శితో ఈ విషయం చర్చించవలసిందిగా బ్రిటిష్ విదేశాంగశాఖ సహాయ కార్యదర్శి లార్డ్‌లాన్స్‌డౌన్‌కి ఉత్తర్వులు పంపారని తెలుస్తూంది. ఆయన ప్రస్తుతం లియోపోల్డ్‌విల్లీలో ఉన్నారు.

ఎలిజబెత్‌విల్లీలో షోంబే నిన్న ఉదయం బ్రిటిష్ దౌత్యప్రతినిధిని కలుసుకుని మాట్లాడారని బ్రిటిష్ విదేశాంగ శాఖ తెలిపింది.

కాటంగాలో ఐరాస చర్య

టామ్‌బోయా హర్షం

బొంబాయి, సెప్టెంబరు 15

నైరోబీనుండి నేడిక్కడికి వచ్చిన కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టామ్‌బోయా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కాటంగాలో ఐరాస తీసుకొన్న చర్యలను బలపరచారు.

ఇలాంటి చర్యను ఐరాస ఇంతకు ముందే తీసుకొని వుండవలసిందని కూడా ఆయన అన్నారు.

డాక్టర్ టామ్‌బోయాకూ, ఆయనతో వచ్చిన యమ్. కె. కోక్వేకూ విమానాశ్రయంలో గోవా [illegible]వారు ఘనమైన స్వాగతం యిచ్చారు.

టామ్‌బోయా ప్రధాని నెహ్రూను సెప్టెంబరు 19వ తేదీన కలుసుకొని మాట్లాడతారు.

కాటంగాలో ఐరాస చర్యను గురించి బ్రిటిష్‌వారు వెలిబుచ్చిన అభిప్రాయాలపై వ్యాఖ్యానించవలసిందని కోరగా డాక్టర్ టామ్‌బోయా ఇలా అన్నారు. "దానిని గురించి బ్రిటిష్‌వారు గందరగోళం పడవలసిన అవసరమేముంది? ఐరాసు చర్యను ఎందుకు వ్యతిరేకించాలి? అయినా బ్రిటిష్‌వారి ఆలోచనలపట్ల మాకంత శ్రద్ధాసక్తులులేవు. ఆఫ్రికాకు ఏది న్యాయమో దానినిగురించే మేము ఆలోచించుతాం" అని అన్నారు.

* * *

కోర్టులలో హిందీని ప్రవేశపెట్టడానికి హైకోర్టుతో సమాలోచించి ఒక కమిటీని వేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

వరదల భీభత్సం

పంటలు నష్టం; రైళ్ళ రాకపోకలు బంద్

అలహాబాద్, సెప్టెంబరు 15

అలహాబాద్‌లో ఇటీవల గంగా, యమునా నదులకు వరదలు వచ్చినందువల్ల 81 లక్షల రూ. విలువ చేసే పంటలూ 122 ఇళ్లూ నాశనమయ్యాయని తెలుస్తున్నది.

మనషులుగాని, పశువులుగాని చనిపోలేదు. అయితే 81,985 ఎకరాలలో పంటలు మాత్రం పూర్తిగా పోయాయి.

జిల్లా అధికారులు ఇంతవరకు వరద బాధితులకు తకావీ అప్పులుగా ఒక లక్షా 25 వేల రూ. పంచారు. రాబీ పంటలకు విత్తనాలు కొనడానికి మరో మూడు లక్షల రూ. మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని యీ జిల్లా మేజిస్ట్రేటు కోరారు.

రైళ్ళరాకపోకలబంద్

నాగపూర్, సెప్టెంబరు 16

నిన్నా ఇవ్వాళ, సెంట్రల్‌రైల్వేవారు నాగపూర్-ఇటార్సీ రైలుమార్గం మూసివేశారు. ఆమ్లా - [illegible] యీ స్టేషన్ల మధ్య విపరీత వర్షాల ఫలితంగా ఒక రైలు వంతెన పూర్తిగా మునిగి పోవడమే దీనికి కారణం.

ఉత్తరంనుండి దక్షిణానికీ, దక్షిణంనుండి ఉత్తరానికీ వెళ్ళే గ్రాండ్ ట్రంక్ రైళ్ళను, జనతా రైళ్ళను వార్ధా, బల్హర్షా, భూసావల్, ఇటార్సీలమీదుగా నిన్న, ఇవ్వాళ కూడా మళ్ళించి నడుపుతున్నారు.

ఢిల్లీకి రైళ్ళు జనతా బండి దోరా హౌర్ స్టేషన్‌వద్ద, మద్రాసుపోయే జనతాబండి ముల్తాయి స్టేషన్ వద్ద నిలిచిపోయాయి. ఢిల్లీ రైళ్ళ జనతా బండిని భూసావల్, ఇటార్సీల మీదుగా మళ్ళించి నడపాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందువల్ల 16 గంటలు ఆలస్యం అవుతుంది.

మద్రాసుపోయే జనతా బండిని తిరిగి వెనక్కు ఇటార్సీకి తీసుకుపోయి భూసావల్, వార్ధాలమీదుగా నడుపుతారు.

దేవాస్ జిల్లాలో నర్మదానదికి తిరిగి వరదలు వచ్చాయని ఆ జిల్లా కలెక్టరు ప్రకటించారు. కథగాంవద్ద, హోషంగాబాద్ జిల్లాలోను యీ నది పొంగులు వారుతున్నదని అన్నారు.

విదర్భ తూర్పు ప్రాంతంలోని వైన్ గంగానదికి తిరిగి వరద తగిలింది.

ఒరిస్సాలో

మహానదితోసహా ఒరిస్సాలో అన్ని నదులకు తిరిగి వరదలు వస్తున్నాయి. గత రెండు మాసాలలోను ఈ రాష్ట్రం వరద భీభత్సానికి గురికావడం ఇది మూడవసారి.

నేటి రాత్రికే ప్రమాదస్థాయికి చేరనున్న మహానది ఇంకా పొంగుతూనే వుంది.

అయితే వైతరణి, బ్రాహ్మణీనదుల వరద తగ్గుముఖమైంది.

రంగూన్‌లో సౌవన్నాఫౌమా

రంగూన్, సెప్టెంబరు 15

లావోస్ ప్రధాని సౌవన్నాఫౌమా ఈ వేళ సాయంత్రం రంగూన్ వచ్చారు. లావోస్‌లో మిశ్రమ, తటస్థ మంత్రి వర్గ నిర్మాణం గురించి అమెరికా ప్రత్యేక రాయబారి ఆవరెల్ హారిమన్‌తో మాట్లాడ్డానికి ఆయనవచ్చారు.

లావోస్ పరిస్థితి ప్రస్తుతం ప్రశాంతంగానే ఉన్నదనీ, లావోస్ సమస్య శాంతియుత పరిష్కారంగురించి చర్చించేందుకే రంగూన్ వచ్చాననీ ఆయన విమానాశ్రయంలో ప్రసంగిస్తూ అన్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెసు ఎన్నికల సన్నాహాలను గురించి సమీక్ష చేసేందుకుగాను కాంగ్రెసు అధ్యక్షుడు సెప్టెంబరు 19వ తేదీ- కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

రేడియో

సోమవారం, సెప్టెంబరు 18
శక 1883 భాద్రపద 27

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 మంగళ ధ్వని, 6-35 భక్తిరంజని: భద్రాద్రి సంప్రదాయ కీర్తనలు (హై. బి), 6-55 ప్రసార విశేషాలు; 7-0 తె. వా; 7-15 హై. ఎ. వలె; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా. 8-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 రాష్ట్రీ గానము; 11-40 మాధ్యమిక పాఠశాలలకు; 12-10 గోటువాద్యం; 12-30 కార్మికులకు; 1-0 టి. జి. రంగాచారి; 1-30 ఆంధ్రలో దర్శనీయమైన స్థలాలు - రచన: ఎ. వీరభద్రరావు (హై. బి), 1-50 తె. వా, 2-0 ప్రసార సమాప్తి.

సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు, 7-30 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్; 9-0 ఆం. వా; 9-15 బుక్ రివ్యూ; 9-30 ముక్తధార [టాగూర్ బెంగాలీ నాటికకు తెలుగు] (మ. బి. రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ ఎ.

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని, 6-55 కార్యక్రమ వివరణ; 7-0 తె. వా; 7-15 వయొలిన్; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం వా; 8-30 భాగ్ దుర్గ; 8-45 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 విజయవాడ వలె; 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ). 12-30 కార్మికులకు (వి.రి); 1-0 గోటువాద్యం; 1-30 విశ్వవిద్యాలయాలకు; 1-50 తె. వా; 2-0 హై. బి వలె; 2-10 ఉ. వా, 2-20 హై బి వలె; 2-30 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 కదంబం (హిందీ); 7-0 తె. వా; 7-15 గీత్; 7-30 విజయవాడ వలె; 9-0 ఆం వా, 9-15 ఉ. వా. 9-30 మ. బి వలె; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

49 02 మీ (6120 కిలోసై)

ఉదయం: 6-30 హై. ఎ. వలె; 8 45 ప్రసార సమాప్తి

40 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-40 హై. ఎ. వలె, 12-10 గానలహరి; 12-30 హై. ఎ. వలె; 2-0 గోటువాద్యం; 2-30 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలోసై)

సాయంత్రం: 6-0 హై. ఎ. వలె; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హై. ఎ వలె, 9-15 లలిత సంగీత్; 9-30 హై ఎ. వలె, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

ఉదయం: 6-45 మంగళగానం, 7-0 తె. వా; 7-15 వాద్యగోష్ఠి; 7-30 మ. ఎ. వలె; 8-0 ఆం. వా, 8-15 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)

మధ్యాహ్నం: 12-0 కార్మికులకు (తమిళం), 12-30 మ. ఎ. వలె, 1-0 కదంబం, 1-30 ఆం. వా, 1-40 గీతమంజరి; 1-50 తె. వా; 2-0 మధుర గీతం; 2-10 మ. ఎ. వలె, 2-40 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)

సాయంత్రం: 5-30 శాస్త్రీయ సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-0 ఆం. వా; 6-15 కార్యక్రమ వివరణ (తమిళం), 6-20 నాటిక (తమిళం), 6-35 మదురై టి. సేతురామన్; 7-0 తె వా; 7-15 కములా గోఖలే; 7-50 'నమదు తపాల్ పెట్టి'; 8-0 శ్రోతలు కోరినపాటలు, 8-30 మ. ఎ. వలె, 9-0 ఆం. వా; 9-15 రేడియో నాటక గీతాలు; 9-30 'ముక్తధార' (నాటిక) రచన. ఎస్. సూరి, 10-30 ప్రసార సమాప్తి.

ఎగుమతి దిగుమతుల కమిటీ పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14

శ్రీ ఎ. రామస్వామి మొదలియార్ అధ్యక్షతన ఏర్పడిన ఎగుమతి, దిగుమతి విధాన కమిటీ అక్టోబరు 4 నుండి 7 వరకు కలకత్తా, అక్టోబరు 13న బెంగుళూరు, అక్టోబరు 14న మద్రాసు, అక్టోబరు 15-17 తేదీల్లో కాన్పూరు, నవంబరు 2వ తేదీన కొచ్చిన్ పర్యటిస్తుంది. బొంబాయి ఎప్పుడు వెళ్ళేదీ తరువాత ప్రకటిస్తారు.

బజారు ధరలు

విజయవాడ, సెప్టెంబరు 16
(మధ్యాహ్నం గం. 1 వరకు)

బంగారం			
మేలిమి పాట్లా	145	0	0
మూగ	144	8	0
నకరు	98	8	0
వెండి: 100 తులములు	285	0	0
1 తులము	2	6	0
ధాన్యం (కొత్తవి)			
24 నెంబరు	38	0	0
కంకసన్నాలు	31	0	0
అక్కుళ్లు	33	8	0
మసూరు	,,		
బియ్యం (కొత్తవి)			
24 నెంబరు	73	0	0
కంకసన్నాలు	71	0	0
అక్కుళ్ళు 65/-	66	0	0
మసూరు	,,		
అపరాలు			
మినుములు (100 శే)	51	0	0
కందులు (100 శే) 30/-	31	8	0
పల్లికాయలు [illegible] 42/-	45	0	0
శెనగలు (పంజాబ్) 93శే.	40	0	0
ధనియాలు [illegible] (40శే) 30/-	31/-		
ఉలవలు (100 శే 35-0-0	40	0	0
ఆముదాలు (75 శే)	58	8	0
పంచదార (ఉయ్యూరు)	116	4	6
కొబ్బరినూనె డబ్బా 1½ మ	40	8	0
బెల్లం 10 శే 7 8 0	9	0	0
బెల్లం 11.20 శే. 3 0 0	6	0	0
మిర్చి 10 శే (గుంటూరు) 12/-	13	0	0
నీరుల్లి ,, 3 4 0	4	8	0
చింతపండు (10శే) 6 0 0	9	0	0
నువ్వులనూనె ,, ,,	28	8	0
వేరుశెనగపప్పు కొత్తది	88	8	0
వేరుశెనగపప్పు పాతది	78	8	0
వేరుశెనగపప్పునూనె [illegible]	28	8	0
నెయ్ 160 తులాలు	26	12	0
కొబ్బరికాయలు 1000	282	0	0
[illegible] 100	187	8	0
డిటో ఫార్వర్డు	125	0	0
తవుడు 2 వ పట్టు	2	0	0
తవుడు 3 వ పట్టు	4	0	0
ఆస్ట్రేలియా గోధుమలు 93శే.	40	0	0
జొన్న ,,	56	0	0
కందిపప్పు 47/-	50	0	0
శెనగపప్పు	48	8	0
మైదా (చిన్నకట్ట)	88	0	0

‘నీతిబోధల ద్వారానే వలస సమస్యలు పరిష్కారం కావు’

భారతదేశం ముంగిటనే పోర్చుగల్ బైఠాయింపుపై టాంబోయా హెచ్చరిక

బొంబాయి, సెప్టెంబరు 15

భారతదేశం ప్రాంగణంలోనే పోర్చుగల్ తిష్ఠవేసి వుండడం శుభప్రదం కాదు నీతులుబోధించే తీర్మానాలు, దౌత్యపద్ధతులు, వలస విధాన సమస్యను పరిష్కరించజాలవు అని కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ టామ్ బోయా నేడిక్కడొక సభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు

వలసవిధానాన్ని దాని వర్తమాన రూపాలన్నింటిలోనూ అంతం చేయాలని టామ్ బోయా ఉద్వేగపూరితంగా విజ్ఞప్తి చేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"భారతదేశం ప్రాంగణంలోనే పోర్చుగల్ తిష్టవేసి ఉండడం శుభప్రదం కాదు. ఈ విషయంలో భారతదేశం ఎలా వ్యవహరించాలో మేము చెప్పడం సముచితంగా ఉండదు. ఆఫ్రికన్లమైన మేము భారతదేశం నుండి ఎంతో ఉత్తేజాన్ని పొందాము. గతంలో భారతదేశం బానిస జాతులకు ఉజ్వలమైన ప్రమాణాలను నెలకొల్పింది. ఆ ప్రమాణాలకు తగినట్లుగా భారతదేశం వ్యవహరించాలని మేము కోరుకున్నాం.

వలస విధానంకంటే కొంతమంది మిత్రుల ఉదాసీనత పెద్ద సమస్య అయింది. నీతులుబోధించే తీర్మానాలు, దౌత్య పద్ధతులు, వలస విధాన సమస్యను పరిష్కరించటానికి చాలునని వారు భావిస్తారు. కాని దౌత్య పద్ధతులు, తీర్మానాలు బానిసదేశం తలకు మించిన విలాస వస్తువులు లాంటివి. స్వేచ్ఛపొందిన దేశాలకు మాత్రమే వాటి ఉపయోగం ఉంటుంది.

అంతా సక్రమంగా జరిగితే 1963 ఫిబ్రవరినాటికి కెన్యా స్వతంత్రదేశమవుతుందని ఆయన అన్నారు. పోర్చుగల్లు, దక్షిణాఫ్రికా విధానాలను ఆయన నిశితంగా విమర్శించారు. రక్తపాతం జరిగే వరకు ప్రపంచం మేల్కొనకపోవడం విచారకమని ఆయనఅన్నారు

అంగోలా సమస్యను ఉదహరిస్తూ ఆయనిలా అన్నారు. "అక్కడ పదేళ్ళ తరబడి ప్రజలను పోర్చుగీసువారు రంపపుకోత పెడుతున్నారు. ప్రజలు తిరగబడిన తరువాత కాని అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, మిగతా ప్రపంచం మేల్కొనలేదు, అప్పుడు కూడ వారిలో అత్యధికులు దురుద్దేశాలతో ఈ సమస్యలో కలుగచేసుకున్నారు. ప్రజల దౌర్జన్యమంటూ ఖండించడానికి పూనుకున్నారు. కాని పోర్చుగీసు హింసాకాండను పల్లెత్తుమాట అనలేదు.

నేను శాంతిని ప్రేమించేవాడినే. హింసకు వ్యతిరేకిని. అహింసా విధానాన్ని ఉభయపక్షాలూ అవలంబించినప్పుడే దానికి విలువ వుంటుంది. అది ఏకపక్షం కారాదు. వలస దేశాలు స్వాతంత్ర్యానికి సుముఖంగా ఉండాలి. అలాకాని పక్షంలో బానిస ప్రజలకు సమయా సమయాలను బట్టి తాను ఏ ఆయుధం ఉపయోగించాలో నిర్ణయించుకునే హక్కు ఉండాలి."

పోర్చుగల్ మొండి వైఖరి

ప్రధానంగా పోర్చుగీసు వలసపాలనను గూర్చి ప్రస్తావిస్తూ ఆయనిలా అన్నారు: "తమకు వలస అన్నవనే విషయాన్ని ఒప్పుకోవడానికి ఐరాసలో పోర్చుగల్లు ఎన్నిసార్లు తిరస్కరించలేదు? ఒకచోట కూర్చొని సంప్రతింపులు జరపడానికి పోర్చుగల్లు ఎల్లప్పుడూ వ్యతిరేకమే.

ప్రపంచ ప్రజాభిప్రాయం పట్ల పోర్చుగల్లుకు తృణీకారభావం తప్ప ఇంకొకటి లేదు. సంప్రతింపులన్న పదమే వారి నిఘంటువులో లేదు. పోర్చుగల్లు ఆగడాలను గూర్చి ప్రపంచం నోరు మెదపదు. కాని అంగోలా ప్రజలు పోర్చుగల్లుకు అర్థమయ్యే ఒకే ఒక పద్ధతిని చేపట్టినందుకు వారిని ఖండించడానికి కొంతమంది బయలు దేరారు (సుదీర్ఘ హర్షధ్వానాలు).

స్వదేశంలో స్వాతంత్ర్యాన్ని నిరాకరించిన పోర్చుగల్లు పాలకులు దేశాంతరంలో స్వాతంత్ర్యం ప్రదానం చేస్తారని ఇంతకాలం భావించడం బహుశా పొరపాటు అనుకొంటాను

పోర్చుగల్లు సమస్య వచ్చినప్పుడల్లా పోర్చుగల్ తన మిత్రదేశమని బ్రిటను మా పార్టీకి చెపుతూ ఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బ్రిటిషు వారితో స్నేహితులుగానే ఉంటామని మేము చెప్పాం. కాని మా స్నేహితుల స్నేహితులతో మాత్రం మిత్రత్వం వహిస్తామని మేము వాగ్దానం చేయలేదు. పోర్చుగల్లు మాకు ఎన్నడూ మిత్రదేశం కాజాలదని నేను ఖండితంగా చెప్పగలను.

ఈ ఉద్దేశంతోనే కెన్యా స్వాతంత్ర్యం పొందగానే ఆఫ్రికాలోని వలస దేశాలకు పూర్తి సహాయం చేయాలనీ, వాటిని సమీకరించాలనీ నిర్ణయించబడింది. గోవా స్వాతంత్ర్య పోరాటంలోఆసక్తిగల అన్ని పక్షాలకూ మా స్నేహ హస్తం చాస్తున్నాము.

కెన్యాలో ఆసియన్ల భవిష్యత్

కెన్యాలోని ఆసియన్ల, యూరోపియన్ల భవిష్యత్తును గూర్చి చాలాఅపోహ ఉన్నట్లుంది. "ఆఫ్రికా ఆఫ్రికన్లకే" అనడం ఒక వాస్తవాన్ని పేర్కొనడం మాత్రమే "భారతదేశం భారతీయులకే" అనడం ఎంత నిరాక్షేపణీయమో, అదీ అంతే

అయితే దీని అర్థం కెన్యాలో ఇతరులకు స్థానముండదని కాదు కెన్యా అభివృద్ధిలో ఆసియన్లు, యూరోపియన్లు వహించిన పాత్రను నిస్సంకోచంగా నేను గుర్తిస్తాను. ఆఫ్రికాయేతర ప్రజలు నూతన కెన్యాలో అంతర్భాగం కావాలని నా విజ్ఞప్తి.

పౌరులుగా అందరికీ పూర్తి హక్కులు ఉంటాయి. కాని ప్రత్యేక హక్కుల కోసంచేసే డిమాండ్లను మేము తిరస్కరించక తప్పదు. ఖచ్చితమైన ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారం తమ దేశాన్ని నడుపుతామని కెన్యాయన్లు హామీ ఇవ్వాలని కొంతమంది కోరుతున్నారు ఈ ప్రశ్న అడగడానికి బ్రిటనుకు, అమెరికాకు ఏమి హక్కు ఉంది. ప్రజాస్వామ్య సూత్రాల విషయంలో వారు పరిపూర్ణులు కారనేది సత్యం. కెన్యా తనకేది అవసరమో నిర్ణయించుకోవలసి వుంది ఈ సందర్భంలో పశ్చిమ దేశాల ప్రజాస్వామ్య పటాటోపాన్ని సంపూర్తిగా కెన్యా దిగుమతి చేసుకోదు. కెన్యా తన జీవిత విధానాన్ని తానే రూపొందించుకుంటుంది" అని టామ్ బోయా అన్నారు.

కెన్యా శాసనసభ సభ్యుడు చోక్సీ ప్రసంగిస్తూ భారత ప్రభుత్వం తమకు స్వాతంత్ర్యం ప్రతిపాదిస్తుందని గోవన్లు ఆశించకూడదన్నారు. "భారతదేశానికి ఎవరు స్వాతంత్ర్య మిచ్చారు? భారతదేశం తన స్వాతంత్ర్యాన్ని తానే సంపాదించుకొంది. అలాగే గోవన్లు పోర్చుగల్లునుండి తమ స్వాతంత్ర్యాన్ని గుంజుకోనవలసి ఉంది. ప్రజలు కోరితే దానికి ఎంతో కాలం పట్టదు. ఏ ప్రభుత్వమైనా స్వాతంత్ర్య ప్రదానం చేస్తుందని ఆశించడం తెలివి తక్కువ. శ్రీ నెహ్రూ తన చిటికిన వ్రేలు ఎత్తితేచాలు ఐరాసలోను, ఇతర చోట్ల విపరీతమైనగోల ప్రారంభమవుతుంది" అని చోక్సీ అన్నారు.

అంతకుముందు ఈ ఇద్దరు నాయకులకూ స్వాగత పత్రాలు సమర్పించబడ్డాయి. మేయర్ పోర్లేకర్ వారికి స్వాగతం చెప్పారు.

కాశ్మీరులో సిమెంటు ఫ్యాక్టరీ

శ్రీనగర్, సెప్టెంబరు 15

కాశ్మీరులో మొట్టమొదటి సిమెంటు ఫ్యాక్టరీకి కాశ్మీర ప్రధాని బక్షీగులాం మహమ్మద్ నేడు శంకుస్థాపన చేశారు. రు. 90 లక్షల ఖర్చుతో ఇక్కడకు 13 మైళ్ళ దూరానవున్న వుయాన్‌లో ఈ ఫ్యాక్టరీ నెలకొల్పుతున్నారు. 1962 డిసెంబరులో ఫ్యాక్టరీఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తి రోజుకు 60 టన్నులు.

మహారాష్ట్రలో పి. ఎస్. పి. ఎన్నికల సన్నాహాలు

బొంబాయి, సెప్టెంబరు 15

వచ్చే ఎన్నికలలో మహారాష్ట్రలో 120 శాసనసభ స్థానాలకు, 18 పార్లమెంటు స్థానాలకు పోటీ చేయాలని మహారాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ స్థాయీ సంఘం నేడు నిశ్చయించింది.

అంతే కాక సమానులైన పార్టీల సహకారంతో రాష్ట్రంలో పోటీ చేయాలని స్థాయీ సంఘం నిర్ణయించింది "ప్రజాస్వామ్యం, సోషలిజంలోను నమ్మకముండే పార్టీలతో 'ఖా' సహకారం సాధ్యమని స్థాయీసంఘం భావించింది. ఈ విధానాన్ని అనుసరించి రిపబ్లికన్ పార్టీలోని కాంబ్లే గ్రూపుతో సంప్రతింపులు కొనసాగించాలని నిశ్చయింపబడింది

గోవాసమస్యపట్ల భారత ప్రభుత్వం తన అనిశ్చిత విధానాన్ని విడనాడుతుందని, పోర్చుగీసు స్థావరాలను విముక్తి చేయడానికి శీఘ్రంగాను కృతనిశ్చయంతోను ప్రభుత్వంచర్యలు తీసుకొంటుందని ఆశిస్తూ స్థాయీసంఘం ఒకతీర్మానం చేసింది.

బ్రిటిష్ ప్రధానికి నెహ్రూ లేఖ

లండన్, సెప్టెంబరు 14

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్‌కి భారత ప్రధాని నెహ్రూ వద్దనుండి నేడొక వ్యక్తిగత లేఖ అందింది. బెల్‌గ్రేడ్ సమావేశాన్ని గురించీ, కృశ్చేవ్‌తో తన సంభాషణలను గురించీ, ప్రధాని నెహ్రూ జాబులో రాశారని అభిజ్ఞవర్గాలవలన తెలుస్తూంది.

బెర్లిన్ సమస్యను గురించి నెహ్రూ ఈ లేఖలో నిర్దిష్టమైన సూచనలేవీ చేయలేదని తెలుస్తూంది.

"సరికొత్త కవ్వింపు చర్య"

ఇజ్వెస్తియా ఖండన

మాస్కో, సెప్టెంబరు 15

తూర్పుజర్మనీ మీదుగా పడమటి బెర్లిన్‌కు రెండు పశ్చిమజర్మనీ యుద్ధ విమానాలు ఎగరడం సరికొత్త కవ్వింపు చర్య అనీ, కొంటెతనంలోనూ, దుడుకుతనంలోనూ దీని కిదే సాటి అనీ సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియాలో 'పరిశీలకుడు' అనే పేరుతో ఒక వ్యాఖ్యాత ఖండించారని 'టాస్' తెలిపింది

"ఇటువంటి బందిపోటు చర్యలను సోవియట్, తూర్పు జర్మనీ, ఇతర సోషలిస్టు దేశాలూ సహించవు"ని ఆ వ్యాఖ్యాత హెచ్చరించారు.

"పిలవని పేరంటంగావచ్చే ఇటువంటి వాటిని ధ్వంసం చేయగల సాధనాలు తూర్పు జర్మనీలోని సోవియట్ సేనలకూ, తూర్పు జర్మనీ సేనలకూ కూడా ఉన్నవ"ని ఈ వ్యాసంలో తెలిపారు.

సంచి పోయినది

ఏలూరురోడ్ సెంటరులో ఫోటోలతోకల చేతిసంచి పోయినది. అందచేసినవారికి తగిన బహుమతి.
సంజీవి, పటమట(పోస్టు), కృష్ణాజిల్లా.


అభ్యుదయ పథంలో

1947 ఆగస్టులో స్వాతంత్ర్యం సమకూరిన తర్వాత నాలుగేండ్లకు, అనగా 1951లో అభ్యుదయకరమైన పరిపూర్ణ జీవితానుభూతికి పురోగమనం ప్రారంభించాము. అప్పటినుంచి పంచవర్ష ప్రణాళికలు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో జాతీయ జీవనాన్ని సమున్నతం చేయ ప్రారంభించినవి. ఇలాంటి పరిణామాన్ని అంతకుముందెన్నడూ మనం చూసి ఎరుగము.

జాతీయాభివృద్ధి కార్యక్రమంతో పాటుగానే భవన నిర్మాణ కార్యక్రమం కూడా సాగుతుంది. మన జాతీయ జీవనానికి జీవనాడు లనదగిన కొత్తరోడ్లు, జాతీయ రహదారులు ప్రతిచోట నిర్మించబడుతున్నవి. ఆన కట్టలు, రిజర్వాయర్లు, ఫ్యాక్టరీలు, మిల్లులు, ఆసుపత్రులు, గృహాలు, విద్యాలయాలు, పారిశ్రామికోటలు ప్రతిచోట వెలకొంటున్నవి.

వీటిలో చాలా కట్టడాల నిర్మాణానికి డాల్మియా సిమెంటు ప్రధానమైనది. మంచి భవనాల నిర్మాణానికి ప్రతివారూ డాల్మియా సిమెంట్‌ను మాత్రం కోరడమే దీనికి కారణం.

IS 269 ISI

డాల్మియా సిమెంటు (భారత్) లిమిటెడ్
జాతీయ సేవలో నిమగ్నమైవున్న సంస్థ
డాల్మియాపురం (మద్రాసు స్టేట్)
హెడ్ఆఫీసు: 4, సింధియా హౌస్, న్యూఢిల్లీ-1

సాధనా దాసన్
అమోఘమైన దంత శుభ్రకారిణి



సాధనా ఔషధాలయ - ఢక్కా
2 06. కార్న్‌వాలిస్ స్ట్రీట్, కలకత్తా - 6
సాధనా ఔషధాలయరోడ్, సాధనా నగర్, కలకత్తా-48

అధ్యక్షుడు: డా॥ జోగేష్‌చంద్రఘోష
ఎం ఎ ఆయుర్వేద - శాస్త్రి.
ఎఫ్ సి. యస్ (లండన్) ఎం సి. ఎస్. (అమెరికా) మాజీ భాగల్పూర్ కాలేజి రసాయనశాస్త్ర ప్రొఫెసర్.

కలకత్తా సెంటరు. డా॥ నరేశ్‌చంద్రఘోష, యం బి బియస్ (కలకత్తా) ఆయుర్వేదాచార్య
బ్రాంచీలు: (1) అబిడ్‌రోడ్, సాగర్‌టాకీస్ బిల్డింగు, హైద్రాబాద్
(2) శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్టు. రేపల్లె (ఆంధ్రప్రదేశ్

సెప్టెంబరు 28 విడుదల!

ప్రియుని రాగమాధురికి మురిసి
అనురాగ వల్లరిలో బిగిసి
అతనికై సకలరాజ భోగాలను త్యజించి
అష్ట కష్టాలకులోనై అంతిమ విజయం
సాధించిన అతిలోకసుందరి అసమానగాథ

రూపక్ మూవీస్ వారి
జగదేక సుందరి

మాటలు మహారథి * పాటలు వీటూరి, వరప్రసాద్ * సంగీతం టి వి రాజు



NAVIN

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి, విశాలాంధ్రవిజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-2.